
***Rahul's ✔***
*Topper's Voice*

**AS PER CBCS SYLLABUS**



**LATEST EDITION**
**2021 - 2022**

# B.A., B.Sc., B.Com., B.B.A. & B.S.W

## II Year IV Sem

# తెలుగు

- ☞ స్టడీ మ్యాన్యువల్
- ☞ స్వల్ప సమాధాన ప్రశ్నలు
- ☞ బహుళైచ్ఛిక ప్రశ్నలు
- ☞ ఖాళీలను పూరించండి
- ☞ మాదిరి ప్రశ్నాపత్రములు

**Price**
**` 99-00**


**- by -**
**WELL EXPERIENCED LECTURER**



***Rahul Publications***™
**Hyderabad. Ph : 66550071, 9391018098**



All disputes are subjects to Hyderabad Jurisdiction only

# B.A., B.Sc., B.Com., B.B.A. & B.S.W

## II Year IV Sem

# తెలుగు

*Inspite of many efforts taken to present this book without errors, some errors might have crept in. Therefore we do not take any legal responsibility for such errors and omissions. However, if they are brought to our notice, they will be corrected in the next edition.*

© *No part of this publications should be reporduced, stored in a retrieval system, or transmitted in any form or by any means, electronic, mechanical, photocopying, recording and/or otherwise without the prior written permission of the publisher*

***Price ` 99-00***

***Sole Distributors :*** ☎ : **66550071, Cell : 9391018098**

VASU BOOK CENTRE

**Shop No. 3, Beside Gokul Chat, Koti, Hyderabad.**

**Maternity Hospital Opp. Lane, Narayan Naik Complex, Koti, Hyderabad.**
**Near Andhra Bank, Subway, Sultan Bazar, Koti, Hyderabad -195.**

# తెలుగు

C O N T E N T S


| | |
|---|---|
| **యూనిట్ - I: ప్రాచీన పద్యభాగం** | **1 - 40** |
| **1. నారద గాన మాత్సర్యం - పింగళి సూరన** | **1 - 14** |
| పద్యాలు - ప్రతిపదార్థ తాత్పర్యములు | **3 - 8** |
| వ్యాసరూప ప్రశ్నలు | **9 - 10** |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | **10 - 12** |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | **13 - 14** |
| ఖాళీలను పూరింపుము | **13 - 13** |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | **13 - 14** |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | **14 - 14** |
| **2. వాగ్దాన భంగం - ఆసూరి మరింగంటి వేంకట నరసింహాచార్యులు** | **14 - 32** |
| వ్యాసరూప ప్రశ్నలు | **16 - 17** |
| పద్యాలు - ప్రతిపదార్థ తాత్పర్యములు | **18 - 25** |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | **28 - 30** |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | **31 - 32** |
| ఖాళీలను పూరింపుము | **31 - 31** |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | **31 - 32** |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | **32 - 32** |
| **3. నారసింహ శతకం - ధర్మపురి శేషప్ప** | **33 - 40** |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | **36 - 38** |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | **39 - 40** |
| ఖాళీలను పూరింపుము | **39 - 39** |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | **39 - 40** |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | **40 - 40** |

| | |
|---|---|
| **యూనిట్ - II: ఆధునిక పద్యభాగం** | **41 - 72** |
| **1. నరుడ నేను, నరుడనేను – కాళోజీ** | **41 - 48** |
| పాఠ్యభాగ సారాంశము | 41 - 43 |
| వ్యాసరూప ప్రశ్నలు | 43 - 44 |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | 44 - 46 |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | **47 - 48** |
| ఖాళీలను పూరింపుము | 47 - 47 |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 47 - 48 |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | 48 - 48 |
| **2. ఆర్తగీతం – దేవరకొండ బాలగంగాధర తిలక్** | **49 - 58** |
| పాఠ్యభాగ సారాంశము | 49 - 52 |
| వ్యాసరూప ప్రశ్నలు | 52 - 53 |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | 54 - 56 |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | **57 - 58** |
| ఖాళీలను పూరింపుము | 57 - 57 |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 57 - 58 |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | 58 - 58 |
| **3. దేవరకొండ దుర్గం – డా॥ ముకురాల రామారెడ్డి** | **59 - 72** |
| పాఠ్యభాగ సారాంశము | 59 - 65 |
| వ్యాసరూప ప్రశ్నలు | 66 - 68 |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | 68 - 69 |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | **70 - 72** |
| ఖాళీలను పూరింపుము | 70 - 70 |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 70 - 71 |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | 71 - 72 |

| | |
|---|---|
| **యూనిట్ - III: వచన విభాగం** | **73 - 110** |
| **1. అర్ధరాత్రి అరుణోదయం – దాశరథి రంగాచార్య** | **73 - 77** |
| వ్యాసరూప ప్రశ్నలు | 74 - 76 |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | 76 - 77 |
| **2. సి.పి. బ్రౌన్ సాహిత్య సేవ – జానుమద్ది హనుమచ్ఛాస్త్రి** | **78 - 83** |
| వ్యాసరూప ప్రశ్నలు | 78 - 82 |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | 82 - 83 |
| **3. మన గ్రామ నామాలు – డా॥ కపిలవాయి లింగమూర్తి** | **84 - 86** |
| వ్యాసరూప ప్రశ్నలు | 84 - 86 |
| **4. నివురు తొలగిన నిప్పు – పోల్కంపల్లి శాంతాదేవి** | **87 - 90** |
| వ్యాసరూప ప్రశ్నలు | 87 - 90 |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | 90 - 90 |
| **5. కొండ మల్లెలు – ఇల్లిందల సరస్వతీదేవి** | **91 - 94** |
| వ్యాసరూప ప్రశ్నలు | 92 - 94 |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | 94 - 94 |
| **సాధారణ వ్యాసాలు** | **95 - 103** |
| 1. తెలంగాణ చారిత్రక సాంస్కృతిక వైభవం | 95 - 96 |
| 2. యువత – జీవన నైపుణ్యాలు | 97 - 98 |
| 3. యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావం | 99 - 99 |
| 4. జాతీయ విపత్తులు | 100 - 101 |
| 5. నైతిక విలువలు | 102 - 103 |
| **వ్యాకరణ దర్శనం** | **104 - 110** |
| **మాదిరి ప్రశ్నాపత్రము - I** | **111 - 114** |
| **మాదిరి ప్రశ్నాపత్రము - II** | **115 - 118** |
| **మాదిరి ప్రశ్నాపత్రము - III** | **119 - 122** |

# సిలబస్

## యూనిట్ - I: ప్రాచీన పద్యభాగం

| | | | |
|---|---|---|---|
| 1. | నారద గాన మాత్సర్యం | – | పింగళి సూరన |
| 2. | వాగ్దాన భంగం | – | ఆసూరి మరింగంటి వేంకట నరసింహాచార్యులు |
| 3. | నారసింహ శతకం | – | ధర్మపురి శేషప్ప |

## యూనిట్ - II: ఆధునిక పద్యభాగం

| | | | |
|---|---|---|---|
| 1. | నరుడ నేను, నరుడనేను | – | కాళోజీ |
| 2. | ఆర్తగీతం | – | దేవరకొండ బాలగంగాధర తిలక్ |
| 3. | దేవరకొండ దుర్గం | – | డా॥ ముకురాల రామారెడ్డి |

## యూనిట్ - III: వచన విభాగం

| | | | |
|---|---|---|---|
| 1. | అర్ధరాత్రి అరుణోదయం | – | దాశరథి రంగాచార్య |
| 2. | సి.పి. బ్రౌన్ సాహిత్య సేవ | – | జానుమద్ది హనుమచ్ఛాస్త్రి |
| 3. | మన గ్రామ నామాలు | – | డా॥ కపిలవాయి లింగమూర్తి |
| 4. | నివురు తొలగిన నిప్పు | – | పోల్కంపల్లి శాంతాదేవి |
| 5. | కొండ మల్లెలు | – | ఇల్లిందల సరస్వతీదేవి |

| యూనిట్-1 | **ప్రాచీన పద్యభాగం**<br>1. నారద గాన మాత్సర్యం<br>2. వాగ్దాన భంగం<br>3. నారసింహ శతకం |
|---|---|

## 1. నారద గాన మాత్సర్యం

**- పింగళి సూరన**

### కవిపరిచయం

పింగళి సూరన క్రీ.శ. 1532।1583 మధ్యకాలంలో జీవించాడు. ఈయన నంధ్యాల సీమను పాలించిన కృష్ణంరాజు ఆస్థానకవి. తాను రచించిన "కళాపూర్ణోదయం" కావ్యాన్ని తన ప్రభువు కృష్ణంరాజుకే అంకితమిచ్చాడు.

సూరన గరుడపురాణం, రాఘవ పాండవీయం, ప్రభావతీ ప్రద్యుమ్నం, కళాపూర్ణోదయం అనే నాలుగు కావ్యాలు రచించాడు. వీటిలో కళాపూర్ణోదయం సూరన గారి ప్రతిభాపాండిత్యాలను ప్రతిబింబించే కావ్యం కాగా, రాఘవ పాండవీయం ద్వర్థికావ్యం, ప్రభావతీ ప్రద్యుమ్నం ఉత్తమ ప్రబంధకావ్యం. ప్రస్తుతం ఈయన రాసిన గరుడ పురాణం అలభ్యం.

Rahul Publications

### పాఠ్యభాగ సందర్భము

దేవమునియైన నారదుడు గొప్ప సంగీత విద్వాంసుడు. తనను మించిన సంగీత విద్వాంసుడు ఏలోకాలలోను లేరని ఆయనకు గర్వం. కాని నారదునిమించిన సంగీత విద్వాంసుడు గంధర్వుడైన తుంబురుడు. కాని సమయ-సందర్భాలను బట్టి మాత్రమే తుంబురుడు తన పాండిత్యాన్ని ప్రదర్శించేవాడు.

ఒకరోజు సాక్షాత్తు శ్రీమహావిష్ణువు నారదుని కాదని తుంబురుణ్ణి తనవద్దకు పిలిపించుకుని అతని గాన మాధుర్యాన్ని ఆస్వాదించడంతో, తనకన్నా తుంబురుడు గొప్ప విద్వాంసుడన్న సంగతి నారదునికి అర్థమైంది. తుంబురుణ్ణి ఓడించాలన్న పట్టుదలతో ఎందరో విద్వాంసులను కలుసుకుని సంగీత సాధన చేశాడు. కానీ అతనికి తృప్తి కలగలేదు. ఇక తన కోరిక తీర్చగల సమర్థుడు కేవలం శ్రీహరి అని తలచి, ఆయన గూర్చి తపస్సు చేశాడు. శ్రీమన్నారాయణుడు ప్రత్యక్షమైనపుడు "తుంబురుణ్ణి గానకళలో గెలవాలన్న వరం "ప్రసాదించమని అర్థించాడు. దయా సముద్రుడైన నారాయణుడు "తాను ద్వాపర యుగంలో వాసుదేవునిగా జన్మిస్తానని, అపుడు అతని కోరిక తీరగలదని" అభయమిచ్చాడు.

తర్వాతి కాలంలో ద్వాపరయుగం వరకు ఎదురు చూసి ద్వాపరంలో శ్రీకృష్ణుని దగ్గర విద్యను అభ్యసించి గొప్ప సంగీత విద్వాంసునిగా అవతరించాడు నారదుడు.

మణికంధరుడు నారదుని శిష్యుడు. నారదుడు తాను గాన కళా విద్వాంసునిగా అవతరించడానికి పడిన పాట్లను గురించి మణికంధరునికి తెలియచెప్పే సందర్భంలోనిది ఈ పాఠ్యభాగం. ప్రస్తుత పాఠ్యభాగం కళాపూర్ణోదయంలోని ద్వితీయాశ్వాసం నుండి గ్రహింపబడింది.

## పాఠ్యభాగ సారాంశము

"మాత్సర్యము" అంటే 'అసూయ' అని అర్థం. గాన విద్యలో తన కన్నా ఎంతో గొప్పవాడైన తుంబురుడిపై తనకు కలిగిన అసూయ వల్లనే తాను సంగీతంలో నైపుణ్యం సంపాదించానని నారదుడు తన శిష్యుడైన మణికంధరుడికి వివరించాడు. అపుడు మణికంధుడు "తుంబురునిపై గెలుపు సాధించడానికి మీరు ఎటువంటి కష్టాలు పడ్డారో వివరించండి" అని నారదుని వేడుకున్నాడు.

**తుంబురుని గానానికి వైకుంఠములో అపూర్వగౌరం:**

ఒకనాడు శ్రీమహావిష్ణువు వైకుంఠములో కొలువుతీరి ఉన్నాడు. ఆ సభకు కౌండిన్యుడు, అత్రి, మరీచుడు, దక్షుడు, కపిలుడు, అగస్త్యుడు, అక్షపాదుడు, ఆంగీరసుడు, శాండిల్యుడు, క్రతుడు, కణ్వుడు, కుత్సుడు, భృగువు, విశ్వామిత్రుడు, మైత్రేయుడు, మార్కండేయ, ఆసూరి, వామదేవుడు, కపిదూర్వాసుడు, బకమహర్షి, వ్యాఘ్రపాదుడు, మాండవ్యుడు మొదలగుమహామునులు శ్రీహరి సేవకై వెళ్ళారు. అదే సమయంలో తుంబురుడు, నారదుడు, విశ్వావసుడు మొదలగు వైణికులు కూడా దేవదేవుని సేవకై వెళ్ళారు.

అట్టి సమయంలో దేవసేనాని అయిన విష్వక్సేనుడు దండధారియై వచ్చి, సభలోని వారందరినీ బెదరించి, చెల్లాచెదురుగా చేశాడు. నారాయణుడు అప్సరసల నాట్యాలను చూస్తూ ఆనందిస్తున్నాడు. అంతట మేఘముల మధ్యన మెరిసే విద్యుల్లతల పుంజం (మెరుపు తీగల సమూహం) వలె నున్న అత్యంత సౌందర్యవతియైన శ్రీమహాలక్ష్మి చెలికత్తెలు కొలుస్తుండగా, ఎదురుగా నున్న ఉద్యానవనం నుండి ఆసభాభవనంలోకి అడుగుపెట్టింది.

ఇంతలో వేత్రధారులైన విష్వక్సేనుని భటులు పెద్ద స్వరంతో "ఓయీ తుంబురుడా" అని పిలుస్తూ వచ్చి, వేగంగా తుంబురుని లోనికి తీసుకువెళ్ళారు. అందరి వలె నేను కూడా ఆశ్చర్యచకితుడయ్యాను. "నేనుండగా తుంబురుడిని శ్రీహరి ఎందుకు పిలిచాడు. అతను అంతటి విద్వాంసుడా? అని నేను ఆలోచిస్తూండగా, శ్రీహరి, మహాలక్ష్మితో కలిసి తుంబురుని గానాన్ని విని ఆనందిస్తున్నాడని, కొందరు అనుకుంటుండగా నేను విన్నాను. "మమ్ము అందరిని వెళ్ళగొట్టి, కేవలం తుంబురుడిని ఆహ్వానించి, అతని గానం శ్రీమన్నారాయణుడు వింటున్నాడా" అంటూ నామనసు బాధతో విలవిలలాడింది. ఇలా నేను విచారిస్తుండగనే తుంబురుడు శ్రీహరి అంతఃపురం నుండి బయటికి వచ్చాడు. అతనిని అందరు చుట్టిముట్టి "శ్రీహరి నీకేమి బహుమతి ఇచ్చాడు? అని కొందరంటే "శ్రీహరి, శ్రీలక్ష్మితో అతని గానం విని ఆనందించడమే గొప్ప బహుమతి కదా" అని కొందరు "సభలో నీవొక్కడవేనా? మరెవరైనా ఉన్నారా? అని ఇంకొందరు ప్రశ్నల వర్షాన్ని కురిపించగా, తుంబురుడు చిరునవ్వుతో రత్నాలు పొందిగిన బంగారు పతకాన్ని, సన్నని జరీ అంచున్న పట్టు శాలువను వారికి చూపించాడు. అతని శరీరము సుగంధ భరితమైన చందనపు పూతతో ఉంది. అతనని చూచినపుడు, నా మనసు అసూయతో భగభగమని మండింది. "ఏదో విధంగా ఈతుంబురుడిని నేను సంగీతంలో ఓడించి, అది శ్రీమహావిష్ణువుకు తెలియచేస్తాను. "అని మనసులో అనుకున్నాను.

నా మనసులో ఈర్ష్యను దాచి ఉంచి, ఎప్పటిలా తుంబురుడితో స్నేహంగానే మెలగుతున్నాను. ఒకనాడు అతనింటికి వెళ్ళాను. అపుడు శృతి చేసి ఉంచిన తుంబురుని వీణను చూశాను. దానిని మెల్లగా మీటాను. అంతట ఆ వీణ నుండి వినసొంపైన రాగాలు వినిపించాయి. తుంబురుని వీణావైదుష్యానికి ఆశ్చర్యం కలిగింది. ఆ వీణ అక్కడ ఉంచి, సిగ్గుతో వెనుదిరిగాను. నాకు క్రమంగా తుంబురుని ప్రావీణ్యం అవగతమైంది. "ఎవరిలో ఏ గొప్పతనం ఉందో తెలుసుకోవడం కష్టమైన పని. ఎవరినీ తక్కువగా అంచనా వేయకూడదు సుమా" అని అనుకున్నాను.

ఇంతకు పూర్వం మేమిద్దరం బ్రహ్మాది దేవతల వద్ద కలిసి పాడేవాళ్ళం. కాని తుంబురుడి వద్ద ఇంతటి నైపుణ్యం ఉందని నేటి వరకు నాకు తెలియలేదు. నాటి నుండి నేను గొప్ప గొప్ప సంగీత విద్వాంసులకై వెతికాను. కాని వారెవ్వరూ తుంబురునికి సాటి అయినవారు కారు. అని తెలిసింది. తుంబురుడిని మించి సంగీత సాధన చేయాలంటే సర్వసమర్థుడైన శ్రీమన్నారాయణుడినే ఆశ్రయించాలనే తలంపుతో, ఆయన్ను గూర్చి చాలా కాలం తపస్సు చేశాను. అంతట కరుణామూర్తి అయిన ఆ దేవదేవుడు నాకు ప్రత్యక్షం అయ్యాడు. "ఏమి కావాలో కోరుకో". అని శ్రీహరి అడిగినపుడు తుంబురుని మించిన సంగీతనైపుణ్యం ప్రసాదించమని కోరాను. దయామయుడైన శ్రీహరి "ద్వాపరయుగంలో నేను వసుదేవుని ఇంట జన్మిస్తాను. అపుడు నీ కోరిక నెరవేరుస్తాను." అని పలికి అంతర్ధానమయ్యాడు. అని నారదుడు మణికంధరుడికి చెప్పాడు. అంతట మణికంధరుడు "శ్రీమన్నారాయణుడి కరుణను పొందిన మిమ్మల్ని సేవించి సంగీతం నేర్చుకున్నాను. భగవంతుని కరుణను పొందిన వారు కూడా భగవంతునితో సమానగౌరం పొందుతారని లోకంలో ప్రసిద్ధమైన నానుడి ఉంది కదా"! అని నారదుణ్ణి స్తుతించాడు.

Rahul Publications

## పద్యాలు – ప్రతిపదార్థ తాత్పర్యములు

**1. శా వైకుంఠమున నొక్కనాడుతులితైశ్వర్యుండు విష్ణుడు నా**
**ళీక ప్రోద్భవ ముఖ్య దేవగణముల్ సేవింప, యోగీశ్వరా**
**నీకంబుల్ నిగమాంత సూక్తులను వర్ణింపగ, నోడ్డోలగం**
**బై కూర్చుండె మహాసభన్, సదవన వ్యాపార పారీణుడై**

**ప్రతిపదార్థం**

| | |
|---|---|
| వైకుంఠంబు | = వైకుంఠములో |
| ఒక్కనాడు | = ఒకనాడు |
| అతులిత | = సాటిలేని, కొలువలేని |
| ఐశ్వర్యుండు | = ఐశ్వర్యము కలవాడు |

నాళీక = పద్మము నుండి

ప్ర + ఉద్భవ = పుట్టినట్టి బ్రహ్మ

ముఖ్యదేవగణముల్ = ఇంద్రాది దేవతులు

సేవింప = సేవిస్తూ ఉండగా

యోగీశ్వర « =òh%Ë¡ °

J hHÕ| °..˜ « ‹ ≡ò^¥ Ç̀ò °

xQ®¶O` Ç « "Í̂¥O` Ç

‹ ¶ä½é#° (‹ ¬{ Lä½é#°) « =°Oz =¶\ ì #°

=i â„ Qê « =i â¶ëLO_Èê

<ù_ËÛQ®ƒ¾á « Ì„ ^Î‹ ƒ’ f i ó#\ ¬(xO_ÈHù ¯" ˜á

‹ ¬Ê# (‹ ¬Ÿ{ J =#) « ‹ ├û° #° ~ ├ËK®@ J <Í

" ŒÑ ~¡‡ s} °O_ã « =°, ð ŒÉ¼O..Õx‘ ãÇ_ã

**తాత్పర్యము:** సాటిలేని ఐశ్వర్యవంతుడైన శ్రీమహావిష్ణువు ఒకనాడు, బ్రహ్మాది దేవతలు సేవిస్తూ ఉండగా, మునీశ్వరులు వేదాంత స్తూక్తులను వర్ణిస్తూ ఉండగా, సజ్జనుల రక్షణ అనే మహత్కార్యానికై, ఒక సభలో కొలువుతీరి ఉన్నాడు.

Rahul Publications

2. శా **కౌండిన్యాత్రి మరీచి దక్షకపిలాగ స్త్యాక్షపాదాంగిర**
**శ్శాండిల్య క్రతు కణ్వకుత్స భృగు విశ్వామిత్ర మైత్రేయ మా**
**ర్కండే యాసురి వామదేవ కపి దుర్వాసో ఒక వ్యాఘ్ర పా**
**న్మాండ వ్యాది మహామునుల్ చనరి ప్రేమలీఱ దత్సేవకున్**

**ప్రతి పదార్థాలు**

కౌండిన్యాత్రి ...... మాండవ్యాది మహామునుల్

= కౌండిన్యుడు, అత్రి, మరీచి, దక్ష, కపిల, అగస్త్యు, అక్షపాద, ఆంగీరస శాండిల్యుడు, క్రతు, కుత్సు, భృగు విశ్వామిత్ర, మైత్రేయ, మార్కండేయ, ఆసురి, వామదేవ కపిదూర్వాస, ఒక, వ్యాఘ్రపాద, మాండవ్యుడు మొదలుగా గల మహామునులు

చనిరి = వెళ్ళిరి

**తాత్పర్యము:** కౌండిన్య, అత్రి, మరీచి, దక్ష, కపలిల, అగస్త్య, అక్షపాద, ఆంగీరస, శాండిల్య, క్రతు, కణ్వ, కుత్స, భృగు, విశ్వామిత్ర, మైత్రేయ, మార్కండేయ, ఆసురి, వామదేవ, కపిదూర్వాస, ఒక, వ్యాఘ్రపాద, మాండవ్యుడు మొదలుగా గల మునులు శ్రీహరి సేవకై వైకుంఠమునకు వెళ్ళారు.

3. ఉ. **వారిద పంక్తిలో వెడలివచ్చు మెఱుంగుల పిండునా, సఖీ**
**వారముతో రమా రమణి వచ్చెను, హెగ్గడి కత్తెలెందఱే**
**గోరి భజింప, నాకొలువు కూట ముందఱి వంక నొప్పు సిం**
**గారపు దోట నుండి యధికంబగు వైభవ మింపు మీఱగన్**

**ప్రతిపదార్థం**

| | |
|---|---|
| వారిద పంక్తి | = మేఘముల వరుస లో నుండి |
| వెడలి వచ్చు | = మెరిసి వెలికి వచ్చు |
| మెఱుగుల పిండు | = మెరుపు తీగల సమూహం వలె |
| ఆ | = ఆ |
| సఖీవారము | = చెలికత్తెల సమూహంతో |
| రమారమణి | = (రమ అనెడి కాంతామణి) శ్రీ మహాలక్ష్మి |
| హెగ్గడి కత్తెలు | = అంతఃపుర రక్షణ స్త్రీలు |
| కోరి భజింపన్ | = కోరి సేవిస్తూ ఉండగా |
| ఒప్పునట్టి | = ప్రకాశించెడు |
| సింగారము + తోట నుండి | = అందమైన ఉద్యానవనం నుండి |
| ఇంపు మీఱగన్ | = మిక్కిలి ప్రకాశింపగా |
| నా కొలువు కూటము | = ఆ సభా భనంలోకి |
| అధికంబగు | = అధికమైన |
| వైభవంబు | = వైభవంతో |
| వచ్చెన్ | = వచ్చింది. |

**తాత్పర్యము:** మేఘముల మధ్య నుండి మెరిసే మెరుపు తీగల సమూహము వలె, ఆ శ్రీమహాలక్ష్మి చెలికత్తెల సమూహంతో, అంతఃపుర రక్షణ స్త్రీలు కోరి సేవిస్తూ ఉండగా, ఆ సభాస్థలికి ఎదురుగా నున్న అందమైన ఉద్యానవనం నుండి బయలు దేరి సభలోనికి అడుగుపెట్టింది.

**4. చ.** **తలగడ యప్పుడట్లు సముదగ్రత బేర్చిన యీర్ష్యబుద్ధిలో**
**పలన యడంచి, మైత్రి గనుపట్టక నింకను గొంత రాకపో**
**కలు ఘటియించి, యేనతని గానములో గుణదోష వర్తన**
**ల్దెలియుట నీతి, యా తెలివిలేకగునే జయ, మంచు నెంచితిన్**

**ప్రతిపదార్థం**

| | |
|---|---|
| తలగక | = పట్టు విడువక |
| యప్పుడట్లు | = ఆ తరువాత |
| సముదగ్రత (సమ + ఉదగ్రత) | = మరింత తీవ్రంగా |
| పేర్చిన | = అధికమైన |
| యీర్ష్యబుద్ధి | = యీర్ష్యబుద్ధిని |
| లోపల | = లోపలే |
| మైత్రి | = స్నేహం |
| కనుపట్టగన్ | = కనిపించునట్లుగా |
| రాకపోకలు | = రాకపోకలు |
| ఘటియించి | = జరుపుతూ |
| అతని గానములో | = అతని గాన విద్యలో |
| గుణదోష వర్తనల్ | = శ్రేష్ఠతలను, లోపాలను |
| తెలియుట నీతి | = గ్రహించుట మంచి పద్ధతియని |
| యా తెలివి లేక | = అట్టి తెలివి లేకుండా |
| అగునే జయము | = జయము కలుగదు |
| అంచు | = అని |
| ఎంచితిన్ | = తలచాను |

**తాత్పర్యము:** తరువాత పట్టు విడువకుండా, నాలోనే ఈర్ష్యాభావాన్ని అణిచిపెట్టి, పైకి స్నేహభావం కలిగి, ఎప్పలాగే తుంబురుని ఇంటికి రాకపోకలు సాగించాను. ఆ మాత్రం తెలివి చూపకుండా అతనిపై జయం సాధ్యం కాదు అని తలచాను.

**విశేషాంశం:** అసూయను దాచిపెట్టి స్నేహం నటించడం కపటం అవుతుంది. ఎవరినైనా జయించాలంటే నీచానికి కూడా పాల్పడతారని కవి చెప్పడం ఇక్కడి విశేషం.

Rahul Publications

**5. ఉ. ఏనును దుంబురుండెచటికేగె? గృహంబున నున్నవాడె? యం**
**చా నికటంబునన్ మెలగునట్టి జనంబుల బల్కి 'వీణెయి**
**చ్చోనిడి లోని కేగె, నను సుద్ది వినంబడ, నీ వినంబడ నీ విపంచి యె**
**వ్వానిదొ యంచు నుండి, తమి వానిదె చూత 'మటంచు నల్లనన్**

**ప్రతిపదార్థం**

| | |
|---|---|
| ఏనను | = నేను కూడా |
| తుంబురుడు | = తుంబురుడు |
| ఎచటి కేగె | = ఎక్కడైనా వెళ్ళాడా |
| గృహంబునన్ | = ఇంటిలోనే |
| ఉన్నవాడె | = ఉన్నాడా |
| అంచు | = అనుచు |
| ఆ నికటంబునన్ | = ఆ సమీపంలోనే |
| మెలగునట్టి | = తచ్చాడుతున్న |
| జనంబుల్ పల్కి | = వారిని అడిగి |
| వీణె | = వీణ |
| ఇచ్చోన్ + ఇడి | = ఇక్కడే ఉంచి |
| లోనికి + ఏగెన్ | = లోపలికి వెళ్ళాడు |
| అను సుద్ది | = అనుమాట |
| వినంబడన్ | = వినీ |
| ఈ విపంచి | = ఈ వీణ |
| ఎవ్వానిదో | = ఎవ్వరిదో |
| అంచున్ + ఉండి | = అనుకుంటూ |
| తమిన్ | = ఆసక్తితో |
| వానిదె | = ఆ తుంబురుడిదేనేమో |
| అటంచున్ | = అనుకుంటూ |
| అల్లనన్ | = నెమ్మెదిగా మీటినాను |

**తాత్పర్యము:** నేను తుంబురుడి ఇంటికి వెళ్ళాను "అతను ఇంట్లో ఉన్నాడా, ఎక్కడికైనా వెళ్ళాడా" అని అక్కడి వారిని అడిగాను. 'వీణను వసారాలో ఉంచి తుంబురుడు లోనికి వెళ్ళాడు" అని వారన్నారు. అక్కడి వీణను చూసిన నేను "ఈ వీణ తుంబురుడిది అయి ఉంటుంది. ఒకసారి చూస్తాను" అన్న తలంపుతో వీణను అందుకుని సున్నితంగా మీటాను.

Rahul Publications

**6. మ.** **కడు ప్రావీణ్యధురీణుడీత డయినన్, గాంధర్వ సంపూర్తినె**
**ల్లెడ బ్రఖ్యాతి వహించు నాకు, నకటా! యీ తుంబురుండింత యె**
**క్కుడంగా గానము నేటిదాక, నీని సంక్షోభించుచున్, దాడి ద**
**నెన్నడ వానిం దల దున్నువాడు గలడన్వేషింప నం చెంచితిన్.**

**ప్రతిపదార్థం**

| | |
|---|---|
| కడు | = మిక్కిలి |
| ప్రావీణ్య ధురీణుడు | = నైపుణ్యం కలవాడు |
| ఈతడు | = ఈ తుంబురుడు |
| అయినన్ | = అయిననూ |
| గాంధర్వ | = సంగీత శాస్త్రంలో |
| సంపూర్తిన్ | = సంపూర్ణ జ్ఞానం గల |
| నాకున్ | = నాకు |
| అకటా | = అయ్యో! ఔరా! |
| ఇంత ఎక్కుడుగా | = ఇంతటి గొప్పవాడని |
| నేటిదాక | = నేటి వరకు |
| కానము | = తెలియదు కదా |
| అని | = అని |
| సంక్షోభించుచున్ | = బాధ పడుతూ |
| అన్వేషంపన్ | = వెదకగా |
| తాడిన్ తన్నేవాడిన్ | = తాడిని తన్నేవాడి |
| తలన్ + తన్నువాడు | = తలను తన్నువాడు |
| గలడు | = కలడు |
| అంచున్ | = అంటూ |
| ఎంచితిన్ | = తలచితిని |

**తాత్పర్యము:** ఈ తుంబురుడు సంగీత విద్యలో ఇంతటి ప్రవీణుడన్న సంగతి నాకే తెలియదు కదా! అయినా తాడిని తన్నే వాడంటే వాడి తలను తన్నువాడు మరొకడు ఉంటాడు సుమా!

Rahul Publications

## వ్యాసరూప ప్రశ్నలు

**1. తుంబురుని పట్ల నారదునికి కలిగిన గాన మాత్సర్యం ఎట్టిది?**

**(లేదా)**

**నారదునికి కలిగిన గాన మాత్సర్యం ఎట్లు చల్లారింది?**

**జవాబు:**

దేవ గాయకులైన నారద, తుంబురులు సహాధ్యాయులు. ఇరువురూ వీణాగానంలో సాటిలేని వారే. కానీ నారదుడు తాను సంగీత విద్యలో తుంబురుని కంటే అధికుడననే భావం కలిగి ఉంటాడు. ఈ ఆధిక్య భావనే, అతనినలోని అహంకారంగా మారుతుంది. ఇతర సంఘటననలు, తుంబురుని పట్ల మత్సరంగా పరిణమిస్తాయి. తనకు గలిగిన మాత్సర్యానికి కారణం, తానేవిధంగా విముక్తదయ్యాడనో, నారదుడు తన శిష్యుడైన మణికంధరునికి వివరించిన విధానం, పింగళి సూరన కవి రచించిన "కళాపూర్ణోదయం" కావ్యం నుండి స్వీకరింపబడింది.

### వైకుంఠంలో విష్ణుసభ

ఒకనాడు వైకుంఠపురంలో శ్రీమహావిష్ణువు లోక కళ్యాణార్థం కొలువై ఉన్నాడు. ఆ సభలో కౌండిన్యుడు. అత్రి, మరీచి, దీక్షుడు, కపిలుడు, అగస్త్యుడు, అక్షపాదుడు వంటి మునీంద్రులు, బ్రహ్మాది దేవతలు, గాన కళా విశారదులమైన, నేను, తుంబురుడూ. శ్రీహరిని సేవించుటక్కై వచ్చాము.

### లక్ష్మీదేవి ఆగమనము

అంతట, ఆ సభా భవనానికి ఎదురుగా నున్న ఒక సుందర ఉద్యానవనం నుండి, చెలికత్తెల సమూహం సేవిస్తూ ఉండగా, అపురూప సౌందర్యవతి అయిన శ్రీమహాలక్ష్మి శ్రీహరి సభలోనికి ఏతెంచినది. ఆమె ఆ సభలో ప్రవేశించగానే, దేవ సేనాని విష్వక్సేనుడు, అతని భటులు వేత్రహస్తులై సభలోని వారినందరినీ అదిలించి బెదరగొట్టారు. వారి హడావిడికి తట్టుకోలేక సాక్షాత్తు బ్రహ్మ కూడా పారిపోయాడు. అంతలో అక్కడికి వచ్చిన విష్ణుభటులు "ఓయీ, తుంబురుడా!" అంటూ పిలిచి, తుంబురుడిని సాదరంగా లోనికి తీసుకుని వెళ్ళారు. అది చూచిన వారందరూ "శ్రీహరి ఈ తుంబురుడిని ఎందుకు పిలిచాడు? ఏవైనా గానకళా చర్చకా? అయినా, ఇతడి కంటే గానకళాకోవిదులు ఇక్కడ లేరా?" అని అనేక రకాలుగా వాదోపవాదాలు చేశారు. నా మనసులో తుంబురుని పట్ల అసూయ పొటమరించింది.

### నారదుని మాత్సర్యము

"శ్రీమహావిష్ణువు తుంబురుణ్ణి మాత్రమే ఎందుకు పిలిచాడు, సరే శ్రీహరి పిలిచాడు కదా అని, వెనుక ముందు ఆలోచించక ఇతడు ఎందుకు పోవాలి? కనీసం నాకు చెప్పాలి కదా? వెళ్ళాడు సరే, తగుదునమ్మా అని, తన గానవిద్యను ప్రదర్శించడం ఎందుకు? ప్రదర్శించినా శ్రీహరి ఇచ్చిన బహుమతులు మనముందర ఎందుకు ప్రదర్శించాలి? అడిగేవారు లేరు కదా! సరే చూస్తాను. ఈ తుంబురుడెంతటి గొప్పవాడో" అని పరిపరివిధాల అసూయతో మిక్కిలి మధనపడ్డాను.

ఏది ఏమైనా, గానకళలో తుంబురుడిని ఓడించి తీరాలి అని పట్టుబట్టాను. ఏదోవిధంగా అతనితో తగవు పెట్టుకొని అతన్ని ఓడించి తీరాలి అని నిశ్చయించాను. అయినా తన మనసులోని అసూయను కప్పిపుచ్చి, యధాతథంగా స్నేహం నటించి తుంబురుని ఇంటికి రాకపోకలు సాగించాను. అతని విద్యలోని గుణదోషాలను పరికించి. అతనిని ఓడించే ఉపాయం ఆలోచించాలనుకున్నాను.

నేను ఒకరోజు తుంబురుడి ఇంటికి వెళ్ళాను. తుంబురుడు ఇంటి వద్ద ఉన్నాడా లేక బయటికి వెళ్ళాడా అని ఆలోచిస్తుండగా, అక్కడి వారు తుంబురుడిప్పుడే తన వీణను శృతి చేసి ఆ మొగసాలలో వుంచి లోనికి వెళ్ళి పోయాడు అని చెప్పారు.

అది మొదలు, గానకళలో మెళకువులు నేర్చుకోవడానికి, అనేక మందిని నేను కలిశాను. ఎన్నో సంగీత రహస్యాలను తెలుసుకున్నాను. అయినా ఈ మెళకువలన్నీ తుంబురుడి వైదుష్యం ముందు దిగదుడుపే అని తెలిసుకొన్నాను. చాలాకాలం ఆలోచించిన తర్వాత, శ్రీహరి అనుగ్రహం ఉంటే తప్ప, తుంబురుడిని గాన విద్యలో ఓడించలేని నిర్ణయించుకుని శ్రీమాన్నారాయణుడిని ప్రసన్నం చేసుకోవడానికి ఘోరతపస్సు చేశాను. నా తపస్సుకు మెచ్చి శ్రీహరి ప్రసన్నమై "ఏం వరం కావాలో కోరుకొమ్మని" పలికాడు. అంత కరుణామూర్తిని స్తుతించి, నా మనసులోని కోర్కెను విన్నవించాను.

దయా సముద్రుడైన శ్రీహరి "ద్వాపర యుగంలో వసుదేవుని ఇంట నేను జన్మిస్తారు. అప్పుడు నీకు సంగీత శిక్షణ ఇస్తాను." అని చెప్పి అదృశ్యమాయ్యడు. తర్వాత చాలాకాలం వేచి ఉండి వాసుదేవుని వద్ద సంగీత సాధన చేశాను. ఈ విధంగా నారదుడు తను గానకళలో సాధించిన పాండిత్యాన్ని గురించి శిష్యుడైన మణికంధరుడికి వివరించాడు.

Rahul Publications

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1. నొడ్డోలగంబై కూర్చుండె మహాసభన్, సదవన వ్యాపార పారీణుడై**

**కవి పరిచయం :** పింగళి సూరన కవి రచించిన, కళాపూర్ణోదయం కావ్యంలోని ద్వితీయాశ్వాసమందలి 'నారదగాన మాత్సర్యం' అను పాఠ్యాంశలోనిదీ వాక్యం.

**సందర్భం :** శ్రీమహావిష్ణువు వైకుంఠపురంలో కొలువు దీరిన వైభవాన్ని వర్ణిస్తూ కవి పలికిన మాటలు ఇవి.

**వ్యాఖ్య :** సృష్టి, స్థితి, లయ కారకులు త్రిమూర్తులు, సమస్త జీవరాశికి స్థితికారుకుడైన శ్రీమహావిష్ణువు లోకకళ్యాణార్థం వ్యూహరచన చేస్తాడు. అందుకై ఆయన కొలువు దీర్చిన సభలో బ్రహ్మాదిదేవతలు, సప్తర్షి సమూహములు, గాన నృత్యకళాకారులు ఇత్యాది సమస్తగణాలు భాగస్వాములై ఉంటారు.

అంతటి మహాసభలో తన మహత్తర వ్యాపార నిర్వహణకై శ్రీహరి కొలువుదీరి ఉన్నాడని కవి వ్యాఖ్య.

**2. చనియెన్ నిలువక యప్పరమేష్ఠియును నచటి కతిదూరమునన్**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** శ్రీహరి కొలువుకై బ్రహ్మాది దేవతలు, సప్తర్షులు, నారద, తుంబుర విశ్వావసుని వంటి గాన కోవిదులు వచ్చి ఉన్నారు. అంతట వేత్రధారులై విష్ణుభటులు అక్కడి వారిని బెదిరించి చెల్లాచెదురుగా చేశారు. భయపడి బ్రహ్మదేవుడు కూడా అక్కడికి అతిదూరంగా పారిపోయాడని కవి చేసిన వ్యాఖ్య అది.

**వ్యాఖ్య :** విష్ణు సభలోనికి వెడుతున్న లక్ష్మీదేవిని చూడగానే అక్కడి భటులు బెత్తాలతో అక్కడ చేరిన వారిని ఇష్టారీతిని మోదారు. ఆ దెబ్బలకు భీతిల్లి సాక్షాత్తు బ్రహ్మదేవుడే అక్కడి నుంచి దూరంగా పారిపోయాడు. ఇక మావంటి వారి పరిస్థితి చెప్పేదేముంది. అని నారదుడు మణికంధరునికి చెప్పినప్పటి వాక్యమిది.

**3. బగబగమనిపించెనతడు నాహృదయంబున్**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** శ్రీహరి అంతఃపురము నుండి బయటికి వచ్చిన తుంబురుడు రత్నాలు పొదిగిన బంగారు పతకంతో, మిలమిల మెరిసే సన్నుంచు పట్టు శాలువతో. గుబాళించే మేని పై పూతతో అగుపించగనే నారదుడి మనసు ఈర్ష్యతో భగభగ మండిందని కవి తాత్పర్యం.

Rahul Publications

**వ్యాఖ్య :** శ్రీహరి చేత తుంబురుడు సన్మానింపబడటంతో నారదుడు మనసులో అసూయ చెంది తన హృదయం ఏ విధంగా బాధపడిందో చెబుతున్న సందర్భం లోనిది.

**4. ఈ కరణిం జుణిగి పోవ నిత్తునె వీనిన్?**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** తుంబురుడిపై అసూయతో రగులుతున్న నారదుడు స్వగతంగా అనుకున్నప్పటి మాటలివి.

**వ్యాఖ్య :** తుంబురుడు గాన విద్యలో నా కంటే గొప్పవాడా. తగుదునమ్మా అని శ్రీహరి వద్ద బహుతులు సంపాదించి ప్రదర్శన చేస్తాడా? అతనిని ఊరకే పోనివ్వను. ఏదో మిషపై అతని లోటుపాట్లను బట్టబయలు చేస్తాను. అని నారదుడు పంతం పూనినాడని కవి వ్యాఖ్య.

**5. తాడి దన్నెడి వానిందల దన్నువాడు గలడు.**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** గాన కళలో తనకన్నా తుంబురుడు శ్రేష్ఠుడని ఎరిగిన నారదుడు మిక్కిలి మాత్సర్యానికి గురయ్యాడు. ఈ తుంబురుడు ఇంతటి ప్రావీణ్యం గల వాడని నేటిదాక నాకు తెలియదు సుమా! సంగీత విద్యలో నేనే నిష్ణాతుడనని, ఖ్యాతి వహించితినని అనుకున్నాను. తాడి తన్నెడి వాడి తలదన్నే వాడుంటాడు వెతికితే అని నానుడి ఉన్నది కదా అని నారదుడు తలంచిన సందర్భంలోనిది ఈ వాక్యం.

**వ్యాఖ్య :** బహుళ ప్రాచుర్యం పొందిన నానుడి ఇది. ఎవరినీ తక్కువ అంచనా వేయరాదని తాడిని తన్నేవాడు గొప్పవాడే, కానీ వాడి తలను తన్నేవాడు ఇంకా గొప్పవాడనే వ్యాఖ్య ఇక్కడ సరిపోతుంది.

**6. ఉత్తముల మహిమ నీరు కొలది తామర సుమ్మీ!**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** కలసి, మెలసి తిరిగినా, తుంబురుని ప్రతిభ నేను గ్రహించలేక పోయాను గదా! గొప్పవారి ప్రతిభ నీరు పెరిగే కొద్దీ పెరిగే తామర వంటిదని నారదుడు తనలో తాను అనుకున్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** సరస్సులోని నీటి సాంద్రతను బట్టి, తామర అభివృద్ధి చెందు విధంగా, విజ్ఞులైన వారు తమ విద్యను (పాండిత్యాన్ని) గ్రహించగలిగే వారి సామర్థ్యాన్ని బట్టే తమ ప్రతిభను ప్రదర్శిస్తారు. కదా! "అని వ్యాఖ్య.

Rahul Publications

## ఇంటర్నల్ అసెస్‌మెంట్

**I. ఖాళీలను పూరింపుము.**

1. నారదగాన మాత్సర్యం పాఠ్యభాగం __________ కావ్యం నుండి గ్రహింపబడింది.
2. నారదుని శిష్యుని పేరు __________.
3. కళాపూర్ణోగయం కావ్యం రచించిన కవి __________
4. పింగళి సూరన __________ ప్రభువు యొక్క ఆస్థాన కవి.
5. __________ కావ్యము పింగళ సూరన రచించిన మరొక కావ్యము.
6. నారదునికి __________ పై మాత్యర్యం కలిగింది.
7. విష్ణుసభలో దేవసేనాని __________.
8. తుంబురునిపై __________ కళలో గెలవాలని నారదుడు అనుకున్నాడు.
9. శ్రీహరి భార్య పేరు __________.
10. నారదుడు __________ వద్ద సంగీతం, దానిలో మెళకువలు నేర్చుకున్నాడు.

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. | కళాపూర్ణోదయం | 2. | మణికంథరుడు |
| 3. | పింగళి సూరన | 4. | నంద్యాల ప్రభువైనన కృష్ణంరాజు |
| 5. | ప్రభావతీ ప్రద్యుమ్నం | 6. | తుంబురుడు |
| 7. | విష్వక్సేనుడు | 8. | గాన కళలో |
| 9. | శ్రీమహాలక్ష్మి | 10. | శ్రీకృష్ణుని |

**II. బహుళైచ్ఛిక ప్రశ్నలు**

1. నారదునికి కలగడానికి కారకులెవరు? ( ఇ )

అ) విష్వక్సేనుడు ఆ) ప్రశేనుడు

ఇ) తుంబురుడు ఈ) విశ్వావసుడు

2. తుంబురగానం విన్న శ్రీహరి అతనికి ఏమిచ్చి సత్కరించాడు? ( ఇ)

అ) బంగారు వీణ ఆ) పచ్చలు పొదిగిన శంఖం

ఇ) రత్నఖచిత బంగారు హారం ఈ) అన్ని

Rahul Publications

3. తుంబురునిపై గెలుపు సాధించడానికి నారదుడు ఏమి చేశాడు? ( ఇ )

అ) తుంబురుని గొంతు మూగబోవాలని తపస్సు చేశాడు

ఆ) తుంబురుని హతమార్చాలని ప్రయత్నించాడు.

ఇ) శ్రీహరి వద్ద సంగీతం నేర్చుకోవాలని తపస్సు చేశాడు

ఈ) బ్రహ్మకై తపస్సు చేశాడు.

4. నారద, తుంబురులు కాక, ఇతర సంగీత విద్వాంసులెవరు? ( అ )

అ) విశ్వావసుడు ఆ) విశ్వామిత్రుడు

ఇ) అశ్వాకంతుడు

5. విష్ణుసభకు వచ్చిన వారిని చెల్లాచెదురు చేసిన భటుల అధిపతి ఎవరు? ( ఈ )

అ) నంది ఆ) భృంగి

ఇ) వీరభద్రుడ ఈ) విష్వక్సేనుడు

## III. లఘు సమాధానం గల ప్రశ్నలు

**1. నారదునికి తుంబురునిపై మాత్సర్యం కలగడానికి కారణం ఏమిటి?**

జ: విష్ణుసభలో గాన కచేరీ చేయడాని తుంబురుడికి ఆహ్వానం అందింది. కాని నారదునికి అందలేదు. అందుకే నారదునికి తుంబురినిపై మాత్సర్యం కలిగింది.

Rahul Publications

**2. విష్ణుసభకు ఎవరెవరు హాజరయ్యారు?**

జ: విష్ణుసభకు బ్రహ్మాది దేవతలు, కౌండిన్యుడు, అత్రి, మాండవ్యుడు వంటి మునిగణాలు, నారద, తుంబుర, విశ్వావసుడు మొ॥న దేవ గాయకులు హాజరయ్యారు.

**3. తుంబురుడిని ఓడించడానికి నారదుడు వేసిన ఎత్తేమిటి?**

జ: తుంబురుడి యొక్క గుణదోషములు లెక్కించి, అతనిని ఓడించే మార్గం కనుగొనవలెనని అనుకున్నాడు.

**4. నారదుడు శ్రీహరికై తపస్సు ఎందుకు చేశాడు?**

జ: తుంబురుని ఓడించే సంగీత విద్య శ్రీహరి మాత్రమే ఇవ్వగలడని తపస్సు చేశాడు.

**5. నారదుని తపస్సుకు మెచ్చి శ్రీహరి ఏం వరం ఇచ్చాడు?**

జ: నారదుని కోరిక తెలుసుకుని "ద్వాపర యుగంలో వసుదేవుని కుమారుడినై జన్మిస్తాను. అపుడు నీ కోరిక తీరగలదు" అని వరం ఇచ్చాడు.

## 2. వాగ్దాన భంగం

**- ఆసూరి మరింగంటి వేంకట నరసింహాచార్యులు**

### కవిపరిచయం

ఆసూరి మరింగంటి వేంకట నరసింహాచార్యులు క్రీ.శ. 1817 నల్గొండ జిల్లా మునగాల లలో జన్మించినట్లు చరిత్రకారలు అభిప్రాయపడ్డారు. ఈయన తండ్రి భావనాచార్యులు గొప్ప వేదాంత నిష్ణాతులైన కవి. నరసింహాచార్యులు గారు జీవనోపాధికై అనేక ప్రాంతాల్లో నివసించినా, తన చివరి జీవితం నల్గొండ జిల్లా కనగుల్లులో జీవించారు. ఈయనతో పాటు ఈ వంశీయులు తెలంగాణలో ఆచార్యపీఠం పొంది, సంచార జీవనం చేస్తూ ధార్మిక చింతనను ప్రచారం చేశారు.

ఈయన రచనల్లో "తాలాంక నందినీ పరిణయము", ఇందిరాల భాగవతము (యక్షగానం) మాత్రమే లభిస్తున్నాయి. ఈ కవి 1880లో స్వర్గస్థులైనారు.

### పాఠ్యభాగ సందర్భము

శ్రీకృష్ణుని అన్న బలరాముడు. ఆయనకుగల మరో పేరు తాలాంకుడు. బలరాముని కుమార్తె శశిరేఖ. బలరామ, శ్రీకృష్ణుల సోదరి సుభద్ర. పాండవ మధ్యముడైన అర్జునిని భార్య. అభిమన్యుడు, సుభద్రార్జునుల కుమారుడు. అభిమన్యుడు, శశిరేఖ బావామరదళ్ళు కావడం వల్ల వారి మధ్య ప్రేమ వికసించింది. తల్లిదండ్రులు కూడా వారిని కాబోయే భార్యభర్తలుగా భావించేవారు. పాండవులు, కౌరవులు మధ్య జరిగిన మాయాజూదంలో పాండవులు తమ సమస్త సంపద కోల్పోయి అడవులు పాలవుతారు. బలరామునికి ముందు నుండీ, పాండవుల మీద కన్నా దుర్యోధనుడిపై ప్రేమ అధికం. పాండవులు రాజ్యం కోల్పోవడం అతనిని పాండవులకు మరింత దూరం చేసింది. బలరాముడు తన కుమార్తె శశిరేఖ వివాహాన్ని అభిమన్యుడుతో కాక, దుర్యోధనుని కుమారుడైన లక్ష్మణ కుమారునితో జరిపించాలని నిర్ణయిస్తాడు. సుభద్ర, తన అన్న బలరాముడు ఆడిన మాట తప్పాడని విలపిస్తుంది. తనకు సహాయం చేయమని శ్రీకృష్ణుని కోరుతుంది. చివరకు శ్రీకృష్ణుని ప్రమేయంతో శశిరేఖాభిమన్యుల వివాహం బలరాముడి అంగీకారంతోనే జరుగుతుంది.

సుభద్ర తన కుమారుడగు అభిమన్యుడికి, శశిరేఖను ఇచ్చి వివాహం చేస్తానని బలరాముడు చేసిన వాగ్దానానికి తానే భంగం కలిగించాడాని సుభద్ర బాధపడే సందర్భంలోనిదీ పాఠం.

ఈ పాఠ్యంశం ఆసూరి మరింగంటి వేంకట నరసిహాచార్యులు గారు రచించిన "తాలాంక నందినీ పరిణయం" అనే కావ్యంలోని నాల్గవ అశ్వాసం నుండి స్వీకరించబడింది.

Rahul Publications

# వ్యాసరూప ప్రశ్నలు

**1. "వాగ్దాన భంగం" పాఠ్యభాగసారాంశంను వివరించండి?**

**జవాబు:**

**పాఠ్యభాగ సారాంశము**

సుభద్ర తన అన్న శ్రీకృష్ణుని వద్దకుపోయింది. ఆమె మనసులో కలవరపాటు, ఆమె ముఖంలో కనిపిస్తున్నది. ఆమె కళ్ళు ఎర్రగా ఉన్నాయి. కోపంతో ఆమె శీరరం వణికిపోతుంది. కృష్ణుడితో ఆమె "కృష్ణా! ఇది మన పెద్దన్నకు తగిన పనేనా? మునుపు తానిచ్చిన మాట మరిచి, తన కుమార్తెను మరొకరి ఇచ్చి పెళ్ళి చేయాలనుకోవడ న్యాయమేనా? నేటితో మీకు, పాండవులతో బాంధవ్యం తీరిపోయింది" అని పలికింది.

"మునుపు పాండవులు, మీరు ఆప్తులై సన్నిహితంగా ఉండేవారు. కనుకనే వారు నన్నిక్కడ ఉంచి, వనవాసానికి వెళ్ళారు. అప్పుడే మన పెద్దన్న బలరాముడు తన కూతురును, నాకుమారుడు అభిమన్యునకు ఇస్తానని మాట ఇచ్చి, ఇప్పుడు తాను ఆమాట విస్మరించాడు. సుయోధనుడు సంపదలు గలవాడని అతని కుమారుడికి శశిరేఖను ఇవ్వాలనుకోవడం న్యాయమా? అన్నా! నీకు తెలియని ధర్మం లేదు కదా! శశిరేఖ పుట్టినప్పుడే ఆమెను నా కొడుక్కిచ్చి చేస్తానని పౌరులు, హితులు, బంధువుల ముందు మాటిచ్చి, ఈనాడు పెద్దన్న పాపపుణ్యాలు లెక్కసేయక బొంకుతున్నాడు "అని సుభద్ర కన్నీటి పర్యంతమయింది. అప్పుడు శ్రీకృష్ణుడు "అమ్మా, సుభద్రా, నీవు ఖేదపడవద్దు. దైవనిర్ణయం ఎలా ఉంటుందో తెలియదు గదా! అన్నగారి మాటకు ఎదురు చెప్పలేము. ఆయన కుమార్తె వివాహ నిర్ణయం ఆయన ఇష్టం. అయినా అతనికి కొన్ని మంచి మాటలు చెప్పి ఆయన మనసులో ఏమున్నదో చూస్తాను." అని సుభద్రను ఊరడించాడు. అన్నీ తెలిసిన వాడైనా తెలియనట్లు, సుభద్రను సముదాయించి, వెంటబెట్టుకుని, బలరాముడి దగ్గరకు వెళ్ళాడు.

బలరాముడి దగ్గరకు వెళ్ళి శిరస్సు వంచి వందనం చేశాడు. బలరాముడు కూడా అత్యంత ప్రసన్నుడై, కృష్ణుని కౌగిలించుకొని, ఆసీనుని గావించి కుశల ప్రశ్నలు వేశాడు. కృష్ణుడు అపుడు "స్వామీ! ఈ లోకంలో సత్యనిష్ఠగలవారు, ఉత్తమలు అయిన మహాత్ములు వ్యర్థంగా ఒక పలుకైన పలకరు. నీ ముద్దుల కూతురు శశిరేఖను, సుభద్ర కొడుకు అభిమన్యునికి ఇచ్చి వివాహం చేస్తానని మునుపు నీవు వాగ్దానం చేసి, నేడు సంపదలకు ఆశపడి, సుయోధనుని కుమారునికి ఇచ్చి పెళ్ళి చేస్తానని అంటున్నావు. ఇది అధర్మమని నాకు తోస్తున్నది. నీవు న్యాయాన్యాయాలు తెలిసిన వాడివే కదా!".

ఆ మాటలు విన్న బలరాముడు తోకతొక్కిన తాచువలె బుసకొట్టి. ఇలా అన్నాడు. "కృష్ణా ఇటువంటి వృధా మాటలతో ప్రయోజనం లేదు. మునుపు సుభద్రను అర్జునుని కిచ్చి పెళ్ళిచేస్తే ఏమాత్రం సుఖపడిందో తెలియదా! ఇప్పుడు శశిరేఖను ఆ ఇంటికిస్తే, ఇంకెంత సుఖపడుతుందో?

కౌరవులు కూడా మన బంధువులే కదా! కౌరవులంటే నీకు కిట్టదు కనుక అర్జునుడి పక్షం మాట్లాడుతున్నావు. పాండవులతో వియ్యమంటే పంచభక్ష్య పరమాన్నాలను విడిచి, చేదుకాయలు తినడమే అవుతుంది. సామ్రాజ్యాధినేతలై భోగభాగ్యాలతో తులతూగే వారిని విడిచి, అడవులలో చెట్లు పుట్టలు పట్టుకుని తిరిగే వారికి నా కుమార్తెనివ్వడం వెర్రితనం కాక ఇంకేమిటి?"

Rahul Publications

అది విన్న కృష్ణుడు తనలో తాను రగులుచూ పైకి శాంతంగా ఇట్లున్నాడు. "అన్నా! పాండవుల యెడ నీకు కనికరము లేక నీకు అనుకూలమైన వారికి నీకుమార్తెనిచ్చి గొప్ప కీర్తి పొందాలనుకుంటున్నావా? అది తెలిస్తే పాండవులు ఆగ్రహోదగ్రులౌతారు. అప్పుడు కౌరవుల గతి ఏమిటో నీకు తెలుసు. నీ మేలు కోరి చెప్పే నామాటలు నీకు రుచించడం లేదు. అయినా దైవనిర్ణయం ఎలా ఉంటుందో మహాత్ములకే తెలియదు కదా"! అని, సోదరి సుభద్రను చూచి, "అమ్మా, అన్నగారు తన కుమార్తెను నీ కొడుక్కివడని తెలుసుకో దైవయోగం ఎలా ఉందో కదా" అని చివాలున వెళ్ళిపోయాడు.

అప్పుడు సుభద్ర కోపంగా బలరాముని చూస్తూ "అన్నా! అభిమన్యుడు నీకు మేనల్లుడు కావడం వల్లనే శశిరేఖను ఇస్తానని మాటచ్చావు. అది విని ఆనందంతో ఇంతకాలం మేము ఏమీ మాట్లాడలేదు. నీ మరుదులు పాండవులు అడవులకు పోయి కష్టాలు పడుతున్నా. నా కొడుక్కి నీ కూతుర్నిచ్చి పెళ్ళి చేస్తావనే ఆశతో ఇక్కడున్నాను. మాకున్న లేమినీ, ఆసుయోధనుని సంపదలను చూడకు. చీకటి ఎప్పటికైనా వెన్నెలౌతుంది. సంపదలు ఈ రోజుంటాయి. రేపు పోతాయి. నా చేతిలో చెయ్యేసి ఆ రోజు మాటిచ్చావు. ఈ రోజు నీవిచ్చిన మాట తప్పితే పాండవులు నన్ను చులకన చేయరా? అయినా, నీ అంతట నీవు మారాలి కానీ, నీ మనసు మార్చటం ఆ పరమేశ్వరునికైనా సాధ్యం కాదు కదా! అయినా భర్త దూరమైనా, నా కొడుకుని చూసుకొని, వాడే ప్రాణమనుకొని, మీ పంచన చేరాను"! అని పరిపరి విధాల బలరాముని బ్రతిమాలింది.

అంతట, బలరాముడు రౌద్రాకారం దాల్చి సుభద్రను చూచి ఇట్లన్నాడు. "సుభద్రా! మునుపు నేను నవ్వులాటకు అన్నమాటను నువ్వు నిజమని భావించి నన్ను ఇబ్బంది పెట్టాలనుకుంటున్నావా! మీకే గతి లేదు. ఇక మీకు కోడలెందుకు? ఇల్లూ వాకిలి లేక అడవులు పట్టి తిరిగే మీకు కూతురునివ్వడం కన్నా, నా కూతుర్ని నూతిలో తోయడం మేలు. మీ వాళ్ళేకూటికి గుడ్డకు నోచక తిరుగుతుండగా మీకు కోడలు తక్కువైందా? పాండవులు ఎంతటి గొప్పవారైనా, ఆ సుయోధనుడికి సాటి రాగలవారు కారు. అందుకే అతడితో వియ్యమందాలని నిర్ణయించాను. నీవింతగా బాధ పడవలసిన పనిలేదు. మునుపు అర్జునుడు నిన్ను బలవంతముగా తీసుకొని పోయిన బంధుత్వం చాలదా"! అని అన్నాడు. అది విన్న సుభద్ర దుఃఖితురాలై బలరామునితో "అన్నా! పూర్వం తల్లిదండ్రుల సోదరుల, పండితుల సమక్షంలో నీవిచ్చిన మాట "నవ్వులాటకన్నాను" అని చాలా సులభంగా అన్నావు. ఇక నిన్ను ఎంత వేడుకొని ఏం లాభం? దుర్యోధనుని సంపదలను చూసి, పాండవులు పేదవారని పరుషవాక్యములు పలికిన ఫలితం ముందు ముందు చూస్తావు. అయినా నీకు ప్రియమైన వారి సంపదలను పొగిడి, పేదలను తూలనాడాలా? కలిమిలేములను బేరీజు వేస్తున్నావు కానీ, నీ కూతురేమైనా బొడ్డులో మణిని ధరించి పుట్టిందా? తోబుట్టువునని లెక్కచేయక పరుషంగా మాట్లాడుతున్నావు. నీవు పెట్టే పాయసం కన్నా ఆకులు అలములు తినడం మేలు. నీ ప్రేమ చూసి ఈ విధంగా అడిగాను గానీ, మాకు తగిన రాజకన్యలు దొరక్కపోరు. ఇంతకాలం మీమీద ఆశ పెట్టుకున్నందుకు, మీ కూతుర్ని ఇవ్వక మీరే వర్ధిల్లండి.

"అన్నా! దేవుడు రాసిన తలరాత ఎలా ఉంటే అలా జరుగుతుంది. సిరి శాశ్వతమని భావించే నిన్ను అనడం దండగ. నీకు తోచిన విధంగా వియ్యమంది సుఖంగా ఉండు". అని అన్నను నిందించి తన గృహానికి వెళ్ళిపోయింది.

## పద్యాలు - ప్రతిపదార్థ తాత్పర్యములు

**1. చ.** **కనుగవకెంపు బార మది కళ్వళమంతకు బెంపుదేర హె**
**చ్చిన తమి మీర జెక్కువగ చెమ్మట జారప్రలంబవైరిపై**
**తన కసిదీర పట్టువిడి తాలిమి దూర సదోషభీషణా**
**నన మలరార నాకమలనాభుని చెంతకు జేరి యిట్లనెన్**

**ప్రతిపదార్థం**

| | |
|---|---|
| కనుగవ | = కన్నుల జత (రెండు కళ్ళు) |
| కెంపున్ + పార | = ఎరుపెక్కగా |
| మది | = మనసులో |
| కళ్వళము | = కలవరము |
| అంతకు | = ఇంకను |
| పెంపుదేర | = పెరగగా |
| హెచ్చిన | = మిక్కిలి |
| తమిమీరన్ | = ప్రేమతో |
| చెక్కువగ | = బుగ్గల పై నుండి (చెంపల పై నుండి) |
| చెమ్మట ఔర | = చెమట బిందువుల జారగా |
| ప్రలంబ వైరిపై | = బలరాముడి పై |
| తన కసిదీరా | = తన కోపం తీరేటట్లు |
| పట్టువిడి | = పట్టుదలతో |
| తాలిమి | = ఓర్పు |
| దూర | = నశించునట్లు |
| సరోషభీషణ | = కోపంతో జేవురించిన |
| ఆననము | = ముఖము |
| అలరారన్ | = ప్రకాశించగా |

Rahul Publications

| | |
|---|---|
| ఆకమల నాభుని | = ఆ శ్రీకృష్ణుని |
| చెంతకు | = దగ్గరికి |
| చేరి | = వెళ్ళి |
| ఇట్లు + అనెన్ | = ఇట్లు అన్నది |

**తాత్పర్యము:** సుభద్ర మనసు కలత చెందింది. ఆమె కన్నులు ఎరుపెక్కాయి. చెంపలపై నుండి చెమట కారుతున్నది. తన అన్న బలరాముడిపై ఆమెకు మిక్కిలి కోపం కలిగింది. కోపంతో జేవురించిన ముఖంతో శ్రీకృష్ణుని కడకు పోయి ఇట్లు అన్నది.

**2. ఉ. ఓ విమలాంగి నీవు వెతనొందగ నేటికి దైవ యోగమే**
**యేవిధి సంభవించునా తదేక ఫలాప్తిని దోయగా వశం**
**బే వివరింప నఁగజునభీష్టము ద్రిప్పగ నెవ్వడోపునై**
**నా వినవింతముచ్చట వినంబడె దీనికి నేమి సేయుదున్**

**ప్రతిపదార్థం**

| | |
|---|---|
| విమలాంగి | = చక్కని శరీరము కలదానా (ఓ సుభద్రా) |
| వెతనొందకు | = బాధపడకు |
| నేటికి | = ఎందుకు |
| దైవయోగమే | = దేవుని లీల |
| యే విధి | = ఆ విధి |
| తత్ + ఏక + ఫలాప్తిని | = దానిని మాత్రం |
| తోయగా | = మార్చడం |
| వశంబే | = సాధ్యమా |
| అగ్రజు | = అన్నగారి |
| అభీష్టము | = కోరిక |
| త్రిప్పగ | = మరల్చడం |
| ఎవ్వడోపు | = ఎవరి తరం అవుతుంది |
| వినవింత | = ఎప్పుడూ వినని వింత |

Rahul Publications

ముచ్చట = సంగతి

వినంబడె = వినిపించింది

దీనికినేమి సేయుదున్ = నేనేమి చేయగలను

**తాత్పర్యము:** సుభద్రా! నీవు ఎందుకు బాధపడుతున్నావు. దైవలీలను మార్చడం మనకు సాధ్యమా! అయినా అన్నగారి అభీష్టాన్ని మార్చడం ఎవరి తరం? ఆయనన్న మాట ఇపుడు వింతగా ఉంది. దానికి నేనేమి చేయగలను?

**విశేషాంశం:** ఘటనా ఘటన సమర్థుడు పరమాత్ముడు. కానీ నేనేం చేయగలను అని ఆయన అనడంలో తనను సామాన్య మానవుడిగా చిత్రించుకుంటున్నాడు. చివరికి దైవ నిర్ణయమే గెలుస్తుందని కవి భావం.

3\. శా. **స్వామీ! యెన్నడ లేని ముచ్చట మహాశ్చర్యంబుగావింటి నీ**
**భూమి స్సత్యతపోగరిష్ఠులు బుదుల్పుణ్యార్జితుల్దానని**
**ష్ఠామాహాత్ములు సూనృతవ్రతులు నీషన్మాత్రమైనన్ వృథా**
**ప్రామాణ్యోక్తులు బల్కకుందురు కదా! పాపాతిభీతిన్మదిన్**

**ప్రతిపదార్థం**

స్వామీ = అన్నా

ఎన్నడూ లేని = ఎప్పుడూ లేని

ముచ్చట = సంగతి

మహాశ్చర్యంబుగా = చాలా విస్మయంతో

వింటిన్ = విన్నాను

ఈ భూమినన్ = ఈ భూమిపై

సత్యతపోగరిష్ఠులు = సత్యవ్రతములో నిష్ఠోతులు

బుధులు = వివేకవంతులు

పుణ్యార్జితులు = పుణ్యాత్ములు

దాననిష్ఠా = దానవ్రతమందు

మాహాత్ములు = గొప్పవారు

సూనృతవ్రతులు = కేవలం సత్యం మాట్లాడడమే వ్రతంగా కలవారు

Rahul Publications

| | |
|---|---|
| ఈషన్మాత్రమైనన్ | = కొంచెమైనా |
| వృథా | = వ్యర్థమైన |
| ప్రామాణ్యోక్తులు | = మాటలను |
| బల్కకుందురు కదా | = పలకరు కదా |
| మదిన్ | = మనసునందున |
| పాప + అతిభీతిన్ | = పాప భయం కలుగుట వల్ల |

**తాత్పర్యము:** అన్నా! ఎన్నడూ వినవి వింత సంగతి నేడు విన్నాను. ఈ భూమి మీద సత్యమే తపస్సుగా గలవారు. పండితులు, దాన కర్ణులు, సత్యవ్రతులు, పాపభీతితో వ్యర్థవచనములు మనసులోనైనా పలకరు కదా!

**4. చ.** **అన విని తోక ద్రొక్కిన మహాహి విధంబున బూత్కరింపుచున్**
**వనజ దళాక్షు జూచి ఎటువంటి వృథావచనంబులేల ని**
**వ్వనితను మున్నొసంగ సుఖవారిధి నీగతి నోలలాడె నిం**
**కను శశిరేఖ నిచ్చిన సుఖంబున కేమిట తక్కువయ్యెడిన్**

**ప్రతిపదార్థం**

| | |
|---|---|
| అనవిని | = అనగా విని |
| తోక త్రొక్కిన | = తోకను తొక్కిన |
| మహా | = పెద్ద |
| అహివిధంబున | = నాగుపాము వలె |
| పూత్కరింపుచున్ | = కోపంతో బుసలు కొడుతూ |
| వనజదళాక్షు | = శ్రీకృష్ణుని |
| జూచి | = చూచి |
| ఈ వనితను | = ఈ అమ్మాయిని (సుభద్రను) |
| మున్ను | = మునుపు |
| ఒసంగ | = ఇచ్చినాము |
| సుఖవారిది | = సుఖాల సముద్రంలో |

Rahul Publications

| | |
|---|---|
| నీగతి | = ఈ విధంగా |
| ఓలలాడె | = తేలియాడిందిగా |
| ఇంకను | = ఇపుడు, ఇకపై |
| శశిరేఖను | = శశిరేఖను |
| ఇచ్చిన | = ఆ ఇంటికి ఇస్తే |
| సుఖంబున కేమిటి | = సుఖాల కిక |
| తక్కువ య్యెడిన్ | = కొదవుండదు కాబోలు |

**తాత్పర్యము:** శ్రీకృష్ణుడన్న మాటలు విని బలరాముడు తోకత్రొక్కిన పాములాగా కోపోద్రిక్తుడై బుసలు కొట్టసాగాడు. (బలరాముడు ఆదిశేషుని అంశ అని ఇక్కడి శ్లేష). శ్రీకృష్ణుడితో "కృష్ణా! ఇటువంటి వ్యర్థప్రలాపాలెందుకు? మునుపు సుభద్రను పాండవుల ఇంటికి ఇస్తే, ఆమె ఏ మాత్రం సుఖసముద్రంలో తేలియాడుతున్నదో మనమెరుగుదుము. ఇపుడు శశిరేఖ కూడా ఇస్తే ఇక సుఖాలకు కొదవుండదు కాబోలు". అని వ్యంగ్యంగా అన్నాడు.

5. చ. **చెలిమిని గూతునిత్తునని చేతిలో చెయ్యిడి బాస చేయు నీ**
**పలుకులబద్ధమైన నను పాండుకుమారులు చుల్క జూతురే**
**వలనను నీకు నీవె దయవాటిలగావలె గాక నొందు నీ**
**తలపెడలింప శక్తి గలదా శితికంఠము ఖామరాళికిన్**

**ప్రతిపదార్థం**

| | |
|---|---|
| చెలిమిని | = ప్రేమతో |
| కూతునిత్తునని | = కూతురుని ఇస్తానని |
| చేతిలో చెయ్యిడి | = చేతిలో చెయ్యివేసి |
| బాస చేయు | = వాగ్దానం చేసిన |
| నీ పలుకు | = నీ మాట |
| అబద్ధమైన | = భంగమైన |
| పాండుకుమారులు | = పాండవులు |
| నను | = నన్ను |
| చుల్క జాతురే | = చులకనగా చూస్తారు |

| | |
|---|---|
| ఏవలనని | = ఏ విధంగా నైనా |
| నీకు నీవె | = నీ అంతట నీవే |
| దయ వాటిలగా వలె | = నీకే దయ గల్గాలి |
| నీతల పెడలింప | = నీ మనసు మార్చడం |
| శితికంఠముఖ | = పరమేశ్వరుడు మొదలగు |
| అమర + ఆళికిన్ | = దేవతలకైనా |
| శక్తిగలదా | = సాధ్యమా |

**తాత్పర్యము:** "అన్నా! కూతురుని ఇస్తానని ప్రేమతో చేతిలో చేయి వేసి బాసచేశావు. ఇపుడు నీ మాట అబద్ధమని తెలిసిన పాండవులు నన్ను చులకనగా చూస్తారు. అయినా, నీ అంతట నీకు నాపై దయ కలగాలి కాని నీమనసుమార్చడం, ఆ హరిహరాదులకైనా సాధ్యమా"? అని సుభద్ర అన్నది.

6\. మ. **ఇలలో పాండవులెంత వారయిన నేమీ, కౌరవాధీశుతో**
**తుల దూగం గల రాజులేదనుచు దోడ్తే వియ్యమందంగ నా**
**తలపుం బూనుట కింతగా వగవ నీ ధర్మంబుగాదమ్మమున్**
**బలిమి న్నిన్గొని పోవునాటి ప్రియమౌ బాంధవ్యముంజాలదె**

**ప్రతిపదార్థం**

| | |
|---|---|
| ఇలలో | = ఈ భూమిపై |
| పాండవులు | = పాండవులు |
| ఎంత వారయినన్ | = ఎంత గొప్పవారైన నేమి |
| కౌరవాధీశునితో | = ధుర్యోధనునితో |
| తులతూగంగల | = సాటియైన |
| తోడ్తో | = వెంటనే |
| వియ్యం మందగ | = వియ్యం కలుపుకోవాలనే |
| నాతలపున్ | = నా ఆలోచనకు |
| పూనుటకు | = పూనుకున్నందుకు |
| వగవన్ | = పూనుకున్నందుకు |

Rahul Publications

| | |
|---|---|
| నీ ధర్మంబు కాదమ్మ | = నీకు భావ్యం కాదమ్మా |
| మున్ | = మునుపు |
| బలిమి | = బలవంతంగా |
| నిన్ గొనిపోవు నాటి | = నిన్ను అర్జునుడు తీసుకెళ్ళినప్పటి |
| ప్రియమౌ | = చక్కని |
| బాంధవ్యము | = అనుభవం |
| జాలదె | = చాలదా |

**తాత్పర్యము:** పాండవులు ఎంతటి పరాక్రమ వంతులైనా, సుయోధనునితో సాటిరాగల రాజులేదని, అతనితో వియ్యమందాలని నిర్ణయించుకున్నాను. అందుకు నీవు ఈ విధంగా బాధపడటం భావ్యం కాదు సుమీ. మునుపు అర్జునుడు నిన్ను బలవంతంగా లేవదీసుకు వెళ్ళిన నాటి అనుభవం చాలదా? (ఇంకా వారితో వియ్యమందాలా? అని అర్థం.)

7. చ. **వనజభవుండు మున్ను తల వ్రాసిన రీతి ఫలించు ధారుణీ**
**జనములకున్ శుభాశుభము శాశ్వతమై సిరివెచ్చుకోతలం**
**పునగల నిన్ను బెక్కనుట బుద్ధియె గాదిట మీద నీకుదో**
**చిన క్రియ వియ్యమంది సుఖచిత్తుడవై మనుమీ హలాయుధా!**

**ప్రతిపదార్థం**

| | |
|---|---|
| వన భవుండు | = బ్రహ్మదేవుడు |
| మున్ను | = మునుపు |
| తలవ్రాసిన రీతి | = రాసిన తలరాత |
| ఫలించు | = అయి తీరుతుంది |
| ధారుణీ | = భూమ్మీద |
| జనములకున్ | = ప్రజలకున్ |
| శుభాశుభములు | = మంచి చెడులు |
| శాశ్వతమై | = శాశ్వతముగా నుండే |
| సిరి | = సంపదను |
| రెచ్చుకోతలంపు | = పొందాలనే కోరిక |

Rahul Publications

| | |
|---|---|
| నిన్ను | = నిన్ను |
| బెక్కనుట | = ఎన్నని |
| బుద్ధియె గాదు | = ప్రయోజనం లేదు |
| ఇటుమీదట | = ఇకపై |
| నీకుతోచిన క్రియ | = నీకు తోచిన విధంగా |
| వియ్యమంది | = వియ్యం పొంది (పిల్లనిచ్చి) |
| సుఖచిత్తుడవై | = హాయిగా |
| మనుమీ | = ఉండుము |
| హలాయుధా | = బలరామా |

**తాత్పర్యము:** అన్నా! బ్రహ్మరాసిన రాత ఎలా ఉంటే అలాగే జరుగుతుంది. సంపదలు శాశ్వతమని భ్రమిస్తున్న నిన్ను ఎన్నని ఏం లాభం. ఇకపై నీకు తోచిన విధంగా వియ్యమంది హాయిగా జీవించు.

Rahul Publications

## సంక్షిప్త సమాధానాలు గల ప్రశ్నలు

**1. సుభద్ర శ్రీకృష్ణునికి తన బాధను ఎలా వివరించింది?**

**జవాబు:**

సుభద్ర, బలరామ శ్రీకృష్ణుల అనుంగు సోదరి. పాండవ మధ్యముడైన అర్జునుని భార్య. అభిమన్యుడు ఆమె కుమారుడు బలరాముని కుమార్తె శశిరేఖ. శశిరేఖ జన్మించినపుడే అభిమన్యునికిచ్చి వివాహం చేస్తానని బలరాముడు బంధుజనుల ముందు, హితుల ముందు వాగ్దానం చేశాడు.

పాండవులు, మాయాజూదంలో కౌరవుల చేతిలో ఓడి, సమస్త సంపదలు కోల్పోయి అడవుల పాలౌతారు. ఈ నేపథ్యంలో బలరాముడు తన కుమార్తెను సుయోధనుని కుమారుడు లక్ష్మణ కుమారునికి ఇచ్చి వివాహం చేద్దామనుకుంటాడు. ఇది తెలిసిన సుభద్ర అన్న కృష్ణునికి తన ఆవేదనను తెలియజేస్తుంది. "అన్నా! మన పెద్దన్న బలరాముడు ఆడిన మాట తప్పి, వేరొకరికి తన కూతురునివ్వడం న్యాయమా? అదే జరిగితే పాండవులతో మీ బంధుత్వం తెగిపోతుంది. మునుపు పాండవులు, మీరు మంచి మిత్రులు మరియు బంధువులు కదా! అందువల్లనే పాండవులు అడవులపాలైనా, మీరు నన్ను ఎంతో ఆదరంతో చేరదీసి, ఆశ్రయం ఇచ్చారు. నా భర్త, బావలు, మరుదుల అడవుల్లో కష్టాలు పడుతున్నా, నా కొడుకు అభిమన్యుణ్ణి చూసుకుని, అన్న శశిరేఖను ఇస్తాడన్న నమ్మకంతో మీ పంచన ఉన్నాను. సంపన్నులనే కారణంతో శశిరేఖను కౌరవులకివ్వాలనుకుంటున్నారు. ఆనాడు సమస్త జనుల ముందు నాకు మాటఇచ్చి, ఈ రోజు మాట తప్పటం పాపం కాదా?" అంటూ ఎంతో ఆవేదనతో సుభద్ర కృష్ణుడికి తన బాధను తెలిపింది.

**2. బలరామ, శ్రీకృష్ణుల మధ్య జరిగిన సంభాషణను వివరించండి?**

**జవాబు:**

తన పెద్దన్న బలరాముని ఉద్దేశం గ్రహించిన సుభద్ర తీవ్ర ఆవేదనకు గురై, శ్రీకృష్ణునికి తన బాధను వెల్లడించింది. అపుడు శ్రీకృష్ణుడు ఆమెను ఊరడించి. వెంటబెట్టుకుని బలరాముని వద్దకు తీసుకువెళ్ళాడు. బలరామునితో "అన్నా! లోకంలో సత్యనిష్ఠాగరిష్ఠులెవరూ ఆడిన మాట తప్పరు అని విన్నాను. నిత్య సత్యవ్రతులైన మీరు ఇచ్చిన మాట తప్పడం న్యాయమా! కౌరవులు సంపదలు కలిగి యున్నారని, ధుర్యోధనుని కుమారుడికి నీ కూతురును ఇవ్వాలనుకోవడం పాపం కదా! సుభద్రకు వాగ్దానం చేసి, ఇపుడు జరగబోయే పరిణామాలను ఊహించకుండా కౌరవులతో వియ్యమందాలనుకుంటున్నావు. ఈ విషయం తెలిస్తే పాండవులు దండెత్తి కౌరవులను ఏం చేస్తారో నీవు ఊహించవచ్చు. నీవు చేయు పని ధర్మవిరుద్ధమని నా ఆలోచన నీతి, ధర్మాలు నీకు కూడా తెలియనివి కావు కదా"! అని అన్నాడు.

శ్రీకృష్ణుడు అన్న మాటలు విన్న బలరాముడు తోక త్రొక్కిన తాచువలె బుసకొట్టాడు. "శ్రీకృష్ణా! ఎందుకీ పనికి రాని మాటలు? ఈ సుభద్రను అర్జునునకు ఇస్తేనే ఇంత భోగభాగ్యాల్లో ఉన్నది. ఇక శశిరేఖను కూడా ఆ ఇంటికి ఇస్తే ఇక చెప్పేదేముంది? నువ్వు అర్జునునిపై పక్షపాతం కలవావు, కౌరవులను నిందించడం ఎందుకు? కౌరవులు కూడా మనకు బంధువులే కదా! పంచభక్ష్య పరమాన్నాలను తోసివేసి, చేదుకాయలకు ఆశపడే వారుంటారా? సకల సంపదలతో తులతూగే కౌరవులను కాదని చెట్లు, పుట్టలూ, పట్టుకుని తిరిగే పాండవులకు

పిల్లనివ్వడం వెర్రితనమే అవుతుంది." అని బలరాముడు అన్నాడు. అపుడు కృష్ణుడు కలత చెంది. "అన్నా! పాండవుల ఎడ కనికరం లేక నీకు ఇష్టులైన వారికి నీ కుమార్తెనిచ్చి గొప్ప సంపదలు పొందు. ఈ విషయం తెలిసి పాండవులు ఆగ్రహిస్తే కౌరవులకు ఏగతి పడుతుందో ఆలోచించు, నేను చెప్పే హితవచనాలు నీవు వినడం లేదు. సరే దైన ఘటన ఎలా ఉందో తెలుసుకోవడం మహాత్ములకు కూడా సాధ్యం కాదు కదా"! అన్నాడు.

**3. సుభద్రకు, బలరామునికి జరిగిన సంభాషణ వివరించండి?**

**జవాబు:**

కృష్ణుడు పలికిన మాటలు విన్న బలరాముడు తన నిర్ణయం మార్చుకోలేదు. కృష్ణుడు అక్కడి నుండి వెళ్ళిపోయాడు. సుభద్ర బలరాముడిని సమీపించి "అన్నా, అభిమన్యుడు, నీకు మేనల్లుడు కనుకనే శశిరేఖను ఇస్తానన్నావు కదా! ఆ మాటవిని మేము ఆనందంలో ఏమీ మాట్లాడలేదు. పాండవులు అడవులు పాలై కష్టాలను భవిస్తున్నా, నీ ఆదరఅభిమానాలతో నా కొడుకు పెళ్ళి చేస్తావని ఆశగా ఎదురు చూస్తున్నాను. పాండవుల పేరికాన్ని, దుర్యోధనుని సంపదలను చూడకు. చీకటి వెనుకనే వెన్నెల ఉంటుంది. ఇప్పుడు నువ్వు మాట తప్పితే పాండవులు నన్ను చులకన చేస్తారు. కనుక దయ చూపుము నా భర్తకూ, నా వారికి దూరమైన కేవలం నా కొడుకుని చూసుకొని బతుకుతున్నాను."

అప్పుడు బలరాముడు "సుభద్రా! మునుపు నేను నవ్వులాటకు అన్న మాటను పట్టుకొని నన్ను ఇబ్బంది పెడతావా? కూటికి గుడ్డకు నోచని వాళ్ళు ఇతరుల పిల్లలకు ఆశపడితే ఇలాగే ఉంటుంది. మీకే గతి లేదు. ఇప్పుడు కోడలు తక్కువైందా? ఇల్లూ - వాకిలి లేక అడవులు పట్టుకు తిరిగి వారికి ఇవ్వడం కంటే నా కుమార్తెను నూతిలో పడవేయడం మేలు. పాండవులు గొప్పవారైనా దుర్యోధనుని సాటిరారు. అందుకే నేను వారితో వియ్యమందాలని నిశ్చయించాను. దానికి నువ్వు ఇన్ని విధాల బాధపడవలసిన అవసరం లేదు. అయినా మునుపు అర్జునుడు నిన్ను బలవంతంగా తీసుకుపోయినప్పటికి బంధుత్వం చాలు. "అని అన్నాడు.

అతని మాటలు సుభద్ర చెవిలో శూలాలవలె బాధించాయి. రోషం, దుఃఖం కలిసిన బాధతో ఆమె శరీరం కంపించింది. బలరామునితో ఇట్లా అన్నది. "అన్నా! తల్లిదండ్రులు, సోదరులు, పండితులు చూస్తుండగా నువ్వు ఇచ్చిన వాగ్దానం నవ్వులాటకు అన్న మాటలని తేలిగ్గా నెట్టిపారేశావు. నిన్ను ఎంత వేడుకున్నా ఏం లాభం. దుర్యోధనుని సంపదలను చూచి, వ్యామోహించి, పాండవులు పేదవారిని చులకనగా మాట్లాడుతున్నావు. ఈ మాటలు ఫలితం ముందు ముందు నువ్వే చూస్తావు. నీకు ఇష్టులను పొగిడితే అది నీ ఇష్టం. కాని ఇతరుల పేదరికాన్ని అసహ్యించుకోవాలా? కలిమి - లేములు బేరీజు వేస్తున్నావు కుదా? నీ కూతురేమైనా బొడ్డులో మణితో పుట్టిందా? తోడబుట్టిన ఆడపడుచుననే నీతి లేకుండా పరుషంగా మాట్లాడుతున్నావు. నీవు అసలు అన్నవా? నువ్వు పెట్టే పంచభక్ష్య పరమాన్నాలు తినడం కన్నా ఆకులు - అలములు తినడం మేలు. మాకు తగిన రాజకన్యలు దొరక్కపోరు. ఇన్ని రోజులు మీ మీద ఆశలు పెట్టుకున్నందుకు మీ కూతురునివ్వకుండా వర్థిల్లండి. అన్నా! విధాత రాసిన తలరాతను మార్చడం ఎవరితరం కాదు. సంపదలు శాశ్వతం అని భ్రమించే నిన్ను అనడం దండగ. ఇకపై నీకు తోచిన విధంగా వియ్యమంది సుఖంగా ఉండు". అని అన్నను నిందించి, తన భవనానికి వెళ్ళిపోయింది.

# సందర్భ సహిత వ్యాఖ్యలు

**1. మీకుందెగు నా పాండవుల తోడ బాంధవమున్**

**కవి పరిచయం :** ఆసూరి మరింగంటి వేంకట నరసింహాచార్యులు రచించిన 'తాలాంక నందినీ పరిణయం' అను కావ్యంలోని 'వాగ్దానభంగం' అను పాఠ్యాంశం నుండి ఈ వాక్యం గ్రహింపబడింది.

**సందర్భం :** ఈ మాటలు సుభద్ర శ్రీకృష్ణునితో బలరాముడు ఆడి తప్పిన మాటలను గురించి చెప్పిన సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** అన్న బలరాముడు ఇచ్చిన మాటను మరిచి, వేరొకరికి తన కుమార్తె నివ్వగోరడం భావ్యం కాదు. ఇట్లా జరిగితే మీకు, పాండవులకు గల బంధుత్వం కనుమరుగవుతుంది. 'అని సుభద్ర కృష్ణునితో అన్నది.

**2. పలుకు బొంకుజేసె పాపమనక**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** బలరాముడి గురించి చెబుతూ, ఆడిన మాట తప్పడం పాపం కదా! అని సుభద్ర శ్రీకృష్ణునితో అన్న మాటలివి.

**వ్యాఖ్య :** ఆడిన మాట తప్పడం పాపం అని చూడకుండా తన కుమార్తెను కౌరవులకివ్వదలిచాడు, అన్న బలరాముడు అని సుభద్ర కృష్ణుని వద్ద బాధపడింది.

**3. సుఖంబుల కేమిటి తక్కువయ్యెదన్**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** కృష్ణుడన్న మాటలకు బలరాముడు ఈ విధంగా బదులిచ్చిన సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** "అన్నా! నీవు సుభద్రకు మునుపు ఇచ్చిన మాట మరచి, శశిరేఖను వేరొకరికి ఇచ్చుట తగునా" అని కృష్ణుడు పలుకగా బలరాముడు ఆగ్రహోదగ్రుడై "కృష్ణా! పూర్వం అర్జుననకు సుభద్రను ఇచ్చాము. ఆమె ఎంతటి భోగ, భాగ్యాలలో తేలియాడుతున్నదో చూస్తున్నాము. ఇప్పుడు శశిరేఖను మరల ఆ ఇంటికి ఇస్తే ఇక సుఖములకు ఏమి తక్కువ" అని వ్యంగ్యముగా, ఈసడింపుగా బలరాముడన్నాడు.

Rahul Publications

**4. వియ్యమందగ నూహించి వెఱ్ఱిగలడె?**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** శశిరేఖ వివాహం విషయంలో నెలకొన్న వివాదం సుభద్ర బాధకు కారణమైంది. కృష్ణుడు బలరామునితో మాట్లాడి "నువ్వు మునుపు ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోమని, శశిరేఖ అభిమన్యుల వివాహం చేయడం తను ధర్మమని నచ్చచెప్పబోయాడు.

**వ్యాఖ్య :** సకల సంపదలతో తులతూగే కౌరవులను విడిచి, అడువలపాలై, ఆకులు, అలములు తినే పాండవుల వియ్యమందడం కేవలం వెఱ్రితనం అవుతుంది అని బలరాముడు అన్నాడు.

**5. దైవయోగ మది యెటుగలదో?**

**కవి పరిచయం :** పైదానివలె

**సందర్భం :** ఈ మాటలు కృష్ణుడు సుభద్రతో "అన్న బలరాముడు తన నిర్ణయం మార్చుకొనడు. దైవనిర్ణయం ఎట్లు ఉన్నచో అట్లే జరుగుతుంది". అన్న సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** తన సోదరి సుభద్రను ఊరడిల్ల జేసి, శ్రీకృష్ణుడు బలరాముడుతో ఎన్నో విధాల నచ్చచెప్పాడు. అయినా బలరామునితో మార్పు రాలేదు. విసుగు చెంది సుభద్రతో అన్నగారు తన కుమార్తెను నీ కుమారునికి ఇక ఇవ్వడని తెలుసుకో ఇకపై దైవము ఏమి నిర్ణయించాడో అదే జరుగుతుంది" అన్నాడు. (తానే దైవమైనా ఒక సామాన్య మానవుని వలె 'మానవ జీవితం దైవ నిర్ణయం అనే జీవిత సత్యాన్ని చెప్పడం శ్రీకృష్ణునికే చెల్లిందని కవి వ్యాఖ్య).

Rahul Publications

**6. చీకటి వెన్నెల గాదా?**

**(లేక)**

**7. లోకుల సంపదల్ క్షణములో జెడు హెచ్చున్**

**కవి పరిచయం :** పైదానివలె

**సందర్భం :** శశిరేఖ వివాహ విషయంలో నెలకొన్ని వివాదం తీవ్రమై సుభద్ర బలరాముని నిలదీసింది. మునుపు సమస్త బంధువర్గం సమక్షంలో నీవిచ్చిన వాగ్దానం నిలుపుకొమ్మంది.

**వ్యాఖ్య :** బలరాముడు దుర్యోధునుడని పొగుడుతూ, పాండువల పేదరికాన్ని ఎత్తిచూపుతూ సుభద్రను అవమానించాడు. అపుడు సుభద్ర బాధపడుతూ బలరామునితో "అన్నా!

కౌరవుల సంపదను చూసి మోహించి పాండువుల పేదరికాన్ని అవహేళన చేస్తున్నావు. సిరి శాశ్వతమని భ్రమిస్తున్నావు. సంపదలను, పేదరికాన్ని బేరీజు వేస్తున్నావు. చీకటి వెన్నంటే వెన్నెల ఉంటుంది. నేడున్న ఉన్న సిరి రేపు ఉండకపోవచ్చు." అని అన్నదని వ్యాఖ్య.

**8. తెగ బుద్ధిన్ నూతిని ద్రోయు టొప్పగన్**

**కవి పరిచయం :** పైదానివలె

**సందర్భం :** సుభద్రను నిందిస్తూ బలరాముడు అన్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** కౌరవుల సంపదకు ఆశపడి, బలరాముడు సుభద్రకు మునుపు తానిచ్చిన వాగ్దానం మరచినాడు. వాగ్దాన భంగం పాపమని సుభద్ర అన్నను నిలదీసింది. అందుకు ఆగ్రహించిన బలరాముడు పాండవులు కౌరవుల సిరి. సంపదలకు ఏమాత్రం సాటిరారని, అడవుల్లో కందమూలాలు తింటూ, చెట్లు – పుట్టలు పట్టుకుతిరిగే పాండవుల ఇంటికి తన కుమార్తెను కోడలిగా పంపడం కన్నా ఆమెను నూతిలో తోయడం మేలు. అని పరుషంగా మాట్లాడాడు.

Rahul Publications

**9. కన్నె నీయక వర్థిల్లుడన్నలారా!**

**కవి పరిచయం :** పైదానివలె

**సందర్భం :** బలరాముని మాటలకు నొచ్చుకున్న సుభద్ర బాధతో అన్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** అన్నా! ప్రేమానురాగాలతో మాట ఇచ్చావని సంతోషించాను. కానీ సంపదలను, పేదరికాన్ని బేరీజు వేస్తూ, పాండవులు అల్పులని భావిస్తున్నావు. సంపదలు నేడున్నవి, రేపు ఉండకపోవచ్చు. అయినా మాకు తగిన రాకుమార్తెలు ఎందరో ఉన్నారు. ఇన్ని రోజులు మిమ్మల్ని నమ్మి ఆశతో ఉన్నందుకు కన్యను ఇవ్వకుండా ఆడిన మాట తప్పి వర్థిల్లిండి." అని సుభద్ర బలరామునికి ధీటైన సమాధానం చెప్పి నిష్క్రమించింది.

## ఇంటర్నల్ అసెస్మెంట్

**I. ఖాళీలను పూరింపుము.**

1. శ్రీకృష్ణుని అన్న బలరామునికి గల మరో పేరు ___________.
2. వాగ్దానం భంగం పాఠ్య భాగ రచయిత ___________.
3. వాగ్దాన భంగం ___________ గ్రంథం నుండి స్వీకరించబడింది.
4. సుభద్ర కుమారుడు ___________.
5. వాగ్దాన భంగం చేసి, బలరాముడు తన కుమార్తెను ___________ కి ఇచ్చి వివాహం చేయాలనుకున్నాడు.

**సమాధానాలు**

1. తాలాంకుడు
2. ఆసూరి మరింగంటి వేంకట నరసింహాచార్యులు
3. తాలాంక నందినీ పరిణయం
4. అభిమన్యుడు
5. ధుర్యోధనుని కుమారుడు లక్ష్మణ కుమారుడు

Rahul Publications

**II. బహుళైచ్ఛిక ప్రశ్నలు**

1. బలరాముడు వాగ్దాన భంగం కలిగించడానికి కారణమేమిటి? ( ఆ )

   అ) పాండవులతో వైరం

   ఆ) పాండవులు సంపదలు కోల్పోవడం

   ఇ) బలరాముడితో వియ్యం పాండవులు నిరాకరించడం

   ఈ) బలరామునికి మతిభ్రమించడం

2. శ్రీకృష్ణ, బలరాముల సోదరి పేరు ఏమిటి? ( అ )

   అ) సుభద్ర  ఆ) ద్రౌపది

   ఇ) గాంధారి  ఈ) కుంతి

3. బలరాముని ప్రియశిష్యుడు ఎవరు? ( ఇ )

అ) అర్జునుడు ఆ) భీముడు

ఇ) దుర్యోధనుడు ఈ) సాత్యకి

4. బలరాముని ఆయుధం పేరు ( ఈ )

అ) వేణువు ఆ) గాండీవం

ఇ) సుదర్శనం ఈ) హలం

5. సుభద్ర భర్త పేరు ( ఈ )

అ) గాండీవి ఆ) బీభత్సుడు

ఇ) పార్థుడు ఈ) ఈ అన్ని పేర్లు గల అర్జునుడు

**III. లఘు సమాధానం గల ప్రశ్నలు**

**1. 'వాగ్దాన భంగం' ఏ కావ్యం నుండి గ్రహించబడింది?**

**జ:** 'తాలాంక నందినీ పరిణయము'

**2. 'వాగ్దాన భంగం' పాఠ్యభాగంలో గల పాత్రలేవి?**

**జ:** బలరాముడు, శ్రీకృష్ణుడు, సుభద్ర వీరు ముగ్గురు తోబుట్టువులు.

**3. బలరాముడు తన కుమార్తెను ఎవరికిచ్చి వివాహం చేయాలనుకున్నాడు?**

**జ:** ధుర్యోధనుని కొడుకు లక్ష్మణ కుమారుడితో వివాహం చేయాలనుకున్నాడు.

**4. బలరాముని కుమార్తె పేరు ఏమిటి?**

**జ:** బలరాముని కుమార్తె పేరు శశిరేఖ

**5. బలరాముని మేనల్లుడి పేరు ఏమిటి?**

**జ:** అభిమన్యుడు.

Rahul Publications

# 3. నారసింహ శతకం

- ధర్మపురి శేషప్ప

## కవిపరిచయం

ధర్మపురి శేషప్ప కవి గోదావరీ తీరమందున్న ధర్మపురి క్షేత్ర దైవమైన నారసింహుని పరమభక్తుడు. ఆయన క్రీ.శ. 1800 ప్రాంతంలో జీవించినట్లుగా చరిత్రకారులు భావిస్తున్నారు. నరసింహస్వామికి జీవితాన్ని అంకితం చేసిన ఈ కవి నృకేసరి శతకం. నారసింహశతకం అనే రెండు రచనలు చేశాడు.

లౌకికానుభవం, ఆధ్యాత్మిక చింతనాసక్తి, భక్తి పరిపక్వస్థితి అనుమూడు గుణాలు ఆయన రచనలకు జీవం పోశాయి. పద్యాలకు ధారాశుద్ధి అలవడింది. భక్తి భావం పరిపక్వస్థితిని చేరిన స్థితిలో "నారసింహ దివ్యనామ మంత్రం చేత, దురిత జాలములన్ని దోలవచ్చు" అని వ్రాశాడు. ఈ శతక కాలం నాటికి ఆయన ఎంతో పేదరికం అనుభవిస్తున్నట్లు తెలుస్తుంది. భక్తి తత్పరతతో నారసింహుని నిందాస్తుతి చేసినట్లు ప్రతీతి. ఉదరపోషణకు తానెవ్వరినీ యాచించననీ, నీవే నాకు అన్నం పెట్టాలని నారసింహుని స్తుతించాడు. పూర్వం వ్యాజస్తుతి శతక కవుల మార్గంలో భగవంతుని తూలనాడిన సందర్భాలు ఈ రచనలో కనిపిస్తాయి.

## పాఠ్యభాగ సందర్భము

ఇది ప్రబోధాత్మక రచన. మధురభక్తి ఈ కావ్యంలోని రుచి మధుర భక్తితో సుందర సుమధురంగా సాగే ఈశతకం, పాఠకులను, భక్తకోటిని మైమరింపజేస్తుంది. విశ్వకళ్యాణ ద్వారానికి మంగళతోరణం అవుతుంది. ఈ శతకం భక్తి, వైరాగ్యాలను ప్రదర్శిస్తుంది.

Rahul Publications

## పాఠ్యభాగ సారాంశము

1. ఓ నారసింహా! దివ్యమైన నీ నామ జపము చేసినంత, పాపాలను, రోగాలను శత్రువులను, యమకింకరులను తరిమివేయవచ్చు. నీ మంత్రబలముచే ద్వివ్య వైకుంఠ ప్రాప్తి సాధ్యమవుతుంది.

2. దివ్యమైన నీ కథలు విని ఆనందం పొందువాడు, నిన్ను పూజించే పుణ్యాత్ముల పూజలు చూచి మనసును ఉత్సాహము పొందువాడు, భక్తకోటి నీ మహిమలను కీర్తిస్తుండగా తాను అందు లీనమైనవాడు, నీ ధ్యానమునే తన చిత్తమందు నెలకొల్పి దివారాత్రములు గడుపువాడు ఈ భూమిపై ఎన్నడు చెడిపోడు.

3. పశువు పనికి రానిదైతే పశులకాపరి తప్పు. ప్రజలు దుష్టులుగా, దుర్మార్గులుగా మారితే ఏలిక తప్పు. భార్య గయ్యాళి అయితే ఆమె భర్త తప్పు. కుమారుడు చెడిపోతే తండ్రితప్పు.

   సైన్యము క్రమశిక్షణ లేనిదైతే సైన్యాధిపతి తప్పు. కూతురు చెడిపోతే తల్లి తప్పు. గుర్రం చెడిపోయినదైతే రౌతుతప్పు. ఏనుగు చెడితే మావటి తప్పు. ఇటువంటి తప్పులను లెక్కచేయక (ఇవన్నీ సర్వసహజమే అన్న విధంగా) సంచారిస్తున్నారిప్పుడు భూమి జనులు. వారిని క్షమించి, వారి పాపాలను తొలగించు నరసింహస్వామీ!

4. ఓ నారసింహా! మాకు సద్బుద్ధినీ, దాన శీలతను ఒసంగుము. పుట్టుకతో ఎవ్వడూ ధనపు సంచులతో పుట్టడు, గిట్టనపుడూ సంపదలు వెంటరావు. సంపదలతో తులతూగే వాడు కూడా ఉప్పు కలిపిన అన్నమే

తింటాడు, గానీ మేలిమి బంగారు కాదు, దాన ధర్మాలను విడనాడిన పరమ లోభి కూడబెట్టిన సొమ్మునంతా భూమిలో దాచి చస్తే అది దొంగలపాలో, రాజుల పాలో అవుతుంది. తేనెటీగలు కష్టించి కూడబెట్టిన మకరందాన్ని కడకు బాటసారుల కిస్తాయి.

5. ఓ నృసింహా! మా వంటి బిక్షువులకు నీవే దిక్కు, తోడూ – నీడా. గొప్ప గొప్ప విద్యలనభ్యసించినవారు అప్రయోజకులవుతున్నారు. పరమశుంఠలు జనుల పూజలందుకుంటున్నారు. సత్యసంధులు ప్రజలకు శత్రువులవుతున్నారు. నిత్యం అసత్యాలు చెప్పేవారు. ఖ్యాతి గడిస్తున్నారు. ధర్మపరులు దారిద్ర్యంతో మగ్గుతున్నారు. పరమ లోభులు కోట్లకు పడగలెత్తుతున్నారు. పుణ్యకార్యాలు చేసే వారు రోగాలతో పీడింపబడుతున్నారు. దుష్టులు దినదిన ప్రవర్థితులవుతున్నారు. స్వామీ! మావంటి అశక్తులకు శక్తి ప్రదాతువ నీవే కదా!

6. కోటి విద్యలు కూటి కొరకే అన్న నానుడి వలె లోకంలో విద్యనేర్చుటకు గల ఉద్దేశం, అన్నవస్త్రాలను పొందుటయే. పశువులను పోషించుట పాల కొరకే కదా! స్త్రీని పెండ్లాడుట సంసార సుఖాల పొందుట కొరకే, అట్లే పుత్రులను పొందుట సద్గతుల ప్రాప్తి కొరకే. శత్రువులను జయించుటకే సైన్యములను పోషించుట. సాముగరిడీలు నేర్చిన చంపుట లేక చచ్చుట అవశ్యము. దానమిచ్చినచో మున్ముందు జన్మలలో సద్గతియు, చక్కని చదువులు చదివిన మంచి భక్తియు లభించును. ఇంకే కోరికలు లేక నీపై భక్తి కేంద్రీకరించిన మోక్షప్రాప్తి సులభసాధ్యమే కదా.

7. ఓ దుష్టసంహారా! నేను దుర్గుణాల పుట్టను. ఒక్క సుగుణము లేదాయె పరస్త్రీలపై వ్యామోహం చావలేదు. ఇతరుల అభివృద్ధిని చూచి ఓర్వలేదు. ఇటువంటి దుర్బుద్ధులెన్నో ఉన్నాయి. నేను చేసే పనులన్నీ నీచమైనవే. నా వంటి పాపిష్టిని ఎందుకు పుట్టించావు. ఓ శేషశయనా! ఓపద్మనయనా! నీవే నా తండ్రివి కనుక, నా నేరాలన్నీ సైచి నన్ను రక్షింపు నీవే నాకిక దిక్కు.

8. ఓ ధర్మపురి నివాసా నారసింహా! పరుల సంపదపై ఆశ పడేవాడు, పరకాంతలను మోహించేవాడు, పేదలను దోచుకునేవాడు, దానం స్వీకరించనవివాడు, నిండు సభలో పితూరీలు, దొంగసాక్ష్యాలు చెప్పేవాడు, విష్ణుభక్తులను గేలి చేయువాడు, సాధు–సంతులను దూషించువాడు, జనులను, జంతువులను హింసించువాడు, యమకింకరుల చేతి గదలతో చావుదెబ్బలు తింటారు.

9. ఓ నళిన నేత్రా (పద్మముల వంటి కన్నులు గలవాడా) నిన్నే నిమ్మిన వాడను. విద్యావంతుడనని విర్రవీగలేదు. భాగ్యములు గలవాడినని గర్విష్ఠినిగాను. ధనవంతునని నీల్గలేదు. నిరంతరము దానములైన చేయలేదు. పుత్రులు, సేవకులు ఉన్నారని ఉబ్బిపోలేదు. శౌర్యవంతుడనని సంతోషింపలేదు. పనిమంతుడనని గర్వించలేదు. నలుగురూ మెచ్చేటట్లు నడువలేదు. నన్ను నీవే రక్షించాలి.

10. ఓ నారసింహా! వెర్రివాడికి వేదపఠనము, మోటువాడికి మంచి మంచి పాటలు, పశువులు కాపరికి వేదాంత గోష్ఠి, వేశ్యాలోలుడికి శ్రీవిష్ణు కథలు, వాచాలురకు వ్రాత పుస్తకములు, దేశాలు పట్టుకు తిరిగేవాడికి దైవపూజలు, లోభికి దానధర్మాల చర్చ, దొంగకు సత్ప్రవర్తన గూర్చి బోధలు రుచించవు. ద్రోహులకు, పాపాత్ములకు దయ, జాలి గుణములుండవు. నిలువెల్ల క్రూరునకు నీ మీద మనసుండదు కదా. పరంధామా!

11. శ్రీధర్మపుర నివాసా, నారసింహా! వ్యాసభగవానుడు ఏ కులపువాడు? విదురుడే కులమందు జన్మించాడు? మహారథి కర్ణుడు, శ్రీరామ ప్రభువుకు గురువైన వశిష్ఠుడు, రామకథను పాడిన వాల్మీకి, రామచంద్రుని నావ నెక్కించిన గుహుడు, శుకమహర్షి, రామయ్యకు ప్రేమతో ఎంగిలిపండ్లు పెట్టిన శబరి ఏకులంలో పుట్టారు? ఏ కులంలో పుట్టి ప్రసిద్ధులైనారు? నీ దయకు పాత్రులవ్వాలంటే కులాలు, జాతులు కావాలా? నీ అనుగ్రహం ఉంటే చాలదా!

## సంక్షిప్త సమాధానాలు గల ప్రశ్నలు

**1. ధర్మపురి శేషప్పకవి జీవితం, రచనల విశేషాలు తెలపండి?**

**జవాబు:**

'కవి పరిచయం' చూడండి.

**2. నృసింహ నామ మంత్ర మహిమను తెలుపండి?**

**జవాబు:**

ధర్మపురి శేషప్పకవి నృసింహ మంత్ర మహిమను గురించి కవి అద్భుతంగా వర్ణించారు. "స్వామీ! నీ నామ మంత్రము చేత పాపాలన్నింటినీ పారద్రోలవచ్చు. నీ నామ జపంతో కఠిన, దీర్ఘరోగాలు నయమవుతాయి. నీ నామస్మరణతో శత్రువులను నిశ్శేషంగా సంహరించవచ్చు. నీ దివ్యనామ మంత్రముచే యమకింకరులను సైతం తరుమ వచ్చు. నీ మంగళకరమైన మంత్ర జపముచే దివ్యమైన వైకుంఠ పదవిని పొందవచ్చు.

**3. ఈ భూమిపై వ్యర్థుదెవరని కవి చెప్పారు?**

**జవాబు:**

చెవి రంధ్రములకు నీ శుభప్రదమగు కథలు సోకగానే ఆనందించనివాడు, పుణ్యకర్మలు చేయనివారు, స్వామిని పూజించునపుడు మనసు ఉప్పొంగని వారు. భక్తాగ్రేసరులు నీ నామ సంకీర్తన చేయునపుడు తన్మయత్వము చెందనివాడు. మనసు నందు నిన్ను స్మరింపక, వృధా కాలాయాపన చేయువాడు, విషయ వాసనలయందు మిక్కిలి మక్కువ గలవారు, ఈ భూమిపై వ్యర్థులు అని కవి తెలిపారు.

**4. వివిధ కర్మలయందు నిమగ్నమైఉన్నవారు చేయు తప్పులకు అసలైన బాధ్యులు ఎవరు?**

**జవాబు:**

పాఠ్య సారాంశంలో (3) చూడిండి.

**5. కవి ప్రకారం ఏయే పనుల మూలంగ మనిషి తన దైనందిన జీవితం గడుపుతాడు?**

**జవాబు:**

పాఠ్య సారాంశంలో (8) చూడిండి.

**6. కవి తనను ఆత్మ సమర్పణ చేస్తూ నృసింహస్వామిని ఏమని ప్రార్థించాడు?**

**జవాబు:**

"ఓనళిన దళనేత్రా! విద్యావంతుడనని నేనెన్నడూ విర్రవీగలేదు. భాగ్యవంతుడనని గర్వించలేదు. ధనవంతుడనని నీల్గలేదు. లోభినై దానములు చేయలేదు. కాని పుత్రలు గలవాడనని, సేవకులు గలవాడినని విర్రవీగలేదు. శౌర్యవంతుడనీని, కార్యవంతుడనని గర్వించలేదు. నలుగురికీ మేలు చేయగ కృషి చేయలేదు. ఇప్పుడు తెలుసుకున్నాను, నేనేపాటి వాడనో. అందుకే ప్రభూ! నిన్నే నమ్మాను. నాకు ముక్తిని ప్రసాదించుము". అని కవి తనను ఆత్మసమర్పణ గావించుకున్నాడు.

**7. స్వామి కటాక్షమునకు జాతి, కులము వంటివి అవసరం లేదు అని కవి ఎట్లు వివరించాడు?**

**జవాబు:**

శేషప్ప కవి పరమ భాగవతోత్తముడు. ఆయనకున్న ఆధ్యాత్మిక చింతనలో పరవశం చెంది. ఆయన భక్తి పరిపక్వత స్థితికి చేరుకోగలగిన పరమ పుణ్యాత్ముడు. ఐహికంగా అత్యంత దీన స్థితిని అనుభవించినా, నీవే నాకు దిక్కు అని ఆత్మసమర్పణ గావించుకున్న వ్యక్తి. మోక్ష ప్రాప్తికై భగవత్ కృప అవసరం. కానీ, వ్యక్తి యొక్క కులం, వర్ణం, వర్గం, జాతి ఇత్యాది విషయాలు అర్హతలు కాబోవని చెబుతూ చారిత్రక, ఐతిహాసిక ఆధారాలు చెప్పారు. ఉదాహరణకు వ్యాసభగవానుడు ఏకులంలో పుట్టి ప్రసిద్ధి చెందాడు? కర్ణుడు, వసిష్ఠుడు ఏకులంలో పుట్టినా రాణించారు. బోయగా పుట్టి. రామకథను గానం చేసిన వాల్మీకి పేరు అజరామరంగా నిలిచిపోలేదా? అలాగే గుహుడు, శుకుడు, ధర్మవ్యాధుడు, శబరి వంటి వారు ఏకులంలో జన్మించినా నీ భక్తిలో తలమునకలై నీ కృపకు పాత్రులైనారని శేషప్పకవి చెప్పారు.

Rahul Publications

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1. దివ్య వైకుఠ పదివి సాధింపవచ్చు**

**కవి పరిచయం:** ఈ వాక్యం ధర్మపురి శేషప్ప కవి రచించిన 'నారసింహశతకం' అను పాఠ్యభాగం నుండి స్వీకరించబడింది.

**సందర్భం** : నరసింహుని సేవ చేసిన ఎట్టి ఆనందం, ఎట్టి పదవి పొందగలమో కవి తెలిపిన సందర్భం లోనిదే వాక్యం.

**వ్యాఖ్య** : నారసింహా! నీ దివ్య నామ మహిమతో పాపాలను పారద్రోలవచ్చు. దీర్ఘవ్యాధులు నయం చేయవచ్చు. శత్రుమూకలను తరిమి కొట్టవచ్చు. యమకింకరులనే తరమవచ్చు. అంత ఎందుకు దివ్యమైన వైకుంఠపదవినే పొందవచ్చు అని కవి భావన.

**2. వసుధలో నెల్ల వ్యర్థుండు వాడెయగును.**

**కవి పరిచయం:** పై దానివలె

**సందర్భం** : ఈ భూమిపై వ్యర్థుడు ఎవరో కవి చెబుతున్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య** : నారసింహుని సత్కథలు విని, ఆయన మహిమల్ని స్తుతించక, కాలం వృధా చేయువారు, చిత్తమందెన్నడు స్వామిని స్మరించక వృధా కాలక్షేపం చేయువారు ఈ భూమిపై వ్యర్థునిగా నిలిచిపోతారని కవి చెప్పారు.

**3. ప్రజలు దుర్జనులైన ప్రభుని తప్పు**

**కవి పరిచయం :** పైదానివలె

**సందర్భం :** ఈ భూమిపై ప్రజలు, తమ తప్పులు తెలుసుకుని సన్మార్గంలో నడుస్తూ, మోక్షప్రాప్తికై నారసింహుని ఆశ్రయించవలెనని కవి చెప్పిన సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** ప్రజలు నీతి విహీనులై భ్రష్టులైతే అది పాలించే రాజు తప్పు అని కవి భావం.

**4. వెళ్ళిపోయెడునాడు వెంటరాదు**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** తల్లి గర్భం నుండి జన్మించే ప్రతి వ్యక్తి ఖాళీ చేతులతో వస్తాడు, అట్లే మట్టిలో కలిసేటప్పుడు కూడా ఖాళీ చేతులతోనే పోతాడు అని చెప్పిన సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** జీవితం క్షణ భంగురమని తెలిసి కూడా జనులు విషయ వాంఛలకు లోనై జీవితం గడుపుతారు. వెంట ఏమీ రాదు అని తెలిసి కూడా లెక్కకు మిక్కిలిగా ధనం సంపాదిస్తారు. తాము తినేది పట్టెడు మెతుకులే గాని, మేలిమి బంగారం కాదు అని తెలుసుకోరు. లోభియై బ్రతుకుతూ, దానధర్మాలు చేయక ఆర్జించినదంతా భూమిలో పాతిపెట్టి చివరకు అనామకులుగా చస్తారు. అహర్నిశలు కష్టించిన తేనెటీగలు తుదకు మకరందాన్ని బాటసారులకే అంకితం చేస్తాయని కవి వ్యాఖ్య.

**5. శక్తి లేదాయెనిక నీవె చాటు మాకు**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** అనర్హులు అందలాలు ఎక్కుతున్నారు. నేనేమి ఆశించును నీ కృపారసం తప్ప. నేను శక్తుడను, నీవే మాకు తోడునీడ అని కవి పలికిన సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** ఉన్నత విద్యావంతులు అప్రయోజకులైనారు, మూర్ఖులు మన్ననలు అందుకుంటున్నారు. సత్యం పలుకువారు ప్రజలకు విరోధులవుతున్నారు. అసత్యాలు, అబద్ధాలు, మాట్లాడేవారు ప్రసిద్ధులవుతున్నారు. ధర్మం, న్యాయం పాటించేవారు దారిద్ర్యం అనుభవిస్తున్నారు. పరమ లోభులు కోట్లకు పడగలెత్తుతున్నారు. పుణ్యకర్మలు చేయువారు రోగంతో పీడింప బడుతున్నారు. దుష్టులు దినదిన ప్రవర్ధితులవుతున్నారు. నేను యాచకుడను అశక్తుడను. ఇక మాకు నీవే స్థితి, గతి, నారసింహా! అని ఆర్తితో కవి దీనాలాపన చేసిన సందర్భంలోనిది.

**6. భక్తి నీయందు నిలుపుట ముక్తి కొరకే**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** కవి భగవంతుని పై దృష్టి నిలుపుట దేని కొరకో చెబుతున్న సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** ఓ ఆ భరణములచే ప్రకాశించువాడా. నారసింహా! లోకంలోని సమస్తజనులు వారి వారి సంకల్పసిద్ధికై అనేక పనులు చేస్తారు. నాబోటి వారు నీకరణకై, నీ వొసంగే ముక్తికై, ఎల్లవేళలా నీయందు భక్తి నిలిపి ఉంటారు. అని కవి వ్యాఖ్య.

**7. నేరములు గాచి రక్షింపు నీవె దిక్కు**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** మనుషులు చేసే నేరాలు, పాపాలను క్షమించి కాపాడాలని కవి చెప్పే సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** నారసింహా! నేను సకల దుర్గుణాల పుట్టను. ఎప్పుడూ ఒక్క మంచి పనీ చేయలేదు. చేసినవన్నీ నీ చకృత్యాలే. నీవు నా తండ్రివి కదా! నానేరములను నీవే క్షమించాలని వేడుకునే సందర్భం.

**8. వెర్రివానికి నేల వేదాక్షరంబు**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** మనుష్యులు భగవన్నామస్మరణ చేయడం లేదని కవి చింతిస్తున్న సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** ఈ లోకంలోని జనులు వారివారి గుణదోషాలను బట్టి, వారివారి అభిరుచులు బట్టి జీవనయానం సాగిస్తారు. వెర్రివాడికి వేదాక్షరాలు ఎందుకు? మూర్ఖునికి శ్రావ్యమైన పాటలెందుకు? పశువులను కాచే వానికి తత్త్వ ప్రశస్తి ఎందుకు? దేశదిమ్మరికి దైవ పూజలెందుకు? లోభికి, దొంగకు క్రూరులకు నీమీద ధ్యాస ఎందుకు ఉంటుంది? అని కవి చింతిస్తున్నాడు.

**9. నీ కృపాపాత్రులకు జాతి నీతులేల?**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** ఈ మహిలో ప్రసిద్ధి చెందిన వారందరూ ఉత్తమ కులంలో జన్మించిన వారు గారు. కేవలం తమ ఉత్కృష్టకర్మల ద్వారా నీ సేవతో తరించి ఖ్యాతిగాంచారు. అన్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** మహాభారతం రచించిన వేదవ్యాస మహర్షి, కర్ణుడు, రామకథను గానం చేసిన వాల్మీకి, సాక్షాత్తూ పురుషోత్తమునికి ఎంగిలి పండ్లు తినిపించిన శబరి ఏ కులంలో జన్మించారు? నీ కృప పొందుటయే మాకు ముఖ్యం కానీ కులం, మతం కాదు కదా అని కవి పలికాడు.

Rahul Publications

## ఇంటర్నల్ అసెస్‌మెంట్

**I. ఖాళీలను పూరింపుము.**

1. నారసింహ శతకం రచించిన కవి __________.
2. శేషప్ప కవి __________ క్షేత్రంలోని నారసింహుడికి కీర్తిస్తూ తను శతకం రచించాడు.
3. శేషప్ప కవి చెప్పిన విధంగా వెఱ్ఱివానికి __________ అనవసరం.
4. బోయగా పుట్టి రామకథను గానం చేసింది __________.
5. నారసింహ శతకంలో వినియోగింపబడిన అరుదైన అలంకార ప్రక్రియ __________.

**సమాధానాలు**

1. ధర్మపురి శేషప్ప
2. ధర్మపురి
3. వేదాక్షరాలు
4. వాల్మీకి
5. వ్యాజస్తుతి

Rahul Publications

**II. బహుళైచ్ఛిక ప్రశ్నలు**

1. నారసింహ శతక కర్త ( అ )

   అ) ధర్మపురి శేషప్పకవి    ఆ) నరసింహాచార్యులు

   ఇ) దాశరథి    ఈ) సినారె

2. ధర్మపురి శేషప్ప గారికి ఆ ఇంటి పేరు ఎలా వచ్చింది? ( అ )

   అ) ఆయన ధర్మపురిలో జన్మించారు    ఆ) ధర్మమార్గంలో జీవించారు

   ఇ) ధర్మంను బోధించారు    ఈ) ధర్మపురి నరసింహ స్వామి భక్తుడు

3. నారసింహ శతకంలోని భక్తి ఏ కోవకు చెందినది? ( ఈ )

   అ) మూఢ భక్తి    ఆ) దాస్య భక్తి

   ఇ) శృంగార భక్తి    ఈ) మధుర భక్తి

4. ఎవరి నామ మహిమచే దివ్య వైకుంఠ పదవి పొందవచ్చు? ( ఇ )

అ) శివుడు ఆ) బ్రహ్మ

ఇ) నృసింహస్వామి ఈ) ఇంద్రుడు

5. నిందా పూర్వక అలంకారం ( అ )

అ) వ్యాజస్తుతి ఆ) స్వభావోక్తి

ఇ) ఉపమ ఈ) ఉత్రేక్ష

**III. లఘు సమాధానం గల ప్రశ్నలు**

**1. "నారసింహ శతక' కర్త ఎవరు?**

**జ:** ధర్మపురి శేషప్ప కవి.

**2. శేషప్ప కవికి విశేషకవితానైపుణ్యం కలగడానికి తోడ్పడిన మూడు గుణాలేంటి?**

**జ:** పరమభుక్తుడైన శేషప్పగారు లౌకికానుభవం, ఆధ్యాత్మిక చింతనాసక్తి, భక్తిపరిపక్వత సమపాళ్ళలో కలిగి ఉన్న ఉత్తమకవి.

**3. నారసింహ శతకంలో ప్రదర్శితమైన భక్తి భావాలేమిటి?**

**జ:** నారసింహ శతకం సుందర సుమధుర శతకం. ఇందులో మధుర భక్తితో పాటు వ్యాజస్తుతి కూడా ప్రస్ఫుటమవుతుంది.

**4. స్వామి కటాక్షంను పొందాలంటే ఏం అవసరం లేదని కవి చెప్పారు?**

**జ:** స్వామి కటాక్షము పొందాలంటే జాతి, కులం వంటివి అవసరం లేదని కవి చెప్పారు.

**5. ప్రజలు దుర్మార్గులైన ఎవరి తప్పు?**

**జ:** ప్రజలు దుర్మార్గులైన ప్రభువు తప్పు.

Rahul Publications

| యూనిట్-2 | **ఆధునిక పద్యభాగం** <br> 1. నరుడ నేను, నరుడ నేను <br> 2. ఆర్తగీతం <br> 3. దేవరకొండ దుర్గం |
|---|---|

## 1. నరుడ నేను, నరుడనేను

**- కాళోజీ**

### కవిపరిచయం

ప్రజాకవి కాళోజి నారాయణరావు సెప్టెంబర్ 9, 1914వ సం॥లో జన్మించారు. తల్లిదండ్రులు రమాబాయి, కాళోజి రంగారావు. వీరి విద్యాభ్యాసము వరుసగా వరంగల్ జిల్లా మడికొండలోను, వరంగల్‌లోను, హైదరబాద్‌లలో జరిగింది. ఆయన నిరంతర అన్వేషి, ఆయన వివిధ సామాజిక రాజకీయ పౌరహక్కుల ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఆర్యసమాజ కార్యకర్తగా, హేతువాదిగా, మానవతావాదిగా, క్రియశీల సామాజిక కార్యకర్తగా నిరంతరం కృషి చేసిన ఉద్యమ కారుడు. ప్రాంతీయంగా జరిగిన ప్రతి సామాజిక, రాజకీయ ఉద్యమంలో కాళోజి ముఖ్యపాత్ర పోషించారు. తన తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను కవితా రూపంలో చాటాడు. సామాజిక, రాజకీయ అవ్యవస్థలను సమతుల్యంగా చేసే ప్రయత్నమే కాళోజి కవితకు భూమిక.

వీరి కవితా సంపుటిని 'నాగొడవ' పేరుతో తొలిసారి 1953లో ప్రచురించారు. లెబనాన్ దేశస్థుడైన ప్రఖ్యాత తాత్వికుడు ఖలీల్ జిబ్రాన్ రచనను 'జీవనగీత' పేరుతో 1968 లో అనువదించారు. 1992లో మనదేశ రెండవ అత్యున్నత పురస్కారం 'పద్మవిభూషణ్' అందుకున్నారు. సామాజిక మార్పునకై పౌరస్పృహ, పౌర చైతన్యం, అత్యవసరం అని కాళోజి భావించారు. పౌరులు, వ్యవస్థలు రాజ్యాంగ నైతికత అనే చట్రంకు లోబడి పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. నవంబర్ 13, 2002 స్వర్గస్థులైనారు.

### పాఠ్యభాగ ఉద్దేశం

మానవుని జీవితం భూత, వర్తమాన భవిష్యత్ సమ్మేళనం. అనేక ఊహజనితమైన విషయాలపై కలత చెందుతూ తన వర్తమానాన్ని సంక్లిష్టపరుచుకుంటారు. ఆశ నిరాశల మధ్య డోలాయమానమైన జీవితాన్ని గడుపుతాడు. మనిషి సంతోషంగా జీవించాలంటే సమతా, మమతా భావాలు ఉండాలి. ఉన్నదానితో సంతృప్తి చెందకపోవడం మనిషికున్న బలహీనత. లేనిదానికి ప్రాకులాడి, పోగొట్టుకున్న దానిని గురించి విచారించి, వర్తమానాన్ని నిరాసక్తమయం చేసుకుంటాడు. అలాగే మానవ సహజమైన అరిషడ్వర్గాలకు ఎవరూ అతీతులు కారు. వాటిని జయించామని అనుకునేవారు ఆత్మ వంచన చేసుకునేవారే.

## పాఠ్యభాగ సారాంశము

బ్రతుకులో కష్టం తెలిస్తేనే సుఖం యొక్క విలువ తెలుస్తుంది. కళ్ళు చెమ్మగిలితేనే బ్రతుకులోని తీపి తెలుస్తుంది. జీవితాన్ని పూర్తిగా ఆస్వాధిస్తేనే మనసూ ప్రశాంతత పొందుతుంది. అప్పుడే క్రొత్త ఆలోచనలు వికసిస్తాయి.

జీవితంలో ప్రతి విషయానికి సిగ్గుపడుతూ, భయపడుతూ జీవిస్తే హృదయపు మొగ్గ ఎన్నడూ, వికసించదు. వికసించని హృదయం, తోటి జీవి పట్ల స్పందించదు. కరుణ – మమత లేని మనిషి శరీరం కట్టెలకు చేటు.

మమత నెలకొన్న మనసు సమానత్వ భావం కలిగి ఉంటుంది. మనసులేని మనిషి బ్రతుకు మట్టితో సమానం. నేను ఎన్నటికి మట్టిని కాజాలను (అనగా మనసులేని వాడిగా మారలేను, అని అర్థం). మానవ సహజాలైన సంతోషం, దుఃఖం కోరుకునే మనిషిని నేను. ప్రేమ, బాధ, దుఃఖం, సంతోషం వంటి భావోద్వేగాలకు అతీతమైన దైవత్వం నేనాశించడం లేదు. మనసు చంపుకుని బ్రతికే చేతగాని వాడిని కాను.

మనిషి ఆశించి కామ, క్రోధ, లోభ, మోహ మద మాత్సర్యాలనే అరిషడ్వర్గాలుంటాయని అంటారు. వాటిని జయించిన మానవులు ఈ భూమిపై బహుశా లేరేమో. కానీ మేము జయించామంటూ కొందరు తమను తాము వంచించుకుంటారు. అలా నేను వంచన చేసుకోలేను.

తనువు విడిచి వెళ్ళేలోపు సుఖాలన్నీ చవిచూడాలని నా కోరిక. కోరికలను అణుచుకోవడం నా అభిమతం కాదు. ఒంట్లో ఓపిక సన్నగిల్లక ముందే సుఖాలన్నీ అనుభవిస్తాను. రేపొచ్చే కష్టాలను తలచుకొని ఈనాటి సుఖాలను త్యాగం చేయను. రాబోయే పరిణామం ఎట్లా ఉన్నా లెక్కచేయను. కోరిక తీర్చుకోవడానికి కోటి బాధలొచ్చినా ఎదిరిస్తాను. ఆశలన్నీ తీరేటట్లు హాయిగా జీవిస్తాను. నా ఈ జీవితంలో ఏం జరిగినా అది ఈశ్వరేచ్ఛ అని నమ్ముతాను. అందుకే నా ఇచ్ఛ వచ్చినట్లు ఆచరించి తీరుతాను. నిన్నటి గురించి చింతలేదు. నేటి గురించి బాధలేదు. రేపటి గురించి ఊహించి దిగులుపడను. ఎల్లప్పుడూ ఆనందంగా గడపడానికి ప్రయత్నిస్తాను గానీ, నా సుఖ సౌఖ్యాలకు ఇతరులను పీడించను.

**అర్థాదులు**

| | |
|---|---|
| చెమ్మగిల్లుట | = కంటతడి పెట్టుట |
| గ్రోలుట | = తాగుట |
| ముదము | = ఆనందము |
| ఎడదమొగ్గ | = హృదయనే మొగ్గ |
| కాయము కట్టెలచేటు | = అట్టి శరీరం కాల్చడానికి కట్టెలు కూడా వ్యర్థమే |
| విమనస్కుడు | = మనసులేని వాడు |

| | |
|---|---|
| అమరత్వము | = దైవత్వం |
| తనివి | = సంతృప్తి |
| చవులు | = రుచి |
| బులుపు | = సుఖం (కోరిక) |
| నడిచేదానికి వగవను | = వర్తమానాపై బాధలేదు |
| సతతము | = ఎల్లవేళల |

## వ్యాసరూప సమాధాన ప్రశ్న

**1. మనిషి ఎలా బ్రతకాలని కాళోజి వివరించాడు?**

**జవాబు:**

పాఠ్యభాగ సారాంశం చూడిండి.

Rahul Publications

## లఘు సమాధాన ప్రశ్నలు

**1. మనసు గురించి కాళోజి ఏమన్నాడు?**

**జవాబు:**

బ్రతుకును పూర్తిగా ఆస్వాదించనిదే నా మనసుకు తృప్తిలేదు. కోరికలను సంపూర్తిగా అనుభవించనిదే మనసు అనే మొగ్గ వికసించదు. వికసించని మనసు స్పందించదు. స్పందించని మనసు సాటి మనిషి మనసు బరువు లెక్కించలేదు. మమతయున్న మనసులోన సమతా భావము కల్గును. నేను మనస్సు మానవుడను. మమత కలిగి బ్రతకడానికి ఎన్నడూ విముఖత చూపను నేను. మనసులోని బాధను అణిచిపెట్టి ఉంచను. సుఖదుఃఖాలకు అతీతుడను గాను నేను.

**2. కవి తనువు చాలించడానికి ముందు ఏమి చేయదలిచాడు?**

**జవాబు:**

కవి తనను తాను సుఖదుఃఖాలకు అతీతుడను కాను అని ప్రకటించుకున్నాడు. మానవ సహజమైన అరిషడ్వర్గాలను తాను జయించానని, జయించాలని అనుకోవడం లేదని, అట్లు ప్రకటించిన వ్యక్తి తనను తాను వంచన చేసుకుంటాడని అన్నాడు. అట్లాగే సుఖాలకు అంతు ఎక్కడుందో తాను చూడాలనుకుంటున్నాడు. చవులు దీర బ్రతుకు బ్రతికి చావదలిచినాను నేను అని నిర్ద్వంద్వంగా ప్రకటించుకున్నాడు. అంతేకాదు. ఒంటిలో ఓపిక ఉన్నప్పుడే సుఖాలన్నీ అనుభవిస్తాను. ఈ సుఖాలను అనుభవించడానికి రేపు ఎదురయ్యే పరిణామాలేమైనా పరవాచేయను, నేను, కోటి బాధలైన ఓర్చుకుంటాను కోరిక తీర్చుకొనుట కొరకు అన్నాడు.

**3. కవి తాను విషయలోలుడనని చెబుతూనే, ఈశ్వరునిపై తనకు గల విశ్వాసాన్ని ఎట్లు వెల్లడించాడు?**

**జవాబు:**

ఈశ్వరుని ఇచ్ఛలేనిదే ఏమీ జరగదు. కనుక తనకు ఏ కోరికలు కలిగినా అది ఈశ్వరేచ్ఛ అన్నాడు. ఏ కోరిక కలిగినా దానిని నిర్లజ్జగా తీర్చుకుంటాను. గడిచి పోయిన రోజు గురించి బెంగలేదు. గుడుస్తున్న రోజు గురించి బాధలేదు. రాబోయే రోజు గురించి చింతలేదు. ఎల్లవేళలా సంతోషంగా జీవించడానికి ప్రయత్నిస్తాను. తప్ప, నా సంతోషానికై పరులను పీడించను అన్నాడు. అందుకే కాళోజి మానవతా వాది అయ్యాడు.

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1. "చెమ్మగిలని కనులు బ్రతుకు**

**కమ్మదనము చాటలేవు"**

**కవి పరిచయం :** ఈ వాక్యం ప్రజాకవి కాళోజి రచించిన "నాగొడవ" గ్రంథం నుండి స్వీకరించిన" నరుడనేను నరుడనేను" అను కవిత నుండి గ్రహింపబడింది.

**సందర్భం :** మానవ జీవితంలోని మాధుర్యాన్ని, వైచిత్రిని కవి తెలుపుతున్న సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** కనులు చెమ్మగిల్లితేనే బ్రతుకు తీపి తెలుస్తుంది. అనగా మానవ జీవితంలోని సుఖదుఃఖాలు పడుగ, పేకల వంటివని, దుఃఖం తెలిసిన వ్యక్తినే సుఖంలోని కమ్మదనం (విలువ) తెలుస్తుందని చెప్పాడు. పరుల కష్టం చూచి, తన కనులు చెమ్మగిల్లితేనే, జీవితంలోని కమ్మదనం అర్థమవుతుంది. అని కవి భావాన్ని చెప్పవచ్చు.

Rahul Publications

**2. దప్పిదీర గ్రోలనిదే విప్పారదు మనసు మబ్బు**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** తృప్తి దీర కోరికలు తీర్చుకోవడం మానవ సహజమని, అపుడే అతడు సంతుష్టుడు అవుతాడని (పరిపూర్ణుడు) చెప్పే సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** దప్పిక గొన్న వ్యక్తి కేవలం గొంతు తడుపుకోడు. దప్పిక దీర (అనగా తృప్తి పొందే వరకు) నీరు తాగుతాడు. అట్లే కోరికలను ఆసాంతం తీర్చుకొనడానికి మనిషి సదా ప్రయత్నిస్తాడు. అపుడే అతని మనసు సంతృప్తి పొంది క్రొత్త ఆలోచనలతో ఉల్లాసంగా ఉంటుంది.

**3. బిడియ పడుతు జీవించిన**

**ఎడదమొగ్గ వికసించదు**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** మానసిక ఉల్లాసానికి, బిడియానికి పొంతన లేదని కవి తెలిపే సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** జీవితాన్ని అనుభవించాలని కోరుకున్న ఆ వ్యక్తి సిగ్గును, బెరుకును, బిడియాన్ని వదిలి పెట్టాలని అప్పుడే అతని మనసు వికసిస్తుందని కవి భావం.

**4. మాయ, మమత లేని కాయము కట్టెల చేటు**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** దయ, అనేది ఎదుటి వారిపై లేనివాడు భూమికి భారం అని కవి అన్న సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** దయ, జాలి, మమత, కరుణ వంటి గుణాలు ప్రతి వ్యక్తీ కలిగి ఉండాలి. సాటి మనిషిపై సానుభూతి, దయ లేనివాడు మరణిస్తే కట్టెలతో కాల్చడం కూడ దండగ అని భావం.

Rahul Publications

**5. చవులు దీర బ్రతుకు బ్రతికి చావదలిచినాను నేను**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** తాను సాధారణ మనిషిని, మానవ సహజమైన కోరికలన్నీ కూడా అనుభవించాలని కవి చెబుతున్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** పాపం పుణ్యం అనే మీమాంసలో కోరికలను తాను అణచుకోనని మానవ సహజమైన కోరికలకు తాను అతీతుడను కానని, జీవితంలోని సమస్త సుఖాలను, తనువు ముగించే ముందు తాను అనుభవించదలిచానని కవి నిక్కచ్చిగా తెలియజేశాడు.

**6. గడిచిన దేదియు తలవను, నడిచే దానికి వగవను**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** గడిచిన రోజులను పదేపదే జ్ఞాపకం చేసుకోను, రాబోయే రోజులను గురించి దిగులు పడను అని పలికే సందర్భంలోనిది.

**వ్యాఖ్య** : మనిషి జీవితం భూత, భవిష్యత్, వర్తమానాలతో ముడిపడి ఉందని, జీవితంలో ఏది జరిగినా ఈశ్వరుని ఇచ్ఛతోనే జరగుతుంది కనుక తాను గడిచిన రోజులను గురించి చింతించననియు, రాబోయే రోజులను ఊహించుకుని దిగులు పడనని కవి తెలిపాడు. ఇది ఆయనలోని స్థితప్రజ్ఞతకు తార్కాణం.

**7. సంతసముగ జీవింపగ**

**సతతము యత్నింతుగాని**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం** : అన్ని విధాలా సంతోషంగా జీవితం గడపడానికి తాను ప్రయత్నం చేస్తానని కవి పలికిన సందర్భంలోనిది.

**వ్యాఖ్య** : తాను సామాన్యమైన మనిషినని, తనకూ మానవ సహజమైన కోరికలున్నవని, వాటిని తీర్చుకుంటానని, సంతోషంగా జీవించడానికి ఎల్లవేళలా ప్రయత్నం చేస్తానని కవి భావం. అయితే తను సంతోషం ఇదే అతనిలోని మానవీయ కోణం.

Rahul Publications

## ఇంటర్నల్ అసెస్‌మెంట్

**I. ఖాళీలను పూరింపుము.**

1. కాళోజి నారాయణరావు రచించిన జీవన గీత __________ రచనకు అనువాదం.
2. కాళోజిని వరించిన అత్యున్నత పౌర పురస్కారం __________.
3. __________ అనే కవితా సంపుటి నుండి నరుడనేను, నరుడనేను అనే పాఠ్య భాగం స్వీకరించబడింది.
4. __________ లేని కాయము కట్టెల చేటు
5. కాళోజి సూచించిన, మానవుని చుట్టిముట్టి ఉండే శత్రువులు __________.

**సమాధానాలు**

1. ఖలీల్ జిబ్రాన్
2. పద్మవిభూషణ్
3. నాగొడవ
4. మాయ, మమత
5. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములు

Rahul Publications

**II. బహుళైచ్ఛిక ప్రశ్నలు**

1. కాళోజి రచించిన 'నాగొడవ' కవితా సంపుటికి భూమిక ఏది? ( ఈ )

   అ) కవి జీవితంలోని విషాద ఘటనలు

   ఆ) కవి రాజకీయ జీవితం

   ఇ) సమాజంలోని కుల ఘర్షణలు

   ఈ) సామాజిక, రాజకీయ అవ్యవస్థలను సరిచేసే ప్రయత్నం

2. ఆరుగురు శత్రువులును జయించడానికి కాళోజి ఏమి చేశారు? ( ఇ )

   అ) దారధర్మాలు చేశారు

   ఆ) వామపక్ష సిద్ధాంతం బోధించారు

   ఇ) వాటిని జయించాననడం ఆత్మవంచన అన్నారు.

   ఈ) వాటిని జయించడానికి హింసను ప్రేరేపించారు.

3. 'ఏవగింపు కలగనిదే

చావలేను తృప్తితోడ' అని కాళోజి అన్న ఏవగింపు ఏమిటి? ( ఈ)

అ) ప్రజలపై ఏవగింపు

ఆ) ప్రకృతిపై ఏవగింపు

ఇ) దేవునిపై ఏవగింపు

ఈ) కోర్కెలపై ఏవగింపు

## III. లఘు సమాధానం గల ప్రశ్నలు

**1. 'నరుడనేను నరుడనేను'లో కాళోజి సూచించిన విషయాలేమిటి?**

**జ:** నాలాగే ఇతరులు, ఇతరులలాగే నేను అన్న అవగాహన అవసరం సంతోషంగా జీవించటం కోసం అనేక పాట్లు పడి, తన సుఖం కోసం ఇతరులను పీడించే మనస్తత్వాన్ని విడిచిపెట్టడమే నరత్వం, నారాయణత్వం అనేది కాళోజి జీవన సారాంశం.

**2. కాళోజిని 'ప్రజాకవి' అనడానికి రెండు కారణలేమిటి?**

**జ:** కాళోజి ఆర్యసమాజ కార్యకర్తగా, హేతువాదిగా, కారుణ్యమూర్తిగా, ప్రజాస్వామ్య వాదిగా, అన్యాయాలను ఎదిరించే క్రియాశీల వాదిగా సామాజిక చైతన్యం కోసం నిరంతరం కృషి చేశారు.

రాజ్యాంగ నైతికతకు లోబడి వ్యవస్థలు, పౌరులు నడవాలన్నది ఆయన ఆకాంక్ష.

**3. 'చావురాక మున్నెపిరికిచావు చావలేను' అని కాళోజి ఎందుకున్నాడు?**

**జ:** రాబోయే ఆపదలను, అనర్థాలను గురించి భయపడి పిరికి బ్రతుకు బ్రతుకను. జీవితంలోని సుఖాలను అనుభవిస్తాను. అందుకై ఎట్టి కష్టాన్నైనా ఎదురిస్తాను. అంతేకాని భయంతో, బిడియంతో పిరికి బ్రతుకు బ్రతుకలేను అని కాళోజి అన్నాడు.

Rahul Publications

# 2. ఆర్తగీతం

-దేవరకొండ బాలగంగాధర తిలక్

## కవిపరిచయం

ఆధునిక వచన కవిత్వంలో బాలగంగాధర తిలక్ ప్రసిద్ధుడు. ఈయన పశిమగోదావరి జిల్లా తణుకు దగ్గర మండపాక గ్రామంలో 1921లో జన్మించాడు. ఈతని తండ్రి సాహిత్య ప్రియుడు కనుక స్వతహాగానే తిలక్‌కు సాహిత్యాభిలాష, ఆధునిక భావాలు అబ్బినాయి. అతి పిన్నా వయస్సులోనే కవిత్వం, వచనం వ్రాయనారంభించాడు. చదువు అసంపూర్తిగా వదలి, పుస్తక రచనలో నిమగ్నమయ్యాడు. అనారోగ్యం కారణంగా అతి పిన్న వయస్సులోనే అనగా తన 43వ ఏట తనువు చాలించాడు.

తిలక్ అభ్యుదయవాది. ఆదర్శ భావాలు కలవాడు. శ్రీశ్రీరచనలకు ప్రభావితుడైన అభ్యుదయ కవులతో తిలక్, అంజతాలు చెప్పదగినవారు. వచన కవితా సాహిత్యంలో తిలక్‌కు ఒక ప్రత్యేక స్థానముంది. ఇతని కవిత్వంలో అనుభూతి వాదం తొంగి చూస్తుంది. సమసమాజాన్ని కాంక్షించే మానవతావాదం ప్రతిబింబిస్తుంది.

తిలక్ ప్రభాతము – సంధ్య, అమృతం కురిసిన రాత్రి, గోరువంకలు అనే కవితా సంపుటాలు, సుశీల పెళ్ళి, సుంప్తశీల, సాలె పురుగు వంటి నాటకాలు, సుచిత్ర పరిణయం అనే నాటిక, కథలు, రాశాడు తిలక్ వ్యాసాలు అముద్రితంగా ఉన్నాయి.

"అమృతం కురిసిన రాత్రి" కవితా సంపుటికి

ఆంధ్రప్రదేశ్, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలు అభించాయి.

తిలక్ వెల్లడించిన అభ్యుదయ భావావేశానికి ప్రతీక అయిన "ఆర్తగీతం" అమృతం కురిసిన రాత్రి సంపుటి నుండి గ్రహించబడింది.

Rahul Publications

## పాఠ్యభాగ ఉద్దేశం

తిలక్ కవితల్లో "ఆర్తగీతం" ఒకటి. దుఃఖం, వేదన నిండిన లోకాన్ని చూసి చలించిన కవి గుండె లోతుల్లోంచి పెల్లుబికిన ఆర్ధమైన గీతమే ఈ "ఆర్తగీతం". మానవ జీవితంలో దుర్భర వేదనలను కవి కరుణరసాత్మకంగా వర్ణించాడు. వర్తమాన వ్యవస్థలోని దైన్యమైన పరిస్థితులను వాస్తవికంగా చిత్రించాడు. మనిషికి చేరువలసిన మౌలిక జీవన ఆనందాలను ఆకాంక్షిస్తున్నాడు కవి. అతని ఆవేదనలోని అంకితభావాన్ని సహానుభూతితో అర్థం చేసుకుంటే ఆర్తగీతంలోని అంతరార్థం అవగతమౌతుంది. కవితలోని ఉద్వేగం, పరితలను తనలో లీనం చేసుకుంటుంది. వ్యావహారిక, గ్రాంధిక భాషా శైలల సమ్మిశ్రమం. ఈ గీతం "కవిత్వం ఒక ఆల్కెమీ, దాని రహస్యం కవికే తెలుసు" అన్న తిలక్ వాక్యం ఈ కవితలో ప్రతిపదంలోనూ ప్రతిబింబిస్తుంది.

## పాఠ్యభాగ సారాంశము

సమకాలీన సమాజ స్థితిగతులను చూచి చలించిపోయి, హృదయం ద్రవింపగా "తాను ప్రాచీన కవులవలె స్వదేశీ వైభవాన్ని శృంగార వర్ణనలను కాక, సాటి మనిషి యదార్థ వేదనను గూర్చి మాత్రమే వ్రాస్తానని" ఖచ్చితంగా అమలు పరిచాడు కవి.

ఒక నేస్తంతో సంభాషించే విధంగా గీతం సాగుతుంది. "నేను నాదేశాన్ని కీర్తింపలేదు. నేడు నా హృదయం ఎండిన చెట్టు కొమ్మలా ఉంది. ఈ స్థితిలో నేనునా కవిత్వానికి సింగారం చేయలేను. మనోహరమైన వర్ణనలతో, శృంగార భావం కలిగే విధంగా కవిత్వం చెప్పలేను. గత చరిత్రల కీర్తనలను గానం చేయలేను. వీరుల గాధలను వినిపించలేను.

సమాజంలోని సాటి మానవుల దీన స్థితికి కరిగిన కన్నీటి వంటి వాడను. దుస్థితికి సిగ్గుపడి, రెండుగా చీలిన వెదురు బొంగువంటి వాడిని. వారి దుఃఖాగ్నిలో కాలి బూడిదలా మారిన వాడిని. పైనున్న దైవానికి క్రిందనున్న మానవుడికీ జవాబు దారిని నేను.

విధి ఎందుకు కక్షబూని కత్తులు దుస్తున్నది? ఎందుకు సామాన్యుల జీవితాలతో కరాళ నృత్యం చేస్తున్నది.

ఆకలి బాధ తట్టుకోలేక మర్రి చెట్టు కింద మరణించిన ముదుసలిని నేను చూశాను. ఎడతెగని వర్షంలో వంతెన కింద ప్రసవించిన నిండు చూలాలిని, మూర్ఛిల్లిన స్థితిలో నేను చూశాను. తల్లిదండ్రులు లేని పసివాడు ఆకలితో ఏడ్చిఏడ్చి, మురికి కాలవ పక్కన పడుకుని ఉండగా నేను చూశాను. పిల్లలకు గంజి కాచిపోసి, తానేమి తినకుండా, ఆఫీసుకు వచ్చిన ముసలివాడైన ప్యూను వీరన్నని కన్నీరు కారుస్తుండగా నేను చూశాను. క్షయ వ్యాధి సోకిన తన భార్య బ్రతకదని తెలిసి గాలికి చిగురుటాకులా కంపించిన గుమాస్తాను నేను చూశాను. దైన్యాన్నీ హైన్యాన్ని మూర్తీభవించిన శోకానికి ప్రతీక వంటి శవాకారం వంటి వికార మనుష్యులను నేను చూశాను.

ఈ నిర్భాగ్యులకు ఈ గతేమిటి? వీరు ఏ నాగరికతకు ప్రతినిధులు? ఏ విజ్ఞానానికి ఫలశృతులు బుద్ధదేవుని భూమిలో గర్వకారణమైన గుర్తులా? నేస్తమా! ఈ రాత్రి నేను దేశకీర్తిని గానం చేస్తూ గడపలేను. మానవత్వం లేని లోకాన్ని స్తుతింపలేను. మనిషిగా సిగ్గుతో తలవంచుకుంటున్నాను. ఈ నాగరిక అరణ్యంలో జీవించలేను.

ఓ నేస్తమా! ఒక నిరుపేద ఉన్నంత కాలం, ఆకలి మంటలు చల్లారనంతవరకు, పాలెండిన తల్లి వద్ద ఆకలితో ఏడ్చే పసిపాప ఉన్నంతవరకు, ఒక తల్లి కంట కన్నీరు కారనంతవరకు, ఒక దెబ్బతిన్న హృదయం దుఃఖిస్తున్నంత వరకు నా హృదయానికి శాంతి లేదు. నిస్సిగ్గుగా నా మోహాన్ని చూపించలేను. నా గుండె గూడ చెదిరింది. నా కళ్ళు జలపాతాలవుతున్నాయి. నా కలలు పేకమేడలవుతున్నాయి.

నా వ్యధ ఏ ధనికులకు తెలుస్తుంది? ఏ రాజకీయనాయకులను కదిలించగలదు? ఏ విలాసవంతులను కదిలిస్తుంది? ఈ దీనుల బాధలను ఏ దేవుడితో మొర పెట్టుకోను?" అని భావావేశంతో కవి వాపోయాడు.

**అర్థాదులు**

విపంచి = వీణ

విషాద స్మృతి = దుఃఖంతో కూడిన జ్ఞాపకం

దివారుంధతి = గుడ్లగూబ కూత

| | |
|---|---|
| యెడద | = హృదయం |
| ఉదాత్త | = అందమైన, ఉన్నతమైన |
| సురభిళాత్త | = మంచి సువాసన పొందిన |
| శయ్యా సజ్జితము | = అలంకరింపబడిన పడక |
| రసప్లావితము | = రసములో ఓలలాడేది |
| సుందర వధూ | = అందమైన స్త్రీలు |
| కదూష్ణ | = నులివెచ్చని |
| పరీరంభములు | = కౌగిలింతలను |
| రసింపను | = అనుభవించను (ఆనందించను) |
| యశః కలాపము | = కీర్తి గురించిన సంభాషణ |
| అంతరాంతర | = లోలోపల |
| రసాతలము | = పాతాళము |
| జాగృతి | = మేలుకొలుపు |
| హేతివాదరల | = కత్తిపదునులు |
| రుధిరము | = నెత్తురు |
| నీరంధ్ర వర్షాన | = ఎడతెగని జడివానలో |
| నిరాహారుడు | = ఆకలి గొన్నవాడు |
| రుద్ధబాష్పకలిత | = గూడు కట్టిన కన్నీటి |
| నయనుడై | = కన్నులు గలవాడై |
| ప్రచండ వాతూల | = తీవ్రమైన గాలికి |
| నీపశాఖ | = కడిమి చెట్టు కొమ్మ |
| క్షుభిత అశ్రుకల్లోల నీరధుల్ని | = కలత చెందిన కన్నీటి కెరటాల సముద్రాల |
| గచ్ఛత్ | = నడుస్తున్న |
| విజ్ఞాన్న ప్రకర్ష | = ఏ విజ్ఞాన అభివృద్ధి |
| మలన అశ్రుబిందువు | = కారిన కన్నీటి చుక్క |
| కనలినంత వరకు | = మండేవరకు, తపించే వరకు |
| శుష్కస్తన్య సన్నిధిని | = పాలెండిన తల్లి వద్ద |

Rahul Publications

| | |
|---|---|
| క్షుధార్తి | = ఆకలి బాధ |
| నీరవ | = క్షీణించిన స్వరం గల |
| ఆక్రోశరవమ్ము | = శోకపు ధ్వని |
| ఆర్తి | = మనోవ్యధ |
| సౌధాంతరాలు | = మేడలోపలి భాగాలు |
| విచలింపజేయు | = కదల్చు |

## వ్యాసరూప సమాధాన ప్రశ్న

**1. "ఆర్తగీతం"లో తిలక్ "ఏభగవంతునికి నివేదించుకొనగలను" అని చెప్పిన ఆర్తగీతి ఎట్టిది?**

**జవాబు:**

పాఠ్యభాగ సారాంశం చూడండి.

## లఘు సమాధాన ప్రశ్నలు

**1. "నాదేశాన్ని గూర్చి పాడలేను.**

**ఈ విపంచికకు శ్రుతి కలపలేను" – కవి తిలక్ దేశభక్తి ప్రశ్నార్థకమా?**

**జవాబు:**

ఈ సమాజంలోని వేదనను, వ్యథలనూ, ఆకలిని, శోషణను చూసి చలించిన కవి పలికిన పలుకులివి. కవి దేశభక్తి అకుంఠితమే. కాని దేశభక్తి గీతాలు పాడుకుంటూ, కవితాగానం చేస్తూ కాలం వెళ్ళబుచ్చలేను. నా హృదయం మోడైపోయింది. నా కవితకు సింగారం చేయలేను. రసస్ఫోరకంగా వ్రాయలేను. చిత్ర, శిల్ప కవితా కళలందు నాకు వాంఛలేదు. సుందర నారీమణుల సాంగత్యానికి ఉవ్విళ్ళూరను. గతించిన చరిత్రను వేనోళ్ళు నుతించే వాంఛలేదు. కన్నీటి గీతికను నేను. దగ్ధమైన బూడిదను నేను. పైనున్న దైవానికి, కిందనున్న మానవులకు సంజాయిషీ చెప్పవలసిన తరుణమిది. కాని జరుగుతున్న దృశ్యాలను చూచి నాతల పాతాళంలోనికి వంగిపోయింది. కనుక నేను కవితాగానం చేయలేను. అని కవి ఆర్తితో పలుకుతున్నాడు.

**2. ఇది ఏ నాగరికతకు ఫలశ్రుతి అనికవి దేనిని, ఎందుకు ప్రశ్నించాడు?**

**జవాబు:**

దారుణ దృశ్యాలను, వేదనాభరిత జీవితాలను చూసిన కవి ఆర్తితో తనను తాను ప్రశ్నించుకుంటున్నాడు. ఆయన చూసిన దారుణాలు ఇలా ఉన్నాయి.

1. ఆకలితో అలమంటించి, మర్రిచెట్టు కింద మరణించిన ముసలి వ్యక్తి.
2. ఎడతెరిపి లేకుండా కురిసే వర్షంలో పురిటి నొప్పులు పడి వంతెన కింద ప్రసవించి, మూర్ఛిల్లిన స్త్రీ.
3. తల్లిలేక, తండ్రిలేక, తినడానికి మెతుకు లేక, ఆకలితో ఏడ్చి, ఏడ్చి మురికి కాలువ ప్రక్కన నిద్రించిన మూడేళ్ళ పసివాడు.
4. పిల్లలకు గంజిపోసి, తాను ఆకలితో ఆఫీసుకు వచ్చి కన్నీళ్ళు పర్యంతమైన ముసలి బంట్రోతు వీరన్న
5. క్షయ వ్యాధిన బడిన తన భార్య ఇక బ్రతకదని డాక్టరు చెప్పినవుడు తుఫాను గాలికి గజగజ లాడిన చెట్టుకొమ్మ వంటి గుమాస్తా. ఆయనకు 6 మంది సంతానం.
6. మూర్తీ భవించిన దైన్యానికి, హైన్యానికి ప్రతీకల వంటి శవాకార వికార దేహాలను చూసినపుడు నాకు కల్గిన సందేహం, ఎవరు వీరంతా? ఏ నాగరికత సృష్టించిన సమూహాలు? ఏ విజ్ఞాన ప్రగతికి ప్రతీకలు? బుద్ధదేవుని భూమిలో ఉదయించిన గర్వసూచికలా వీరంతా?"

అని వ్యధాభరిత హృదయంతో కవి తనను తాను ప్రశ్నించుకుంటున్నాడు.

**3. "ఈ ఆర్తిని ఏ భగవంతునికి నివేదించుకొనను" అని కవి ఎలా వాపోయాడు?**

**జవాబు:**

తన చుట్టూ పరచుకొన్న దైన్యాన్ని, హీనమైన పరిస్థితులను, శవసదృశ మానవాకారాలను చూసి విచలితుడైన కవి ఆర్తితో ఎలుగెత్తి ఇలా చాటుతున్నాడు.

Rahul Publications

మానవత లేని ఈ లోకాన్ని కీర్తింపలేను ముఖానికి తృప్తి అనే ముసుగు తొడుక్కోలేను. ఈ నాగరిక సమాజపు అరణ్యంలో వసింపలేను. అసలు మానవుడిలా తలెత్తుకు తిరగలేను. నిరుపేద ఉన్నంతవరకు, అతని కంట కన్నీరు ఇంకనంత వరకు, ఆకలి పేగుల ఆర్తనాదాలు ఆగనంత వరకు, తల్లి పాలకై గుక్కపట్టి ఏడ్చే పసిపాప ఏడుపు ఆగనంత వరకు, ఒక తల్లి శోకం ఆగనంత వరకు, నాకు శాంతి లేదు. నాకు ఆత్మగౌరవం నశించింది. నిర్లజ్జగా నా ముఖాన్ని చూపలేను.

నా గుండె గూడు చెదిరింది నా కళ్ళు జలపాతాలు అయ్యాయి. నా కలలు కల్లలు అయ్యాయి.

నా వ్యథ ఏ భవంతుల గోడులను తాకుతుంది? ఏ రాజకీయ వేత్తలను కదిలిస్తుంది? నా మొర ఏ భగవంతునికి నివేదించుకోను? నా వ్యథను ఎవరు చల్లారుస్తారు? అని శోకతప్త హృదయంతో కవి పరితపించాడు.

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1. ఈ విపంచకకు శృతి కలపలేను**

**కవి పరిచయం :** ఈ వాక్యం దేవరకొండ బాలగంగాధర్ తిలర్ వ్రాసిన "అమృతం కురిసిన రాత్రి" అను కవితా సంపుటి నుండి స్వీకరించబడిన "ఆర్తగీతం" అను వచన గేయంలోనిది.

**సందర్భం :** కవి తిలక్ సమాంలోని అసమానతలు, సామాన్యులు దైన్యం పేదల దౌర్భాగ్య స్థితి చూసి విచలితుడై తన నేస్తంతో పలికిన మాటలివి.

**వ్యాఖ్య :** పూర్వపు కవులవలె దేశభక్తి గీతాలను వ్రాయలేను. వీరుల గాథలను పాడలేను. శృంగార కావ్యాలు వల్లె వేయలేను. నామనసు తీవ్ర సంక్షోభానికి గురి అయింది. నాకు దుఃఖస్మృతి మాత్రమే మిగిలింది. కవి కోయిలలు గానం చేసే వీణాగానంతో శ్రుతి కలపలేను. "అని వ్యాకుల భరిత హృదయంతో పలికినాడు.

**2. ఉదాత్త సురభిళాత్త శయ్యా సజ్జితము వలదు**

**రసప్లావితము వలదు**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** దీనుల బాధాతప్త జీవితాలను పరిశీలించిన తిలక్ ఆర్తితో స్పందించాడు. ఆధునిక కవిత్వంలో పూర్వకవిత్వం వలె శయ్యాసౌభాగ్యం అవసరం లేదని, రసానుభవం అవసరం లేదని చెప్పిన సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** వర్తమాన స్థితిగతులను చూసి, మానవతావాది అయిన కవి హృదయం స్పందించి ద్రవించిపోయింది. సాటి మనిషి దుర్భర పరిస్థితుల్లో ఉండగా, సమాజం ఆనందంగా ఉందని, దేశ సౌభాగ్యంతో తులతూగుతున్నదని ఎట్లా ఊహించను? అని కవి బాధపడతాడు. తన కవిత్వంలో పూల పరిమళాలు, శయ్యాసౌరభాలు, రసస్ఫోరకాలు ఉండవని, సగటు మనిషి అనుభవించే దుర్భరదైన్యం మాత్రమే ఉంటుందని భావం.

**3. "సుందర వధూ కదూష్ణ పరీరంభముల రసింపను"**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** సమాజంలోని వేదన, వ్యథా భరిత జీవితాలను చూసిన కవి తీవ్ర మనోవేదనకు గురవుతాడు. తన కవిత్వంలో పూర్వపు కవుల వలె శృంగార భావాలు, శయ్యా సజ్జిత వర్ణనలు, సుందరస్త్రీల పరిష్వంగ సౌఖ్యాలను గూర్చిన వివరణ లభించదని తెలిపిన సందర్భం లోనిది.

వ్యాఖ్య : తన హృదయం దీనుల బాధలు చూసి మోడు వారిందని, అందుచే తన కవిత్వంలో చిత్ర, శిల్ప, కవిత్వపు వర్ణనలను చేయబోనని అందమైన స్త్రీల కౌగిలింతలను వర్ణించే శృంగార రసం తనకు అక్కర లేదని వివరించాడు.

**4. విధియిన్ని కత్తులను దూసిన దేమి?**

**జాగృతి హేతి వాదరల రుధిరమేమి?**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** సమాజంలో పరుచుకున్న దైన్యం, సామాన్య మానవుడి దౌర్భాగ్యం చూసి చలించిన కవి పలికిన పలుకులివి.

**వ్యాఖ్య :** అనేకానేక బాధామయ సన్నివేశాలను, మానవ దైన్యాన్ని కళ్ళారా చూసిన కవి తనను తాను ప్రశ్నించుకుంటున్నాడు. విధి ఎందుకింత నిర్దయురాలై ప్రవర్తిస్తున్నది? జాగృతమైన కత్తి అంచులపై ఈ రక్తమెందుకు ఓడుతున్నది?

ఈ దైన్యస్థితికి విధియే కారణమా? అంటూ విధిని నిలదీశాడు.

**5. ఇది ఏ నాగరకికతకు ఫలశ్రుతి?**

**ఏ విజ్ఞాన ప్రకర్షకు ప్రకృతి**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** సమాజంలోని దుర్భర దృశ్యాలను కళ్ళారా చూసిన కవి, విచలితుడై ఎలుగెత్తి ప్రశ్నిస్తున్న సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** కవి తాను చూసిన దృశ్యాలను ఈ విధంగా గుర్తు చేసుకుంటున్నాడు ఆకలితో మర్రిచెట్టు కింద ప్రాణం విడిచిన ముసలివాడు.

ఎడతెగని వర్షంలో వంతెన కింద ప్రసవించి మూర్ఛిల్లిన స్త్రీ, తల్లిదండ్రులను కోల్పోయి, ఆకలికి అలమటించే మూడేళ్ళ పనివాడు, పిల్లలకు గంజిపోసి, తను నిరాహారంగా ఆఫీసుకు వెళ్ళిన బంట్రోతు వీరంతా ఎవరు? విధి చేత వంచింపబడ్డ కీలు బొమ్మలా?

వీరంతా ఏ నాగరికతకు చిహ్నాలు? ఏ విజ్ఞాన ప్రగతికి ఆనవాళ్ళు? అని అత్యంత బాధాతప్త హృదయంతో తన్నుతాను ప్రశ్నించుకుంటున్నాడు కవి.

**6. నాకు శాంతి కలగదిక నేస్తం, నేను నిగర్విసైనాను**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** సమాజంలోని హైన్యాన్ని దైన్యాన్ని అతి దగ్గరగా చూసిన కవి. తీవ్ర వేదనకు గురై పలికిన సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** మానవత లేని ఈ లోకాన్ని తాను స్తుతింపలేనని, ఈ నాగరికతారణ్యంలో వసింపలేనని కవి ఎలుగెత్తి చాటుతున్నాడు. సమాజంలో నిరుపేదలున్నంతవరకు, ఆకలి పేగుల ఆర్తనాదాలు ఆగేంతవరకు, తల్లిపాలకు నోచని పసిపాప ఏడుస్తున్నంత కాలం తనకు మనశ్శాంతి లభించదని, తన ఆత్మాభిమానం ఛిన్నాభిన్నమైందని, నిస్సిగ్గుగా తాను తలెత్తుకుని తిరగలేనని కవి తన నేస్తానికి చెబుతున్నాడు.

**7. ఈ ఆర్తి ఏ సాధాంతరాలకు పయనించగలదు?**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** సమాజంలోని దైన్యాన్ని, చూసిన కవి తీవ్ర వ్యాకులతతో అడిగిన ప్రశ్న ఇది.

**వ్యాఖ్య :** నిరుపేదల ఆకలి కేకలు, పసిపాపల రోదనలు, నిరాశ్రయ స్త్రీల దుఃఖం, ఇత్యాది నివారించేందుకు తాను ఎవ్వరిని ప్రాధేయపడను. తన ఆర్తి ఏ భవనపు గోడలను స్పృశిస్తుంది? ఏ రాజకీయ నేతలను కదలిస్తుంది? తానే భగవంతుని సన్నిధిని మోకరిల్లాలి? అని బాధతప్త హృదయంతో కవి ప్రార్థిస్తున్నాడు.

Rahul Publications

## ఇంటర్నల్ అసెస్‌మెంట్

**I. ఖాళీలను పూరింపుము.**

1. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన __________ కవితా సంపుటి రచయిత దేవరకొండ బాలగంగాధర తిలక్

2. తిలక్ రచించిన సాంఘిక నాటకం __________.

3. తిలక్ అవలంభించిన కవితా శిల్పం __________ అని పిలవబడుతుంది.

4. 'ఆర్తగీతం' లోని ప్రధాన రసం __________.

5. 'కవిత్వం' __________ దాని రహస్యం కవికే తెలుసు అని తిలక్ అన్నాడు.

**సమాధానాలు**

1. అమృతం కురిసిన రాత్రి
2. సుచిత్ర పరిణయం
3. అనుభూతి వాదం
4. కరుణరసం
5. ఒక ఆల్కెమీ

Rahul Publications

**II. బహుళైచ్ఛిక ప్రశ్నలు**

1. ఆర్తగీతంలోని అంతరార్థం ఏమిటి? ( ఆ )

   అ) మనిషి హీన స్థితిపై ఏవగింపు ఆ) ఆవేదనలో దాగిన నివేదన

   ఇ) వ్యవస్థ దుస్థితి ఈ) ఏదీకాదు

2. ఏ విజ్ఞాన ప్రకర్షకు ప్రకృతి? అని తిలక్ దేని గురించి ఎందుకున్నాడు? ( ఇ )

   అ) ఉన్నత సౌధాలను చూసి

   ఆ) బీడు వారిన పంటలను చూసి

   ఇ) దైన్యం గూడు కట్టిన బ్రతుకులను చూసి

   ఈ) ప్రభుత్వ నిష్క్రియాపర్వతం

3. 'ప్రభాతము – సంధ్య' రచయిత ఎవరు? ( ఆ )

అ) కాళీజి ఆ) తిలక్

ఇ) దాశరధి ఈ) సినారె

4. తిలక్ తన అక్షరాలను, కవితలను ఏమని వర్ణించాడు? ( ఈ )

అ) ఆకసంలోని మబ్బుతునకలు ఆ) తేనెలో ముంచిన రొట్టెతునకలు

ఇ) కొలిమిలో కాల్చిన బంగారు కడ్డీలు ఈ) కన్నీట తడిసిన దయాపారావతాలు

5. 'ఆంధ్రప్రదేశ్, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలు లభించిన తిలక్ రచన? ( ఇ )

అ) ప్రభాతం – సంధ్య ఆ) గోరువంకలు

ఇ) అమృతం కురిసిన రాత్రి ఈ) అన్ని

Rahul Publications

## III. లఘు సమాధానం గల ప్రశ్నలు

**1. తిలక్ తన కవితా లక్షణాలను, లక్ష్యాలను ఎట్లా ప్రకటించాడు?**

**జ:** తిలక్ తన అక్షరాలు 'కన్నీటి జడలలో తడిసే దయాపారావతాలు'; ప్రజాశక్తులు వహించే విజయ ఐరావతాలుగా, 'వెన్నెల్లో ఆడుకునే అందమైన ఆడపిల్లలుగా" వర్ణించాడు.

**2. 'కవిత్వం ఒక ఆల్కెమీ, దాని రహస్యం కవికే తెలుసు' అని తిలక్ ఎందుకన్నాడు?**

**జ.** కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్న తన కవితా సంపుటి "అమృతం కురిసిన రాత్రి"లో తిలక్ వ్యవహారికం, గ్రాంథికం కలిసిన మిశ్రమ భాషాశైలిలో ఆర్తగీతం రాశాడు. ఈ మిశ్రమాన్నే" ఆల్కెమీ" అన్నాడు.

# 3. దేవరకొండ దుర్గం

**డా॥ ముకురాల రామారెడ్డి**

## కవిపరిచయం

'దేవర కొండ దుర్గం' గేయ రచయిత డా॥ ముకురాల రామారెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా, కల్వకుర్తి సమీపంలోని ముకురాల గ్రామంలో 1929లో జన్మించారు. "తెలుగులో ప్రాచీన కవుల సృజనాత్మక ప్రతిభ" అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేటు పట్టా పొందారు.

హైదరాబాద్ సంస్థాన ప్రజాపోరాటంలో రామారెడ్డి కార్యకర్తగా పాల్గొన్నారు. 1947-49 మధ్య మహబూబ్‌నగర్ జిల్లాలో వయోజన విద్య మరియు గ్రంథాలయోద్యమంలో విశేషకృషి చేశారు. హైదరాబాద్ లోని తెలుగు అకాడమీలో ఉపసంచాలకునిగా బాధ్యతలు నిర్వహిస్తూనే తెలుగును అధికార భాషగా, మధ్యమ భాషగా మలచడంలో రెండు దశాబ్దాలకు పైగా విశేష కృషి చేశారు. ఎన్నో ఉత్తమ గ్రంథాల రూపకల్పనలో ప్రముఖ పాత్ర వహించారు. తెలుగు సాహిత్య పదకోశం. న్యాయపరిపాలనా సంబంధ పారిభాషిక పదకోశం మొదలైన వాటిలో కొన్ని. కవిగా గేయకర్తగా, విమర్శకునిగా, పరిశోధకునిగా కీర్తి గడించారు. తెలుగు, సంసృతం ఉర్దూ, ఇంగ్లీషు, హిందీ భాషల్లో పాండిత్యం గలవారు.

Rahul Publications

డా. రామారెడ్డి ఎన్నో సాహిత్య పరిశోధనలకు పర్యవేక్షకునిగా పనిచేశారు ఆకాశవాణిలో ఎన్నో ప్రసంగాలు. కవి సమ్మేళనాలలో పాల్గొన్నారు. దేవరకొండ దుర్గం, మేఘదూతం, నవ్వేకత్తులు, హృదయశైలి అనే కవితా సంకలనాలను ముద్రించారు. 'దుందుభి' అనే సాహిత్య పత్రికకు సంపాదకునిగా పనిచేశారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు, తెలంగాణ రచయితల సంఘం పక్షాన పలు సాహిత్య కార్యక్రమాల్లో ప్రముఖ పాత్ర పోషించారు. 2003 ఫిబ్రవరి 24 నాడు తుది శ్వాస విడిచారు.

## పాఠ్యభాగ ఉద్దేశం

దేవరకొండ దుర్గం (కోట) నల్గొండ జిల్లాలోని దేవరకొండ గ్రామంలో ఉన్నది. ఇది రెండు శతాబ్దాల కాలం (క్రీ.శ. 13, 14) వెలమ ప్రభువుల పాలనలో ఉండేది. ఇది సమున్నతమైన రాతి నిర్మాణం, చుట్టూ పదిమైళ్ళ దూరం వరకు కనిపించేది.

ఈ కోట నేలిన ప్రభువులే నాయక రాజులు. కాకతీయుల అనంతరం మొదటి సింగమ నాయకుడు 'రాచకొండ' రాజ్యాన్ని స్థాపించాడు. ఇతని వారసులైన అనపోతానాయకుడు, మాధవ నాయకుడు రాచకొండ, దేవరకొండ దుర్గాలను తీర్చిదిద్దారు. వీరు గోలకొండ, కొండవీడు, విజయ నగర రాజ్యాలను తమ నిరంతర దాడులతో ముప్పుతిప్పలు పెట్టారు.

తరువాతి కాలపు నాయక రాజులలో పెద వేదగిరి పేరెన్నికగన్నాడు. ఇతని వారసులలో లింగమ నాయుకుడు ముఖ్యుడు. ఇతడు కళింగ గజపతులకు సామంత రాజయ్యాడు. వీరి అనంతరం భీమా రాయుడు, పర్వతరాయుడు మొదలైనవారు 16వ శతాబ్దం ఉత్తరార్థ భాగం వరకు పరిపాలించారు. అనంతర కాలంలో వీరు గోలకొండ రాజ్యం ఆధీనంలో రాజ్యమేలారు. విజయనగర ప్రభువైన శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజాలలో ఒకరైన నంది తిమ్మన రచించిన 'పారిజాతాపహరణము' కావ్యంలో రాయలవారికి ఈ దేవర కొండ దుర్గంపై ఆసక్తి ఉన్నట్లు ప్రసక్తి ఉన్నది.

డా.॥ ముకురాల రామారెడ్డి గారి 'దేవరకొండ దుర్గం' కవిత ద్వారా దేవర కొండ దుర్గపు పూర్వ వైభవం, వెలమరాజుల శౌర్యప్రతాపాలు ఇత్యాది చారిత్రక విశేషాలు తెలుస్తాయి.

**అర్థాలు**

| | |
|---|---|
| కంఠహారం | = నెక్లెసు, మెడలో ధరించే నగ |
| గట్టున | = కొండపై |
| ఎంత నెట్టున | = ఎంత పెద్ద స్థలంలో |
| మొనగాడు | = వీరుడు |
| మూడు గుట్టల మూట | = మూడు రాతి గుట్టలు కలిసే చోట |
| కొట్టకొన | = చిట్టచివరి |
| గ్రీష్మములు | = వేసవి కాలములు |
| తెలుగుబంట్లు | = తెలుగు సిపాయిలు |
| కటారి | = బాకు |
| చిలుము బాయగ | = త్రుప్పు వదిలేటట్లు |
| తరిమాడి | = తరిమి తరిమి కొట్టి |
| పగరన్ | = శత్రువులను |
| పులుబీడు | = గడ్డిబీడు |
| వాసిమాసినది | = కీర్తికోల్పోయింది |
| వీరకళింగపతి | = కళింగ ప్రభువైన గజపతిని |
| గద్దె కవిలించి | = గద్దెదింపి (ఓడించి) |

Rahul Publications

| | |
|---|---|
| ప్రోలికిన్ కదులచోన్ | = తనపురము (విజయ నగరం) నకు పోవుచు |
| కదిసి | = పోరాడి |
| ఈ గిరి దుర్గ గండమున | = ఈ దేవరకొండ కోట యొక్క హాని వలన |
| నిశాత కరఖడ్గము | = వాడి అయిన కరవాలము |
| అదిఖంగు మనిన | = దాని చప్పుడు ఇందలి గదులపై ప్రతిధ్వనించగా |
| మొదలనట | = మసలినాడు, సంచరించాడు |
| వెలమ పులిగండ | = పులిపిల్ల వంటి వెలమ వీరుడు |
| పన్నెండేడ్ల ముట్టడి | = పన్నెండు సంవత్సరాల పాటు కోటపై దాడి |
| యెదవిరిచి | = ఛాతి పొంగించి |
| తొడచప్పరించి | = తొడగొట్టి సవాలు చేసి |
| దండుమలుపుకొని పార | = తన సైన్యాన్ని వెనక్కి మరలించి పారిపోగా |
| ఈ వీట ఆవెలమలకు ఆట | = అదివెలమ వీరుల వీరత్వం |
| అల | = అక్కడ |
| రాచకొండ | = రాచకొండలో |
| వలరాచవాని | = మన్మథుని యొక్క |
| తరిరాకు | = చిగురాకు వంటి |
| మొలబాకు | = మొలలోని ఖడ్గము వంటి |
| నాజూకు | = నాజూకుతనం కల్గియుండేది |
| కవిరాజు సింగమనీని దర్బారు | = సింగమ నీడ అనే వెలెమ దొరకు కవిరాజు అనే బిరుదు ఉంది |
| వాక్కు + కట్టు = వాకట్టు | = మాట లేకుండా పోయేది (అనగా సింగమ నీడిముందు కవులు బలాదూర్) |
| బహిః + ద్వారాలు | = బయటి ద్వారాలు |
| నిల్వు జీతాలు చేసెడి | = కాపలా కాసే కొలువు చేయువారు |

Rahul Publications

| | |
|---|---|
| పోతుబంట్లు | = వీర సైనికులు |
| ముంగిళులు ముంగిళ్ళు | = ముందరి లోగిళ్ళు |
| విరామాలన్ | = విరామ సమయాల్లో |
| కేరింతలిడు కోడె దొరలు | = ఉల్లాసంగా ఉండే యువకులు |
| బాకు జెక్కిన మొలను | = నడుముకున్న పటకాలో బాకును దోపుకొని |
| పీక ముద్దిడగా | = పొగతాగే గొట్టాన్ని నోటికి అందించి |
| సెబాసు సెమ్లా గట్టి | = భళీ అనుచు, తలపాగ చుట్టి |
| మీసమెక్కిన వెల్మరాయందు | = మీసం మెలి వేసిన వెలమ దొర |
| కొలువు ఉన్న | = కొలువు తీర్చిన |
| రచ్చబండలు | = రచ్చబండ |
| రాచనగరులు | = రాజుల అంతఃపురాలు |
| రాచనగరుల ముందు | = నగర వీధుల్లో |
| రచ్చబండల ముందు | = రచ్చబండల వద్ద |
| బహు పరాకులు పల్కు | = ప్రముఖులను స్తుతిచేసే, కీర్తిస్తూ |
| భట్లు యేరీ | = వంది మాగధులు, భట్రాజులు యేరీ? |
| రేచర్ల గోత్రాలు | = రేచర్ల వెలమ దొరల కీర్తి |
| కీచురాళ్ళే పాడు | = కీచురాళ్ళ (ఏకాంత ప్రదేశాల్లోనూ, రాత్రి సమయాల్లో కీచుమని శబ్దం చేసే పురుగులు) అరుపులే చెబుతాయి. |
| మహర్నవమి | = విజయ దశమి ముందురోజు |
| కోలాటాలు | = కోలాటం ఆటలో |
| జడ కొప్పులో | = స్త్రీలు జడలో ధరించే కుప్పెలు (జడ చివర బంతులు) |
| మఱ్ఱి జడలలో | = మఱ్ఱి చెట్టు ఊడలలో |
| ఈ మేడ మలుపులో | = ఈ మేడ చివరి నున్న మలుపులో |

Rahul Publications

| | |
|---|---|
| ఈ రెండు మలుపులో | = లేత ఎండలోని వెచ్చదనము |
| దోబూచులాడు | = దోబూచి ఆటలాడు |
| దొరబాబు లేరీ | = వెలమ దొరల బొద్దలు ఏరీ |
| జిల్లేడు బూచులే | = జిల్లెడు కాయలోని దూది పింజలు |
| ఎల్లడల యోగురాడు | = అన్ని చోట్ల ఎగురుతున్నది |
| రాలనేలలో | = ఈ శిలా ప్రదేశంలో |
| రాచకనియలు | = రాకుమార్తెలు |
| బంగారు ప్రాయాలె | = యవ్వనపు వయసు |
| తంగేడులై పూచె | = తంగేడు వలె విరబూసింది |
| ఈ యంతి పురములో | = ఈ అంతఃపురములో |
| ఏ అసూర్యం పశ్య | = ఎండకన్నెరుగని కన్య (వనిత) |
| పిడిచి ముడిచిన | = తలస్నానం చేసిన జుట్టును పిండి, ముడుచుకున్న |
| కీలుజడ | = వాలుజడ |
| జెమ్మెదులయ్యో | = బ్రహ్మజెముడయ్యాయా |
| పిరిది పోటు | = వెనక నుండి దాడి చేసిన |
| కొడు గరచి | = పళ్ళు కరచి (కొరికి) |
| చచ్చిన బంట్లున్ | = చనిపోయిన సిపాయిల వలె |
| కసిజూడు నాగులైన | = కోపంగా చూసే నాగుల వలె |
| కస్సు బుస్సట్లాడు | = బుసకొడుతూ ఉంటారు |
| ఏ పచ్చని కాపురాలు | = ఏ చల్లని సంసారాలు |
| పొదరింద్లై పోయెనో | = ఇలా పొదల్లా మారాయో |
| నగళులు | = అంతఃపురాలు |
| గవనులు | = కోట వాకిళ్ళు |

Rahul Publications

| | |
|---|---|
| గరిడీలు | = సాము చేసే స్థలాలు |
| ఖిల | = కోటలో మిగిలిన గోడలు |
| క్రుంగెనా | = దిగజారాయా |
| విప్లవ కాలుని | = ప్రళయ రుద్రుని |
| కనుమండెనా | = మూడవ కన్ను తెరవబడిందా |
| మల్లెపందిరి చాలు యేదీ | = మల్లె పందిరి వరుస ఏదీ |
| దండు విడిసిన | = సైన్యం విడిది చేసిన |
| ప్రహరి బెజ్జాలలో | = ప్రహరి గోడల్లో నున్న రంధ్రాలు |
| జజ్జాయిలు | = ఫిరంగులు |
| పిడిచి పిక్కలు మడతలకు | = కాలి పిక్కల భాగానికి |
| వరివెంటు జుట్టిన | = వరిగడ్డితో పేనిన తాళ్ళు చుట్టిన |
| బంటులేరీ | = సిపాయి లేరీ |
| జో హుకం | = "ఆజ్ఞ ప్రభూ" అనే |
| సర్దారులు | = సామంతులు, యోధులు |
| నిచ్చెనలాడు గోడలు | = నిచ్చెనలు వ్రేలాడే గోడలు |
| కంజీ కటులు | = చిరుచీకట్లు కమ్మే సమయం |
| కావలి బురుజులపై | = కోట బురుజులు, పహరాకాసే బురుజులు |
| ధగ, ధగ మండెడి నెగడు లేవి | = ధగ ధగ మనే మంటలు ఏవీ? |
| దివి | = స్వర్గము |
| దీపకళిక | = దీపపు సెమ్మె |
| పారాదివియలు | = పహారా కాసే దివిటీలు |
| రాణివాసపు మంగళారతులు | = యుద్ధ భూమికి వెళ్ళే భర్తలకు రాణి వాసపు స్త్రీలు ఇచ్చే మంగళ హారతి |

Rahul Publications

| | |
|---|---|
| చావళ్ళు | = కచేరీలు, సభాభవనాలు |
| మషాలు | = దివిటీ, నూనె కాగడా |
| మహర్నిలయ | = పెద్ద భవనము |
| మొనగాని వలచిన కలిమికన్నె | = వీరుని ప్రేమించిన సిరి |
| అమాసరేల మునిగి మూల్గుచున్నది | = అమావాస్య రాత్రివలె నున్నది |
| రేక చెడి | = గీత చెడి (కాంతి కోల్పోయి) |
| గరిసెలు | = ధాన్యపు గాదెలు |
| కొక్కిగరాని | = చిన్న ఈగలు కూడ దూరని |
| కుంకుమ పూల గరిసెలు | = 'కుంకుమ పూవు' అనే ధాన్యపు గాదెలు |
| గబ్బురెట్టలు వైచు గబ్బిలాలు | = రెట్టలు వేసే గబ్బిలం కొంపలుగా మారాయి |
| కోనేళ్ళు ముళ్ళ కంచెలు అడ్డి మూడ వడియె | = కోవెల కోనేటిలో ముళ్ళ చెట్లు పెరిగి కోనేరు మూత పడింది. |
| రరాజు మాధవ ప్రధుని నాటకశాల | = సాహిత్యభిలాష గల మాధవ నాయకుని నాటకశాల |
| కప్పుబండులు నేల గరుచుకొనియె | = శిధిలయై నేల కొరిగిందా |
| ఎండకన్నెరుగని పూబోండ్లు | = ఎండ చూచి ఎరుగని కన్నెలు |
| తిరిగిన కడ | = తిరుగాడిన ప్రదేశంలో (అంతఃపురంలో |
| లేచే పరికి పొదలు | = గడ్డిపొదలు మొలిచినవి |
| నరపురుషు దూరవెరచు | = ఏ పురుగు కూడా దూరడానికి సాహసించని |
| ఈ నగరులెక్కి | = ఈ నగరం పైకెక్కి |
| కాలరుద్రుడు కాపలా కాయుచున్నాడు | = మృత్యువు తాండం చేస్తున్నది |
| నాటి కతలు వెతలు | = అప్పటి కథలు, వేదనలు |
| మనసు కరగనేడు వినిపించు నొక్కటే | = గాలిచేసే సవ్వడి నాటి కథలు మనసు కరుగునట్లు |
| గాలి పిల్లవాని జాలి పాటు | = వినిపించుచున్నది. |

Rahul Publications

## వ్యాసరూప సమాధాన ప్రశ్న

**1. దేవర కొండ ప్రభువులైన వెలమ దొరల శౌర్యప్రతాపాలను తెలపండి?**

**జవాబు:**

దేవర కొండ దుర్గాన్ని రేచర్ల వెలమ దొరలైన సింగమ నాయకుని పాలనలో నిర్మించారు. అనంతరం ఇతని కుమారులైన అనపోతానాయకుడు, మాధవ నాయకుని కాలంలో ఈ దుర్గపు వైభవం నలుదెసల వ్యాప్తి చెందింది. ఉత్తరాన మొఘలులు కూడా నాయకరాజుల శౌర్యానికి ఆశ్చర్యపడ్డారు. కొండవీటిరాజులు, గజపతులు, గోల్కొండ రాజులు కూడా దేవర కొండ దుర్గాన్ని ఆధీనపరచుకోవడానికి సాహసించలేదు.

దేవర కొండ మూడు కొండల మధ్యన ఎత్తైన ప్రదేశంలో నిర్మించారు. ఇది పటిష్టమైన రాతి నిర్మాణం. ఇది వీరలక్ష్మికి మణిహారం వంటిది. వెలమ దొర సిపాయులు కదు సాహసగాంద్రు. పన్నెండు సార్లు దండెత్తి వచ్చిన మల్కిషాదుషా 'బ్రతుకుజీవుడా' అని మంగలి తోట దాటిపారిపోతుండగా వెలమవీరులు వానిని వెంటాడి తరిమారు. సింగమ నాయకుడు కవిత్వంలో దిట్ట. మంచి కవులే అతని ముందు నోరు తెరచి పలుకలేరు. మాధవ నాయకుడు మంచి రసజ్ఞుడు. ఆయన నాటిక శాలను నిర్మించాడు.

వెలమ వీరులు మొలలో పిడిబాకులు ధరించినా, హుక్కాత్రాగుచూ పులి జూదమాడేవారు. మల్లయోధుల మల్లక్రీడను వీక్షించేవారు. వెలమ కన్నెలు మహర్నవమి నాడు కోలాటాలు ఆడేవారు. రామాలయంపై పోటీలు, పెరుమాళ్ళు కోవెలపై ఆనునొని కొబ్బరి నీళ్ళ నీటి కోనేరులుండేవి. పహారా బురుజులపై నూనె దివిటీలు చలినెగళ్ళు వెలిగేవి. శ్రేష్ఠమైన ధాన్యంతో నిండిన గాదెలుండేవి.

ఆ చివరి అంచు వరకు రాళ్ళు మోసిన కూలీల స్వేదము చిందినది, అని ఆ విధంగా కోట నిర్మాణంలో ఎన్నో వేసవులు గడిచాయి.

తెలుగువీరులు తమ బాకులు త్రుప్పు వీదీలునట్లు నూరి, పదును పెట్టి, శత్రువులను యుద్ధంలో పులిలుగా తరమి తరిమి కొట్టినట్టి నాటి వీరగాథలు ఏమయ్యాయి? నాడు కళకళ్ళాడిన కోట నేడు గడ్డిబీడుగా మారింది. దేవరకొండ కోట కీర్తి కోల్పోయింది. తమ్ముడా! ఈ దుస్థితి చూడు, నీకంట వెచ్చని కన్నీరు నింపుకో.

ఒకనాటి సంగతి, విజయనగర భూపతి, కళింగ రాజ్యాన్ని ఓడించి, మరలి తన రాజధానికి పోవుచూ, ఈ దేవర కొండను దర్శించినాడు. అతని కరవాల ధ్వని ఈ కోట గోడలపై ప్రతిధ్వనించింది. మునుపెన్నడో ఒక పులిబిడ్డ వంటి వెలమ వీరుడు ఈ కోటలో సంచరించినట్లు రాయలకు తెలిసినదేమో.

పూర్వం మల్కిపాదుషా అనే ముస్లిం రాజు దేవరకొండ కోటపై పన్నెండు పర్యాయాలు దండెత్తిరాగా, ప్రతిసారి వెలమ వీరులు వానిని యెదిరించి యుద్ధంలో తరిమి తరిమి కొట్టారు. అది వెలమ వీరుల గాథ.

అక్కడ రాచకొండలో భోగిని అని పేరున్న వేశ్య మన్మధుని బాకు వంటి నాజూకు కల్గిన సౌందర్యవతి. ఇక్కడ 'కవిరాజు' బిరుదు కలిగిన సింగమ నీడు దొర ముందు ఇతర కవులు నోట మాటలేక కూర్చునేవారు. అటువంటి కమనీయ దృశ్యాలు ఇప్పటికి కనుల ముందు తిరుగుతున్నాయి.

కాపలాకాసే వీర జవాన్లు ఏరీ? ముంగిళ్ళ మొగసాలల్లో పులిజూద మాడుతూ కేరింతలు కొట్టే నవయువకులేరీ?

నడుమున బాకు దోపుకుని, విలాసంగా హుక్కా పీలుస్తూ, మీసం మెలివేస్తూ రచ్చబండ వద్ద ముచ్చటలాడిన వెలమ దొరలు వీరే. ఇవే వారి రాచనగరులు.

నగర వీధుల్లోనూ రచ్చబండలు వద్ద పదిమంది ముందు రేచర్ల వెలమ దొరల కీర్తిస్తోత్రాలు చేసే నాటి భట్రాజులు, వంది మాగధులు, మాయమయ్యారు. ఈ కోట గదుల్లోని కీచురాళ్ళు ధ్వనియె గతకాలపు కీర్తిగానాలు.

విజయ దశమి వేడుకల్లో స్త్రీలు కోలాటం ఆట ఆడే సమయంలో ధరించే జడ కొప్పులు, మఱ్రి చెట్టు ఊడలలో చిక్కుకున్నాయి. (అనగా పురజనులు వేడుకలు కనుమరుగయ్యాయని భావం).

అందమైన మేడ వీధుల్లో వెచ్చని నీరెండలో ఆటలాడే దొరల బిడ్డలేరీ. ఈ వీధులన్నీ జిల్లేడు, పల్లేరు కాయలతో నిండి నేడు ఉన్నాయి. ఒకనాడు ఈ కోట ప్రాంగణంలోనే రాచకన్నెల యవ్వనం తంగేడు పూల మాదిరి విరబూసింది.

ఈ అంతఃపుర గోడల మధ్య ఎండపోడ చూడని సుకుమార సుందరీ మణులు తలస్నానం చేసి, పిండి, ముడుచుకున్న కురులు నేడు బ్రహ్మజెయుడులయ్యాయా? ఏ పచ్చని కాపురాలు ఈ పొదరిళ్ళుగా మారాయో, ఈ సింహ ద్వారాలు, సభాప్రాంగణాలు, అంతఃపురాలు, కోట వాకిళ్ళు, జింఖానాలు, ఎందుకు కూలిపోయాయి? ఎందుకు శిధిలమయ్యాయి?

ఇక్కడ మిగిలిన గోడలు, బరువు ఎక్కి దిగజారాయా లేక ప్రళయ కాల రుద్రుని ప్రభావం వల్ల నాశనం అయ్యాయా?

బావి ప్రక్కన ఉండే మల్లె పందిళ్ళేవి? మల్కి పాదుషా సైన్యం బసచేసిన మంగలి తోట ఏది? కోట గోడ రంధ్రాలలో తొంగి చూసూ ఫిరంగులేవి? కాళ్ళకు వరిగడ్డితో పేనిన తాళ్ళు చుట్టుకుని యుద్ధభూమి కురికే వీరసిపాయి. లేరీ? 'ఆజ్ఞ ప్రభూ' అనే సేనానులు సామంతులు ఏరీ? యుద్ధ సామాగ్రి యగు త్రాళ్ళు నిచ్చెనలు, నూనె కాగులు, బల్లాలు ధరించిన కాలి బలగాలు, డప్పులు, ఢాలు, కత్తులేవి? విజయ దుందుభి మ్రోగించిన వెలమ దొరల ఢంకా ఏదీ?

చీకట్లు ముసిరే ముందే పహారా బురుజులపై ధగధగలాడే జ్వాలలు ఏవి? గుడి వాకిట దీపపు కాంతులేవి? యుద్ధభూమికి పోయే భర్తలకు ఇచ్చే రాణివాసపు స్త్రీల చేతిలోని మంగళ హారతులేవి?

కచేరీలు, సభాభవనాలు, దివిటీలు, నూనె కాగడాలు, పెద్ద భవనం, వీరుని ప్రేమించిన సిరి కాంతి కోల్పోయి. అమావాస్య రాత్రి వలె ఉన్నది. ధాన్యపు గాదెలు, చిన్న ఈగలు కూడా దూరని "కుంకుమ పువ్వు" అనే ధాన్యపు గాదెలు రెట్టలు వేసే గబ్బిలం కొంపలుగా మారాయి. కోవెల కోనేటిలో ముళ్ళచెట్లు పెరిగి కోనేరు మూత పడింది. సాహిత్యభిలాష గల మాధవనాయకుని నాటకశాల శిధిలయై నేల కొరిగినదా? ఎండు చూచి ఎరుగని కన్నెలు తిరుగాడిన అంతఃపురాలల్లో గడ్డిపొదలు మొలిచినవి. ఏ పురుగు కూడా దూరడానికి సాహసించని ఈ నగరము పైకెక్కి మృత్యువు తాండవం చేస్తున్నది. అప్పటి కథలు వేదనలు, గాలి చేసే సవ్వడి, నాటి గాథలు మనసు కరుగునట్లు వినిపించుచున్నది.

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1. ఎన్ని భీకర గ్రీష్మములు తిరిగి పోయెరా**

**కవి పరిచయం :** డా. ముకురాల రామారెడ్డి రచించిన "దేవరకొండ దుర్గం" అనే పాఠ్యం భాగంలోనిది.

**సందర్భం** : దేవర కొండ దుర్గం యొక్క నిర్మాణం గురించి కవి చెపుతున్న సందర్భం లోనిది.

**వ్యాఖ్య** : దేవర కొండ దుర్గం ఉత్తమ నిర్మాణం. మూడు రాతి గుట్టలపై విశాల ప్రదేశంలో నిర్మించిన దుర్గం గండశిలలతో పటిష్టంగా నిర్మింపబడింది. ఎందరో కార్మికులు, తమ కండలు కరిగించి, ఎన్నో ఏండ్లు శ్రమ కోర్చి, ఎన్నో వేసవులు గడువగా ఈ కోటను నిర్మించారని కవి భావం.

**2. నేడుపులు బీడాయె**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం** : ఒకనాడు అత్యంత వైభవంగా విలసిల్లిన దుర్గం నేడు గడ్డిబీడుగా మారిందని కవి వర్ణించిన సందర్భం లోనిదీ వాక్యం.

**వ్యాఖ్య** : ఒకనాటి దేవరకొండ దుర్గంలోని భటుల శౌర్య గాథలు, నేడు వినిపించవని, వైభవం కానరాదని, అందమైన దుర్గం గడ్డి బీడుగా మారిందని భావం.

**3. అది వెలమలకు ఆట**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం** : దేవర కొండ దుర్గంను ఏలిన వెలమ నాయకుల గురించి కవి చెప్పిన సందర్భం లోనది.

**వ్యాఖ్య** : మల్కి పాదుషా అను విదేశీ ముస్లిము రాజు దేవరకొండ దుర్గంపై పన్నెండు సంవత్సరాల పాటు ముట్టడి చేశాడు. దేవరకొండ వీరులు వాని ముట్టడిని సవాలు

చేశారు. మీసం మెలేసి, తొడగొట్టి, పాదుషా ఫిరంగులకు వెనుదీయక శత్రువులను మంగలి తోట దాక తరిమికొట్టారు. శత్రువులను చెండాటం వెలమ వీరులకు ఒక ఆట అని భావం.

**4. "రేచెర్ల గోత్రాలు కీచురాళ్ళేపాడు"**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** సాహస పరాక్రమాలకు పట్టుగొమ్మల వంటి వెలమ వీరుల గాథలు, నాడు, రాచనగర వీధులలోనూ, రచ్చబండల వద్ద పలువురు ప్రస్తావించేవారు. ముఖ్యంగా భట్రాజు వారు నిరంతరం గానం చేసేవారు. ఇపుడు నగర వీధులు, రచ్చబండల వద్ద కీచురాళ్ళు పాటలో మాత్రమే వినిపిస్తున్నాయి. అనగా అంతా పాడుబడి నిర్మానుష్యమైపోయింది. అని అర్థం.

**వ్యాఖ్య :** మల్కి పాదుషాను తరిమికొట్టిన నాటి వెలమ వీరుల గాథలు గానం చేయడానికి నేడు భట్రాజులు లేరు. అంతా పాడుబడి నిర్మానుష్యమైపోయింది. గత వైభవమంతా నశించిపోయింది. ఇపుడు ఆ స్థలంలో శ్మశాన ప్రశాంతి తాండవిస్తున్నది.

**5. కాపలా కాయుచున్నాడు రేపు మాపు**

**కాళి సహితుడు తాండవకేళిరతుడు**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** దేవర కొండ దుర్గపు పూర్వ వైభవాన్ని కొనియాడుతూ, నాటి వైభవం కనుమరుగ యిందని, ఇప్పుడది కాలరుద్రుడు కొలువుండే మరు భూమియని కవి వాపోయిన సందర్భం లోనిది

**వ్యాఖ్య :** నాడు దుర్గం లోపలనున్న ధనాగారాలను వెలిగించే పహారా దివ్వెలేవి? యోధులను యుద్ధభూమికి సాగనంపుతూ వారి పత్నులిచ్చిన మంగళ హారతులేవి? శ్రేష్ఠమైన ధాన్యరాశులతో నిండుగా నుండెడి గాదెలు నేడు, గబ్బిలాల రెట్టల దుర్వాసనతో నిండి ఉన్నాయి. పెరుమాళ్ళ కోవెల వద్ద నున్న కొబ్బరి నీళ్ళ కోనేరు ఇంకిపోయి ముళ్ళ దుబ్బులు పెరిగి మూతబడింది.

ఎండ కన్నెరుగని కన్నెలు తిరుగాడిన ఉద్యానవనాలు నేడు ముళ్ళ చెట్లతో నిండి ఉన్నవి. నాడు శత్రు దుర్భేద్యమైన కోట గోడలు, నేడు కాల రుద్రుని తాండవ కేళికి ఆట స్థలమైనవి. అనగా మరు భూమిని తలపిస్తున్నవి అని భావం.

Rahul Publications

## ఇంటర్నల్ అసెస్‌మెంట్

**I. ఖాళీలను పూరింపుము.**

1. దేవరకొండ దుర్గం రచయిత ________.

2. దేవర కొండను పరిపాలించిన తెలుగు రాజులు ________.

3. నాయక రాజులలో పేరెన్నిక గన్నవాడు ________

4. డా.ముకురాల రామారెడ్డి ________ అను పత్రికకు సంపాదికత్వం వహించారు.

5. ________ అనే ముస్లింరాజు దేవర కొండపై పలుమార్లు దండెత్తి వచ్చాడు.

**సమాధానాలు**

1. డా. ముకురాల రామారెడ్డి
2. నాయకరాజులు
3. సింగమ నాయకులు
4. దుందుభి
5. మల్కి పాదుషా

Rahul Publications

**II. బహులైచ్ఛిక ప్రశ్నలు**

1. దేవర కొండ దుర్గం ఎక్కడుంది? ( ఆ )

అ) మన్నెంద కొండ ఆ) దేవర కొండ

ఇ) గోలకొండ ఈ) నల్లగొండ

2. రాచకొండ రాజ్యాన్ని ఎవరు స్థాపించారు? ( ఈ )

అ) కాకతీయులు ఆ) పడమటి చాళుక్యులు

ఇ) తూర్పు చాళుక్యులు ఈ) నాయక రాజులు

3. గజపతులకు సామంతము చేసిన వెలమ దొర ఎవరు? ( ఈ )

అ) అనపోతానాయకుడు ఆ) సింగమ నాయకుడు

ఇ) జయపసేనాని ఈ) లింగమ నాయకుడు

4. కవిగా ప్రసిద్ధిగాంచిన వెలమ దొర ఎవరు? ( అ )

అ) సింగమ నాయకుడు

ఆ) అనపోత నాయకుడు

ఇ) పెదవేదగిరి

5. నాటకశాలను నిర్మింపజేసిన నాయక రాజెవరు? ( ఆ )

అ) సింగమ నాయకుడు

ఆ) మాధవ నాయకుడు

ఇ) లింగమ నాయకుడు

6. దేవర కొండ దుర్గంలోని ధాన్యాగారాల్లో ఉన్న ఒక ధాన్యం ఏది? ( ఈ )

అ) అనుములు ఆ) అరికెలు

ఇ) బంగారు తీగెలె ఈ) కుంకుమ పూలు

Rahul Publications

## III. లఘు సమాధానం గల ప్రశ్నలు

**1. 'దేవర కొండ దుర్గం' రచయిత డా. ముకురాల రామారెడ్డి ఏ అంశం పై పరిశోధన చేశారు?**

జ: తెలుగు ప్రాచీన కవుల సృజనాత్మక ప్రతిభ' అనే అంశంపై పరిశోధన చేశారు.

**2. డా. ముకురాల రామారెడ్డి తెలుగు భాషకు ఏ విధంగా సేవ చేశారు?**

జ: మహబూబ్‌నగర్ జిల్లాలో వయోజన విద్య, గ్రంధాలయ స్థాపన, తెలుగు అకాడమీలో ఉపసంచాలకుడిగా, తెలుగు సాహిత్య నిఘంటువు, తెలుగు సాహిత్య పదకోశం, న్యాయ పరిపాలన సంబంధ పారిభాషిక పదకోశం రూపకల్పన.

**3. డా. రామారెడ్డి రచించిన ఇతర కవితా సంకలనాలు ఏవి?**

**జ:** మేఘదూతం, నవ్వేకత్తులు, హృదయశైలి.

**4. రామారెడ్డి గారు సంపాదకత్వం వహించిన పత్రిక?**

**జ:** "దుందుభి" అనే సాహిత్య సంచిక.

**5. రాయల వారి ఏ ఆస్థాన విద్వాంసుడు రచనలో దేవరకొండ దుర్గం ప్రశస్తి ఉంది?**

**జ:** పింగళి సూరన రచించిన "పారిజాతాపహరణం' కావ్యం.

**6. దేవర కొండ దుర్గంలో సూచించిన యుద్ధ సామాగ్రి ఏది?**

**జ:** తాడు, నిచ్చెనలు, నూనెకాగులు, బల్లాలు, ఫిరంగులు, తోపుబండ్లు, మందుగుండ్లు, మారుదండ్లు, డప్పు కొమ్ములు, ఢాలు, కత్తులు ఇత్యాది.

Rahul Publications

| యూనిట్-3 | వచన విభాగం |
|---|---|
| | 1. అర్ధరాత్రి అరుణోదయం<br>2. సి.పి. బ్రౌన్ సాహిత్య సేవ<br>3. మన గ్రామ నామాలు<br>4. నివురు తొలగిన నిప్పు<br>5. కొండమల్లెలు |

# 1. అర్ధరాత్రి అరుణోదయం

- దాశరథి రంగాచార్య

## కవిపరిచయం

ఈ పాఠ్యభాగం రచయిత దాశరథి రంగాచార్య గారు 1930లో మార్చి 12న వరంగల్ జిల్లా చినగూడూరు గ్రామంలో జన్మించారు. ప్రఖ్యాతి కవి దాశరథి కృష్ణమాచార్యులు వీరి అన్న. రంగాచార్యులు సనాతన, సాంప్రదాయ కుటుంబంలో పుట్టినా, కాలక్రమేణా ఆధునిక, మార్క్సిస్టు భావజాలం వైపు మొగ్గు చూపారు. విభిన్న భావాల సమాహారంగా నుండే వీరి రచనలు తెలంగాణా సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులను ఉద్యమ చైతన్యాన్ని ప్రతిబింబిస్తాయి. వీరు రచించిన చిల్లర దేవుళ్ళు, మోదుగుపూలు, జనపదం నవలలు వీర రచనా ప్రతిభకు నిదర్శనం. ఇవియే కాక రంగాచార్య అనేక కథలు, నాటకాలు, వ్యాసాలు, శతకాలు, పద్యగేయ కవితలు మొదలగునవి రచించారు. ఉపనిషత్తులకు వేదాలకు సరళమైన వ్యాఖ్యానాలు రచించి విశిష్టమైన కృషి చేశారు. వీరు రచించిన 'జీవనయానం' ఆత్మకథ వలె సాగుతూ సమకాలీన చారిత్రక వాస్తవాలను, విలువైన విజ్ఞానాన్ని అందిస్తుంది.

రంగాచార్య ఉపాధ్యాయునిగా, ప్రభుత్వోద్యోగా సేవలందించారు. అనేక సంస్థలు ఈయనకు పలుమార్లు ఘన సత్కారాలు చేశాయి. ఈయన జూన్ 8, 2015 నాడు స్వర్గస్తులైనారు.

ఈ పాఠ్యభాన్ని రంగాచార్యగారు రచించిన జీవనయానం గ్రంథం నుండి స్వీకరించారు.

పాఠ్యభాగంలోని సంఘటనల దృష్ట్యా కథాకాలం 1947 ఆగస్టు తరువాయి భాగంగాను, రచయిత ఖమ్మం జిల్లా గార్ల మండలంలో కొలవు చేస్తున్నట్లు విదితమవుతున్నది.

దేశం మొత్తం ప్రజలు స్వాతంత్ర్య సిద్ధిని ఆనందంగా అనుభవిస్తున్న వేళ తెలంగాణ ప్రాంతంలోని, నిజాము పాలనలోని కఠోర దృశ్యాలను కవి వివరించారు. సామ్రాజ్యవాదుల దురాగతాల వల్ల హైదరాబాద్ సంస్థానంలో జరిగిన రాజకీయ, సామాజిక పరిణామాలను ఆ వ్యాసం వర్ణిస్తుంది. అధికారం ఏ విధంగా వ్యక్తులను, దేశాలను పట్టి పీడిస్తుందో, అందువల్ల తలెత్తే సమస్యలు సమాజాన్ని, దేశ ప్రజల ఐకమత్యాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో తేటతెల్లం చేయబడింది.

## వ్యాసరూప సమాధాన ప్రశ్న

**1. నిజాం సంస్థానం భారత్‌లో విలీనం కావడానికి ముందు జరిగిన పరిణామాలేంటి?**

**జవాబు:**

15 ఆగస్టు 1947 భారతజాతికి వెలుగుల దినం. బ్రిటీషు వారి నుండి దాస్య విముక్తి పొందిన సమస్త భారతీయులు సంతోషం జరుపుకుంటున్నారు. కాబోయే భారత ప్రధాని నెహ్రూ ఎర్రకోట నుండి జాతినుద్దేశించి ప్రసగించారు.

కాని నిజాం పరిపాలన సాగుతున్న తెలంగాణాలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. తన పాలనకు రోజులు చెల్లాయి అని ఊహించిన నిజాం, దమనకాండకు తెరలేపాడు. నిజాం తొత్తులైన రజాకార్లు, రాజ్యంలో విలయతాండవం చేస్తున్నారు.

అపుడు గార్లలో ఉద్యోగం చేస్తున్న రంగాచార్య తన మిత్రులతో, అర్థరాత్రి సమయంలో, గ్రంథాలయంలో తలుపులు మూసి స్వతంత్ర ప్రాప్తిని ఉత్సాహంగా జరుపుకున్నారు.

సామ్రాజ్యవాదులు (బ్రిటీషువారు) విధిలేక భారతదేశం వదిలారు. సామ్రాజ్యవాద విధానం – విభజించడం. వారి కుట్ర ఫలితంగా భారత దేశం చీలింది. పాకిస్తాన్ ఏర్పడింది. రెండు ప్రాంతాల మధ్య చిచ్చురగలి రక్తం ఏరులైపారింది. సామ్రాజ్య వాదుల మరో కుట్ర ఫలించి ఉంటే దేశం మూడుకాదు, వందలకొద్దీ ముక్కలయ్యేది. దేశంలో 500 పైగా నున్న రాజ సంస్థానాలకు స్వాతంత్ర్యం ప్రకటించింది. "జన్మజన్మాల బూజు" నిజాంరాజు ఈ అవకాశం కోసమే ఎదురు చూస్తున్నారు. బ్రిటీషు ప్రభుత్వము, మహ్మద్ అలీ జిన్నా అందుకు 'ముసలి నక్కను' ఉసికొల్పారు. ఉపప్రధాని సర్దార్ వల్లభాభాయ్ పటేల్ చతురత – రాజకీయజ్ఞత–బల ప్రదర్శన వల్ల సంస్థానాలన్నీ భారత్‌లో విలీనం అయ్యాయి. కానీ నిజాం నవాబు తన గద్దెను కాపాడుకోదలిచాడు. ఎక్కువ వత్తిడి తెస్తే పాకిస్తాన్‌లో చేర్తానని బెదిరించాడు. భారత్ నడిబొడ్డున దక్షిణ పాకిస్తాన్ ఏర్పరుస్తానన్నాడు. నిజాం కనుసన్నలలో బహదూర్ ఖాన్ నాయకత్వంలో మత సంస్థ "మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్" ఏర్పాటైంది. బహదూర్ ఖాన్ చనిపోయిన తరువాత, నిజాం ఖాసీం రజ్వీని ఆ సంస్థకు అధిపతిని చేశాడు. రజ్వీ క్రూరుడు, రక్త పిసాసి, మత దురహంకారి. మంచి వక్త, ప్రజలను తన ఉపన్యాసాలతో రెచ్చగొట్టడంలో సాటిలేనివాడు. వాని దురాగతాలకు అంతులేదు. వేలాది అమాయక గ్రామీణులు వీని మత పిచ్చికి బలైపోయారు. నిజాం (హైదరాబాద్) సంస్థానం భారత్‌లో విలీనం అయిన అనంతర కాలంలో ఈ ఖాసీం రజ్వీ పాకిస్తాన్ పారిపోయినట్లు తెలియవచ్చింది.

సామ్రాజ్యవాదులు భారత్‌ను విడిచిపోతూ, దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చారు. దీనికి ప్రధాన కారకుడు మహ్మద్ అలీ జిన్నా. అటు పాకిస్తాన్ ఉద్భవించింది. భారత్‌లోనున్న 500 పైబడి సంస్థానాలకు బ్రిటీషు ప్రభుత్వం స్వతంత్రం ప్రకటించింది. ఇందువలన జిన్నా, అటు పాకిస్తాన్ ఉద్భవించింది. భారత్‌లోన్ను 500 పై బడి సంస్థానాలకు బ్రిటీషు ప్రభుత్వం స్వతంత్ర్యం ప్రకటించింది. ఇందువలన సంస్థానాధీశులు, భారత్‌లో కానీ, పాకిస్తాన్‌లో కానీ కలవవచ్చు లేదా స్వతంత్ర్యం రాజ్యంగా కొనసాగవచ్చు. ఇది ముఖ్యంగా నిజాం రాజ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పన్నిన పన్నాగం. భారతదేశాన్ని ఇరకాటంలో పెట్టడానికి చేసిన కుట్ర ఇది.

Rahul Publications

నిజాం రాజు ఈ అవకాశం కోసమే ఎదురు చూస్తున్నాడు. బ్రిటీషు ప్రభుత్వమూ, మహ్మద్ అలీ జిన్నా అందుకు ముసలినక్క నిజాంను ఉసికొల్పారు. 12 జూన్ 1947న నిజాం తన సర్వతంత్ర్యం ప్రకటిస్తూ ఆజాద్ హైదరాబాద్ అవతరణ గురించి ఫర్మాను జారీ చేశాడు. రజాకార్ల నినాదం మధ్య చార్మినార్ మీద అసఫ్జాహీ జెండాను ఎగురవేశాడు.

అర్థానికి, అధికారానికి మతాలు, కులాలు, ప్రాంతాలు, దేశాలు ఉండవు. అర్థాన్నీ, అధికారాన్ని ఎవరూ అప్పగించారు. బలవంతంగా పొందవలసిందే. బలం, శక్తి, స్తోమతులు ఉంటే 500 మంది సంస్థానాధీశులూ నిజాంవలె విర్రవీగేవారే. భారత ఉప ప్రధాని "ఉక్కు మనిషి" సర్దార్ వల్లభభాయి పటేల్ చతురుత, రాజకీయజ్ఞత, బలప్రదర్శనవల్ల మిగతా సంస్థానాలు భారత్‌లో విలీనం అయినాయి. కేవలం హైదరాబాద్, జునాగఢ్, కశ్మీర్ సంస్థానాలు మొండికేసాయి. పటేల్ బుద్ధి కుశలతవల్ల కశ్మీర్, జునాగడ్‌లు విలీనం అయ్యాయి.

నిజాం నవాబు తన గద్దెను కాపాడుకోదలిచాడు. భారతదేశం వత్తిడితెస్తే పాకిస్తాన్‌లో చేరతానని బెదరించాడు. భారతదేశపు నడిబొడ్డున దక్షిణ పాకిస్తాన్ ఏర్పరుస్తానని బుకాయించాడు. ఇవన్నీ వట్టి బెదిరంపులే. నిజాంనవాబు – బహదూర్‌ఖాన్ నాయకత్వంలో 'మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్' స్థాపించాడు. బహదూర్‌ఖాన్ అనతికాలంలోనే మరణించాడు. నిజాం ఖాసీం రజ్వీ అనే రక్తపిపాసిని చేరదీశాడు. రజ్వీ క్రూరుడు, నీచుడు, మత దురహంకారి. మంచి వక్త అతని ఉపన్యాసాలు సమ్మోహనాలు. నిప్పులు చెరుగుతాయి. రక్తాన్ని మండిస్తాయి. మనిషిని రక్కసిని చేస్తాయి.

అనధికారికంగా రజ్వీకి నిజాం అధికారాన్ని హస్తగతం చేశాడు. అసలే మతపిచ్చి అందునా అధికారం తాగాడు. పైగా ఆయుధం చేతికి వచ్చింది. రజ్వీ సుమారు లక్ష మంది– రక్త పిపాసులు – మతదురహంకారులు, అన్యమత ద్వేషులూ అయిన రజాకార్ సేనను సిద్ధం చేశాడు. వారు ప్రతిపల్లె పల్లెలోనూ స్వైర విహారం చేశారు. సామాన్యులు ఆస్తులు అపహరించారు. ధ్వంసం చేశారు. ఎదురు తిరిగినవారిని సంహరించారు. స్త్రీలను చెరిచారు. వారి దురాగతాలకు అడ్డు అదుపు లేదు.

ఈ లోగా 'ఉక్కు మనిషి' సర్దార్ పట్లేక జనరల్ చౌధరి నేతృత్వంలోని యూనియన్ సైన్యాలతో హైదరాబాద్‌ను ముట్టడించాడు. రజ్వీ తనను ఇరుకున పెట్టేవాడని నిజాం బుకాయించాడు. రజ్వీ తప్పించుకుని పాకిస్తాన్ పారిపోయాడు. హైదరాబాద్ భారత్‌లో 17 సెప్టెంబర్ 1948 నాడు విలీనమైంది.

## లఘు సమాధాన ప్రశ్నలు

**1. 'అర్థరాత్రి అరుణోదయం' వ్యాసంలో రచయిత నాటి స్థితిగతులను వివరించిన విధమెట్టిది?**

**జవాబు:**

ఆగస్టు 15, 1947 భారతజాతి చరిత్రలో మరపురాని రోజు. దాస్య శృంఖలాలను తెంచుకుని, జాతి యావత్తు స్వేచ్ఛావాయువులను పీల్చినరోజు. బ్రిటీషు వారి దమననీతికి చరమగీతం పాడినరోజు. ఎర్రకోటపై త్రివర్ణపతాకను ఎగురవేస్తూ "లోకం నిద్రిస్తున్నపుడు భారతదేశం మేల్కొన్నది". అని ప్రధాని నెహ్రూ అన్నారు.



Rahul Publications

యావజ్జాతి సంబరాలు జరుపుకుంటున్న వేళ తెలంగాణలో దారుణ పరిస్థితులు నెలకొని ఉన్నాయి. తన అధికారం, గద్దె కాపాడుకోవడం కోసం నిజాం ఖాసీం రజ్వీ అనే నరరూప రాక్షసుడిని రాజ్యం మీదికి ఉసికొల్పాడు. వీడి మూక, గ్రామాలపై పడి, విచ్చలవిడిగా హత్యలు, మానభంగాలు సాగించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి తనవైపు తిప్పుకుని, 'మాకు నిజాం పాలనే కావాలి' అని అనిపించడం అతని ఉద్దేశ్యం. ఉప ప్రధాని 'ఉక్కు మనిషి' సర్దార్ పటేల్ చతురత, చొరవ వల్ల నిజాం పప్పులుడకలేదు. హైదరబాద్, భారత్‌లో లీనమయింది.

**2. బ్రిటీషు వారు భారత్‌ను వీడిపోవడానికి గల రాజకీయ నేపథ్యం గురించి రచయిత ఏమన్నాడు?**

**జవాబు:**

ప్రపంచ వ్యాప్తంగా చోటుచేసుకున్న అనేక రాజకీయ పరిణామాలు, బ్రిటీషువారు భారత్ విడిచిపోవాడానికి, అనంతరం సంస్థానాలు భారత్‌లో విలీనమవడానికి దోహదం చేశాయి.

రెండువ ప్రపంచ సంగ్రామం, ఒక ప్రజా విజయంగా, ఒక సోషలిస్టు, విజయంగా ప్రసిద్ధికెక్కింది. క్రమేణా సామ్రాజ్యవాదులు తమ బలాన్ని కోల్పోవసాగారు. యూరపులోని అనేక భాగాలు సోషలిస్టు ప్రభుత్వాలను ఎంచుకున్నాయి.

ప్రపంచ ప్రజల ప్రజా పోరాటాలకు బలం చేకూరింది. సామ్రాజ్యవాదులు ప్రజలను పాలించిన కలిగే స్థితిలో లేరు. "ఇది బానిస జాతులకు విముక్తి కలిగించిన శతాబ్దం. నాగరిక ప్రపంచం యావత్తూ తిరుగులేని ఉద్యమం సాగిస్తున్నది. దక్షిణాఫ్రికాలో స్వాతంత్ర్యభానూదయం అవుతుంది." అని రచయిత తన ఆకాశవాణి ప్రసంగంలో చెప్పారు. "భారత్‌లో కాంగ్రెస్ కమ్యూనిస్టు, సోషలిస్టుల ఉద్యమాలతో ప్రజలలో అనంతమైన చైతన్యం వచ్చింది. వారు పరాయి ప్రభుత్వాన్ని సహించే స్థితిలో లేరు. సైన్యం సహితం వారి మాట వినేలా లేదు. అమెరికాలో వలెగాక, గౌరవంగా బయటపడటం మంచిదని సామ్రాజ్యవాదం భావించింది.

బ్రిటన్‌లో ప్రగతివాదం బలపడింది. ప్రజలు లేబర్ పార్టీని గెలిపించారు. సామ్రాజ్యవాదులు విధిలేక భారత్ వదిలారు.

Rahul Publications

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1. "అసలే మతపిచ్చి, అందునా అధికారం తాగాడు"**

**కవి పరిచయం :** ఈ వాక్యం ప్రజాకవి దాశరథి రంగాచార్య రచించిన "జీవన యానం" అనే గ్రంథం నుండి స్వీకరించిన ''అర్ధరాత్రి అరుణోదయం' అన్న పాఠ్యభాగం నుండి గ్రహింపబడింది.

**సందర్భం :** భారత్‌కు ఆగస్టు 15న 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో సంస్థానంను రక్షించుకునేందుకు నిజాం రాజు ఖసీం రజ్వీకి అధికారాన్ని అప్పగించినపుడు వాడు చేసిన దురాగతాల గురించి చెప్పే సందర్భం లోనిది.

**వ్యాఖ్య** : నిజాం రాజు క్రూరుడు, రక్తపిపాసి, మత మౌఢ్యం కలిగిన ఖాసీం రజ్వీని చేరదీసి, వాడికి అనధికారికంగా అధికారం అప్పజెప్పడంతో వాడు తన క్రూరత్వంతో మత మార్పిడులు, దోపిడిలు, మానభంగాలు, హత్యలు విశృంఖలుగా చేయించాడు. అసలే మత పిచ్చి. అందునా అధికారం తాగాడు. పైగా ఆయుధం చేతికొచ్చింది.

**2. 'లోకం నిద్రిస్తున్నప్పుడు భారతదేశం మేల్కొన్నది"**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం** : భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజు నెహ్రూ ప్రసంగిస్తూ అన్న సందర్భంలోనిది ఈ వాక్యం.

**వ్యాఖ్య** : భారత్‌కు ఆగస్టు 15, 1947 నాడు స్వాతంత్ర్యం లభించింది. 14వ తారీఖు రాత్రి ఈ ప్రకట చేస్తూ భారత ప్రధాని నెహ్రూ ఎర్రకోట నుండి జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ "లోకం నిద్రిస్తూన్నప్పుడు భారతదేశం మేల్కొన్నది" అని చమత్కరించారు.

**3. "మన కరవాలాలు బంగళాఖాతంలో కడుగుదాం"**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం** : భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం ఖాసీం రజ్వీ తన వాళ్ళను రెచ్చగొడుతూ ప్రసంగించిన సందర్భం లోనిది.

**వ్యాఖ్య** : భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నిజాం తనను తాను స్వతంత్రునిగా ప్రకటించుకున్నాడు. ప్రజలను భయభ్రాంతులను చేయాలని ఖాసీం రజ్వీ అనే ఒక నరరూప రాక్షసుడిని చేరదీశాడు. వాడొక రక్తపిపాసి. తన వాళ్ళను రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ "మనకు ఎదురు చెప్పిన వారిని ఊచకోత కోయండి మన కరవాలాలు బంగాళాఖాతం రేవులో కడుగుదాం "అని అన్నాడు".

Rahul Publications

## 2. సి.పి. బ్రౌన్ సాహిత్య సేవ

**- జానుమద్ది హనుమచ్ఛాస్త్రి**

### కవిపరిచయం

ఈ పాఠ్యభాగం సాహిత్య పరిశోధకుడు, వ్యాసకర్త శ్రీ జానుమద్ది హనుమచ్ఛాస్త్రి సెప్టెంబరు 5, 1926 నాడు అనంతపురం జిల్లా రాయదుర్గంలో జన్మించాడు. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. తొలుత బళ్ళారిలో, ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పనిచేసి అనంతరం కడపకు బదిలీ అయ్యారు. తెలుగు భాషా ప్రేమికుడు. నిఘంటుకర్త అయిన సిపి బ్రౌన్ నివసించిన భవనంలోనే సి.పి.బ్రౌన్ మెమోరియల్ లైబ్రరీ ట్రస్టును స్థాపించారు. సుమారు 75000 పుస్తకాలను, తాళపత్ర గ్రంథాలను సేకరించి భద్రపరిచారు.

శాస్త్రిగారు వివిధ పత్రికల్లో అనేక వ్యాసాలు రాయడమే కాకుండా మాసీమ కవులు, బళ్ళారి రాఘవ జీవిత చరిత్ర, కన్నడ కస్తూరి, సాహిత్య వైభవం, కడప సంస్కృతి, దర్శనీయ స్థలాలు, మన దేవతలు, రసవద్గాథలు, బ్రౌన్ జీవిత చరిత్ర, మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవిత చరిత్ర మొదలైన 16 పుస్తకాలు రచించారు.

గొప్ప పరిశోధకుడైన జానుమద్ది 2014లో ఫిబ్రవరి 27న పరమపదించారు.

ఆంగ్లేయుడైన సి.పి. బ్రౌన్, తెలుగు భాషా సౌందర్యానికి ముగ్ధుడై, తెలుగు భాషాను తల్లికి యెనలేని సేవచేసి అజ్ఞాత కవుల, తెరమరుగైపోయిన, తెలుగు సాహిత్య సంపదను వెలికితీసి తరతరాలకు తరగని విజ్ఞాన సంపదను అందించిన ప్రాతః స్మరణీయుడు, "తెలుగుజాతి" ముద్దుబిడ్డ ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ అని జానుమద్ది వారు విశదీకరించిన పరిశోధక వ్యాసం ఇది.

Rahul Publications

### వ్యాసరూప సమాధాన ప్రశ్న

**1. సి.పి. బ్రౌన్ తెలుగు సాహిత్యానికి చేసిన సాహిత్య సేవను విశదీకరించండి.**

**జవాబు:**

సి.పి.బ్రౌన్ నవంబర్ 10, 1798 నాడు కలకత్తా నగరంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు ఆంగ్లేయులు. తండ్రి క్రైస్తవ మత ప్రచారకుడు, తన 14వ ఏటి వరకు బ్రౌన్ కలకత్తాలో చదువుకుని, తండ్రి మరణానంతరం ఇంగ్లాండు వెళ్ళాడు. 5 ఏళ్ళ తరువాత ఈ స్టిండియా కంపెనీ ఉద్యోగిగా 1817 లో మరల మద్రాసులో అగుగుపెట్టాడు. అప్పటివరకు తెలుగు భాస గురించి ఏమీ తెలియని వ్యక్తి తెలుగు, మరాఠి భాషలను నేర్చున్నాడు. 1820లో కడప జిల్లా కలెక్టరు కార్యాలయంలో అసిస్టెంటుగా ఉద్యోగం ప్రారంభించాడు. ఆయన తెలుగుపై మక్కువ పెంచుకునేందుకు కలెక్టరు హన్‌బరి ప్రభావం విస్తృతంగా ఉంది. కోర్టులోని వాదుల, ప్రతివాదులు, నేరస్తులు, పరిచారకులు తనకు తొలిదశలో తెలుగు నేర్పారు అన్నాడాయన.

తండ్రి నుండి సేవా భావాన్ని జీర్ణించుకున్న బ్రౌన్ దొర 1821 లో (అనగా తన 23 ఏళ్ళ వయస్సులో) కడపలో రెండు పాఠశాలలు స్థాపించాడు. ఉచితంగా తెలుగు, హిందూస్తానీ (హిందీ,) పార్శీలలో చదువు చెప్పించారు. విద్యార్థులకు ఉచిత భోజన వసతి, స్వంత ఖర్చుతో ఉపాధ్యాయుల నియామకం చేశారు. 1822 నుండి 1826 వరకు మచిలీపట్నం, రాజమండ్రిలలో పనిచేసిన 1826లో కడప జిల్లా కోర్టు రిజిస్ట్రారుగా చేరాడు. కడపలో ఆయన బంగాళా 15 ఎకరాల తోటలో విస్తరించి ఉండేది. ఆ బంగళాయే 'తెలుగు సాహిత్య సముద్ధరణ మహాయాగశాల'గా వెలిగింది. తెలుగు శారద గజ్జెకట్టి నాట్యమాడిన ఆ మందిరము అశేష భాషా ప్రేమికులచే, విద్యార్థులచే 'కాలేజీ'గా వ్యవహరింపబడేది.

1824లో మచిలీపట్నంలో పనిచేస్తున్నపుడు బ్రౌన్ తొలిసారిగా వేమన గురించి విన్నాడు. వేమన పద్యాలను 40కి పైగా తాళపత్ర ప్రతులను సేకరించి 16 కాగితం ప్రతులుగా వ్రాయించాడు. 1829లో 693 పద్యాలను అంగ్లీకరించాడు. 1839లో 1164 పద్యాలతో పునర్ముద్రణ వెలువరించాడు. వేమన సాహిత్య సౌరభాలను ఖండాంతరాలను వ్యాపింప చేసిన కీర్తి బ్రౌన్ దే.

**గ్రంథసేకరణ**

బ్రౌన్ పండితులను, రచయితలను గ్రంథ సేకరణకు ప్రోత్సహించాడు. వారు ఊరూరూ తిరుగుతూ సేకరించిన గ్రంథాలను పండితుల పరిష్కరణకు అప్పజెప్పారు. ప్రజల్లోని మూఢ విశ్వాసాల వల్ల, తాళపత్ర ప్రతులు సులభంగా లభించేవి కావు. వ్యయ ప్రయాసలకు వెనుదీయక మచిలీపట్నం, యానాం, పెద్దాపురం వంటి ప్రాంతాల నుండి అపురూప గ్రంథాలను కొనుగోలు చేశాడు. నిరంతర కార్యదీక్షా పరుడై సొంత డబ్బును మంచినీటి ప్రాయంగా ఖర్చుచేసి అమూల్యమైన ప్రాచీన తెలుగు కావ్యాలను సేకరించాడు.

Rahul Publications

**సంస్కరణ – పరిష్కరణ**

తాళపత్ర గ్రంథాలు లేక వ్రాతప్రతులు అందగానే వాటిని క్రమబద్ధంగా, వైజ్ఞానికంగా విశ్లేషించి ఆశ్వాస విభజన చేయించేవాడు. పిమ్మట శుద్ధప్రతులను తయారు చేయించేవాడు.

పరిష్కరణ క్రమంలో పండితుకలు విస్పష్టమైన సూచనలిచ్చేవాడు. "తీర్పు, న్యాయం" ప్రతీ పాఠానికి అవసరంగా పాటించేవాడు. పండితులకు పరిష్కర్తలను చెల్లించే పారితోషికంలో గొప్ప సమతుల్యత పాటించేవాడ. ఎక్కువ జీతమిస్తే అశ్రద్ధకు దారి తీస్తుందని, తక్కువ ఇస్తే పని విడిచివెళ్ళిపోతారని ఆయన విశ్లేషణ ఆర్థికవేత్తలకు కూడా ఒక పాఠం వంటిదే.

ఆయనను "ఆంధ్ర భాషావ పునరున్మీలన మధుమాస వసంతుడు" అని పండితులు ప్రస్తుతించారు.

వసు చరిత్రకు ములుపాక బచ్చయ్యశాస్త్రిచే, మనుచరిత్రకు జూలూరు అప్పయ్య పండితునిచే వ్యాఖ్యలు వ్రాయించాడు. బ్రౌన్ దొర 36 పురాణేతిహాసాలను సేకరించాడు. తెలుగు మహాభారత శుద్ధ ప్రతి తయారీకి రూ. 2714 ఖర్చు చేశాడు. 1851 లో ఈ మొత్తం ఒక సామాన్యమైన రొక్కం కాదు.

ధూర్జటి శ్రీకాళహస్తి మహాత్మ్యానికి బ్రౌన్ ఇంగ్లీషులో కథా సంగ్రహం వ్రాశాడు. ఆయనకు సంగీతం పట్ల కూడా మక్కువ. క్షేత్రయ్య, సారంగపాణి గారల పదాలను (సంగీత కీర్తనలను) సేకరించినట్లు డా. ఆరుద్ర పేర్కొన్నారు. ఆయన సేకరించిన అనేక గ్రంథాలు, సంపుటాలు, తాళపత్ర ప్రతులు ఇత్యాది, మద్రాసు ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథ భాండాగారంలో నేటికీ ఉన్నాయి. చరిత్రపట్ల మక్కువ గల బ్రౌన్, హిందూ క్రోనాలజీ, వార్స్ ఆఫ్ ది రాజాస్, అనంతరపురం చరిత్ర, తాతాచారి కథలు, హిందూ శిల్పం మున్నగు రచనలు చేశాడు.

ప్రబంధ కావ్యాలు, ద్విపద కావ్యాలే కాక 84 శతకాలను సేకరించి కొన్ని శతకాలకు వ్యాఖ్యతోపాటు ముద్రణ కూడా కల్గించాడు. ముద్రణ కళా వికాసానికి గొప్ప కృషి చేశాడు.

**నిఘంటువులు**

బ్రౌన్ అనగానే ప్రతి భాషాభిమానికి గుర్తుకొచ్చేది నిఘంటువు. నిఘంటు నిర్మాణంలో మరి కొందరు కృషి చేసినా, బ్రౌన్ దొర నిఘంటువు బహుళ ప్రజాదరణ పొందింది. ప్రాచీన గ్రంథాలు, శతక కావ్యాలు, సమకాలీన పత్రికలు, ఆఫీసురికార్డులు, వాడుక పదాలు ఈ నిఘంటువులో చేర్చబడ్డాయి. అనువాదకులకు కల్పవృక్షం వంటిది బ్రౌన్ నిఘంటువు. సామెతలు, జాతీయాలు, ఆంగ్ల సమానార్థకాలు ఇవ్వబడినాయి.

తెలుగు భాషను నేర్చుకొనే పాశ్చాత్యుల కోసం, బ్రౌన్ స్వయంగా వ్యాకరణం రచించి 1840లో ముద్రించాడు. తెలుగు వాఙ్మయంలో లేఖా సాహిత్యానికి ప్రత్యేక స్థానాన్ని ఇచ్చిన వ్యక్తి బ్రౌన్. ఆయనకు ఇతరులు వ్రాసిన లేఖలు, ఆయన ఇతరులకు వ్రాసిన లేఖలు 20 సంపుటాలలో మద్రాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారంలో ఉన్నాయి.

సాహిత్య వ్యాసంగంలో తీరిక లేకుండా ఉన్నా, కొద్దిగా సమయం దొరికినా, హిందువుల ఆచార వ్యవహారాల మీద, సమకాలీన విద్యా రీతుల మీద, పంచాంగం గురించి, వీరశైవుల ఆచారాల గురించి ఎన్నో వ్యాసాలు వ్రాశాడు.

**వ్యక్తి – వ్యక్తిత్వం**

బ్రౌన్ యావజ్జీవితం బ్రహ్మచారిగా ఉండిపోయాడు. గొప్ప నైతిక విలువలు, దయార్ద్ర హృదయం గలవాడు. పేదల యెడల గొప్ప సానుభూతి గలవాడు. గొప్పదానశీలుడు. ఎందరో నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించాడు. కడపలో కరువు పరిస్థితులను ప్రభుత్వానికి వివరించి ప్రజలకు సహాయం చేశాడు. కడప సమీపంలో 'సహగమనం' జరుగుతున్నట్లు విన్న వెంటనే పోలీసులతో వెళ్ళి, ఒక అభాగ్యురాలి ప్రాణం కాపాడిన దయాశీలి.

బ్రౌన్ ల్యాటిన్, హీబ్రూ, గ్రీక్, సంస్కృతం మొదలగు 20 భాషలలో పాండిత్యం సంపాదించాడు. ఆయన స్వంత గ్రంథాలయంలో నాలుగు వేల గ్రంథాలుండేవి. ఆయన డిసెంబరు 12, 1884 లో లండనులో కన్నుమూశాడు.

## లఘు సమాధాన ప్రశ్నలు

**1. బ్రౌన్ దొరకు తెలుగు సాహిత్యం పై ఆసక్తి, మక్కువ కలగడానికి కారణాలేమిటి?**

**జవాబు:**

బ్రౌన్ ఆంగ్లేయుడు కానీ, భారత్‌లో (కలకత్తాలో) జన్మించాడు. అయినా అతనికి 19 ఏళ్ళ వయసు వచ్చేవరకు, తెలుగు అనే భారతీయ భాష ఉందని తెలియదు. 1817లో ఆయన ఈస్టిండియా కంపెనీ ఉద్యోగిగా మద్రాసులో అడుగుపెట్టాడు. అప్పట్లో మద్రాసులో ద్వితీయ భాష తెలుగు. ఈస్టిండియా కంపెనీలో ఉద్యోగులందూ కనీసం రెండు భారతీయ భాషలు నేర్చుకోవాలన్న నియమం ఉండేది. బ్రౌన్ తెలుగు, మరాఠీ నేర్చుకుంటానన్నాడు. వెలగపూడి కోదండరాయ పంతులు గారి వద్ద తెలుగు అక్షరాలు నేర్చుకున్నాడు. మూడేళ్ళ శిక్షణ పూర్తి చేసిన తరువాత, ఉద్యోగులనుద్దేశించి అప్పటి మద్రాసు గవర్నర్ సర్ థామస్ మన్రో "ఏ ప్రభుత్వానికైే ప్రజల సద్భావం, సహకారం అవసరం. వారి మధ్య జీవిస్తూ వారి భాషలోనే పాలన సాగించాలి" అని ఉపదేశించాడు. ఆ మాటలు బ్రౌన్‌పై చెరగని ముద్ర వేశాయి. 1820లో ఆయన కడప జిల్లా కలెక్టరుకు రెండవ అసిస్టెంటుగా ఉద్యోగం ప్రారంభించాడు. అప్పటి కలెక్టరు హన్‌బరి తెలుగు అనర్గళంగా మాట్లాడేవాడు. అది చూచి, బ్రౌన్ తన కృషితో రెండేళ్ళలో కలెక్టరు గారిని మించిపోయాడు. కోర్టులోని వాదులు, ప్రతివాదులు, నేరగాళ్ళు, పరిచారకులు, తనకు తొలిదశలో తెలుగు నేర్పారన్నాడాయన.

**2. గ్రంథ సేకరణలో బ్రౌన్ చేసిన కృషి ఎటువంటిది?**

**జవాబు:**

గ్రంథ సేకరణలో బ్రౌన్ దొర అనితర సాధ్యమైన కృషి చేశాడు. పండితులను, లేఖకులను, నియమించి వారికి జీతమిచ్చి, ఊరూరా తిరిగి గ్రంథ సేకరణకై పంపించాడు. ఇది వ్యయ ప్రయాసలతో కూడిన పని. తాళపత్ర గ్రంథాలను సులభంగా ఇచ్చేవారు కారు. పెద్ద మొత్తం వెచ్చించి, మచిలీపట్నం నుండి, యానాం నుండి, పిఠాపురం నుండి అనేక గ్రంథాలు కొనుగోలు చేశారు. తాళపత్ర ప్రతులున్నవని తెలిసిన వ్యక్తితో స్నేహం చేసేవాడు. పరిచయస్తులకు లెక్కకు మిక్కిలిగా ఉత్తరాలు రాసేవాడు. నిరంతరం కార్యదీక్ష పరుడై సొంత డబ్బును మంచినీళ్ళలా ఖర్చుపెట్టి అమూల్యమైన ప్రాచీన తెలుగు కావ్యాలను సేకరించాడు.

**3. నిఘంటు నిర్మాణంలో బ్రౌన్ గారి కృషి ఎట్టిది?**

**జవాబు:**

బ్రౌన్‌ను అజరామరమైన కీర్తిని సంపాదించి పెట్టినది, నిఘంటువులు. బ్రౌన్‌కు ముందు కాంబెల్, మారిస్, మామిడి వెంకయ్య మొదలగు వారు నిఘంటువులను నిర్మించారు. ఐనప్పటికి, నాటి నుండి నేటి వరకు పండితులకే కాక సామాన్యులకు కూడా అత్యంత ఉపయుక్తంగా ఉండే నిఘంటువును నిర్మించిన ఖ్యాతి బ్రౌన్‌కే దక్కింది. ప్రాచీన గ్రంథాలలో లభించే పదాలేకాక, నాటి పత్రికలలోను, ఆఫీసు రికార్డులలోనూ, జన సామాన్యంలోనూ వాడుకలో నున్న పదాలతో సుందరమైన నిఘంటువును నిర్మించాడు. అనువాదకులకు కల్పవృక్షం వంటిది బ్రౌన్ నిఘంటువు. సామెతలు, జాతీయాలు, ఆంగ్ల సమానార్థాలు ఇందులో ఇవ్వబడినాయి.

బ్రౌన్ ఇంగ్లీషు – తెలుగు నిఘంటువు, తెలుగు – ఇంగ్లీషు నిఘంటువు, జిల్లా నిఘంటువు, మిశ్ర భాషా నిఘంటువులే కాక, లిటిల్ లెక్సికన్ అను నిఘంటువును కూడా నిర్మాంచాడు. తెలుగు నేర్చుకునే పాశ్చాత్యులకోసం బ్రౌన్ స్వయంగా వ్యాకరణం రచించి 1840లో ముద్రించాడు. వ్యవహారిక భాషకే బ్రౌన్ ప్రాధాన్యమిచ్చాడు.

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1.** "In thirty years I raised it to life"

**కవి పరిచయం :** జ్ఞానుమద్ది హనుమచ్ఛాస్త్రి రచించిన "సి.పి. బ్రౌన్ సాహిత్యసేవ అనే వ్యాసం నుండి ఈ వాక్యం గ్రహించబడింది.

**సందర్భం :** బ్రౌన్ తెలుగు సాహిత్యం గురించి అన్నమాటల్లో అతిశయోక్తి లేదని శాస్త్రి గారు చెబుతున్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** సి.పి.బ్రౌన్ ఆంగ్లేయుడైనా తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవచేసి, తెలుగు భాషకు పునరుజ్జీవితాన్ని ప్రసాదించిన మహనీయుడు. శతాబ్దాల తరబడి సాంస్కృతిక, సాహిత్య వైభవాన్ని చూసిన తెలుగుభాష 19వ శతాబ్దం (1825) నాటికి తన వైభవాన్ని కోల్పోయిందని బ్రౌన్ అభిప్రాయపడ్డాడు. "In 1825 I found Telugu Literature dead. In thirty years I raised it to life" అని బ్రౌన్ అన్న మాటాల్లో అతిశయోక్తి లేదని శాస్త్రిగారి అభిప్రాయం.

Rahul Publications

**2. ఆ బంగళాయే 'తెలుగు సాహిత్య సముద్ధరణ యాగశాల"గా వెలిగింది.**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** సి.పి.బ్రౌన్ నివసించిన బంగాళా గురించి కవి చెప్తున్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** సి.పి. బ్రౌన్ 1822 నుండి 1826 వరకు సర్కారు జిల్లాలలో పనిచేసి కడప జిల్లా కోర్టు రిజిస్ట్రార్‌గా పదివినలకరించాడు. కడపలో వేయి వహారలిచ్చి 15 ఎకరాల తోట బంగళా కొన్నాడు. తెలుగు విద్యార్థులకు, సాహిత్య పిపాసులకి బంగళా "తెలుగు సాహిత్య సముద్ధరణ మహాయాగశాలగా వెలిగింది. ఈ బంగళా బ్రౌన్ దొర నివాసం అయినా. అందరూ దీనిని కాలేజీ అని వ్యవహరించేవారని బ్రౌన్ తన స్వీయ చరిత్రలో వ్రాసుకున్నారు.

**3. 'వేమార్లర్థమిచ్చు వితరణి**

**చార్లెస్ ఫిలిప్పుబ్రౌను సాహెబు కరుణన్"**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం** : తెలుగుభాషకు ఎనలేని సేవచేసిన తెలుగు లెంక సి.పి. బ్రౌన్ గూర్చి వసుచరిత్రకు వ్యాఖ్య రాసిన ములపాక బుచ్చయ్య శాస్త్రిగారు అన్న సందర్భంలోనిది

**వ్యాఖ్య** : గ్రంథ సేకరణకు, గ్రంథ సంస్కరణ మరియు పరిష్కరణకు ఖర్చుకు వెనుదీయక లబ్ధ ప్రతిష్ఠులైన కవి పండితులను రప్పించి, స్వీయ పర్యవేక్షణలో బ్రౌన్ పరిష్కరణ చేయించాడు. 1929-30లో ములపాక బుచ్చయ్య శాస్త్రికి కడప బంగళాలో కొలువు ఏర్పాటు చేసి వసుచరిత్రకు వ్యాఖ్య రాయించాడు. ఆనాడు (11వ శాతాబ్దంలో) రాజరాజనరేంద్రుడు నన్నయను పిలిపించి తెలుగు భారతం వ్రాయమని కోరినట్లుగా తనను వసుచరిత్రకు వ్యాఖ్య రాయమని బ్రౌన్ కోరినందున శాస్త్రిగారు అపరిమిత ఆనందం పొందినారు. "సాహిత్య శిల్పులకు వేయిమార్లు జాతాలిచ్చు వితరణ శీలి బ్రౌన్" అన్నారు.

Rahul Publications

## 3. మన గ్రామ నామాలు

**- డా॥ కపిలవాయి లింగమూర్తి**

### కవిపరిచయం

ఈ పాఠ్యభాగం రచయిత డా. కపిలవాయి లింగమూర్తి ఉత్తమ అధ్యాపకుడు మరియు పరిశోధకుడు. వందకు పైగా గ్రంథాలను రచించిన వీరు మహబూబ్ నగర్ జిల్లా బల్మూరు మండలం జినుకుంటలో జన్మించారు. ఈయన నాగర్ కర్నూలులో ఉపాధ్యాయునిగా, పాలెం ఓరియంటల్ కళాశాలలో ఉపన్యాసకుడుగా పనిచేసి అనేక మంది విద్యార్థులను కవులుగా, రచయితలుగా – తీర్చిదిద్దాడు. శ్రీ మత్ప్రతాపగిరి ఖండం, చక్రతీర్థ మాహాత్మ్యం వంటి కావ్యాలు, పండిరి నాథ శతకం, ఆర్యా శతకం, మహాక్షేత్రం – మావిళ్ళపల్లి, ఉప్పునూతల కథ, పాలమూరు దేవాలయాలు, క్షేపాల గంగోత్రి మొదలగు చారిత్రక గ్రంథాలు, స్వర్ణశకలాలు, భాగవత కథాతత్త్వం కావ్యగణపతి మొదలైన పరిశోధన గ్రంథాలు, నూటికిపైగా రచించాడు. ఈయన తన 88 ఏట కూడా అలుపెరుగక తన సాహిత్య వ్యాసంగాన్ని కొనసాగిస్తున్నారు.

ఎక్కువ మందికి ప్రముఖులు చరిత్రపై నుండే ఆసక్తి, స్థానిక, చరిత్ర, స్థానిక ప్రసిద్ధుల పైన ఉండుదు. గ్రామ చరిత్ర అధ్యయనం ఎన్నో సామాజిక చారిత్రక అంశాలను వెలికి తీస్తాయి. యువ పరిశోధకులు ఈ విషయంపై శ్రద్ధ చూపాలని రచయిత అభిప్రాయం. ఈ క్రమంలో ఆయన, తన స్వంత జిల్లా అయిన పాలమూరు విశేషాలను వివరించారు.

Rahul Publications

### వ్యాసరూప సమాధాన ప్రశ్న

**1. కపిలవాయి లింగమూర్తి వ్రాసిన మన గ్రామనామాలు పాఠ్యభాగ సారాంశంను వివరించండి.**

**(లేదా)**

**పాలమూరు జిల్లాలోని సంస్థానాలకు ఆపేర్లెలా వచ్చాయి? ఉదాహరణ ఇవ్వండి?**

**జవాబు:**

నాగరికత ప్రారంభం నాడు మానవులు చిన్న చిన్న సమూహాలుగా నేర్పడి అనుకూలంగా నుండే విశాల ప్రాంగణంలో గుడిసెలు వేసుకుని నివసించేవారు. కుటుంబ సభ్యులను, వారివారి రంగు ఆకారాన్ని బట్టి వ్యవహరించేవారు. వారు నివసించే ప్రాంతం యొక్క స్వభావ స్వరూపాలను బట్టి గ్రామాలకు పేర్లు పెట్టుకునే వారు. కనుక గ్రామాల పేర్లను అధ్యయనం చేస్తే స్థానిక చరిత్రను, ప్రకృతిని అధ్యయనం చేసినట్లే.

వ్యక్తుల ఇంటి పేర్లతో కూడా అనేక అంశాలు గోచరమవుతాయి. ఒకే ఇంటి పేరు గలవారు వేరు వేరు ప్రాంతాలలో నివసిస్తున్నా వారు ఒకే వంశవృక్షం నుండి వచ్చినట్లు దాఖలాలున్నాయి. గ్రామ నామాలను

పరిశీలించినపుడు భూగోళ విషయం, దేశ విషయం కూడా ఎంతో తెలియవస్తుంది. ప్రతీ గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంటుంది. కొన్ని గ్రామాలు కొన్ని పంటలకు ప్రసిద్ధి అయితే, కొన్ని విద్యావంతులకు లేదా కళాకారులకు ప్రసిద్ధి.

తెలంగాణలో అపురూపమైన వృక్ష సంపద, మూలికా సంపద ఎంతో ఉంది. ఒకానొకప్పుడు ఓషధులన్నీ ఇక్కడ పెరటి చెట్ల (మొక్కల) వలె పెరిగేవి. సుగంధభరితమైన పూలచెట్లు దారికిరుప్రక్కలా పెరిగేవి. చెరువు గట్ల వెంట తోటకూర ఏపుగా పెరిగేవి. ఇది సంతాన ప్రదామైన ఓషధి. చాలా చోట్ల వెంపలి వనాలుండేవి. ఇవి మానసిక వికారానికి మంచి మందు. ఈ వెంపలి పేరుతో ఒక గ్రామం ఉంది.

తెలంగాణ పశ్చిమ చాళుక్యుల పాలనలో ఉండేది. వారు కన్నడులు కనుక గ్రామ నామాలపై కన్నడ ప్రభావం ఉండేది. పాలమూరు జిల్లా సంస్థానాల ఖిల్లా అని పేరు. ఈ జిల్లాకు సాహిత్య సేవలో ఖ్యాతి తెచ్చినవి సంస్థానాలే.

తక్కశిల, కోడూరు, వడ్డవాని, గద్వాల, ఆత్మకూరు, కొల్లాపురం, వనపర్తి, గోపాలపేట మొదలగు సంస్థానాలు వాటి పేర్లను ప్రాంతీయ నామాల నుండే గ్రహించాయి. గ్రామ నామాల అధ్యయనం వల్ల సాహిత్య, సామాజిక చారిత్రక అంశాలు ఎన్నో తెలుస్తాయి. ప్రధాన రాజవంశాలైన కాకతీయులు, చాళుక్యులు గురించి ఇప్పటికే చాలా అంశాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. కానీ మన స్థానిక చారిత్రకాంశాలను గురించి కూడా లోతైన విశ్లేషణ చేయవలసిన అవసరం ఉంది.

Rahul Publications

1. తక్కశిల మహా భారత కాలంలో సమయాగం నిర్వహించిన జనమేజయుడు తక్షశిల నాగవంశంపై దంతయాత్ర చేశాడు. నాగులు, దక్షిణ వలస వచ్చి, తమ నగరానికి పురాతన రాజధాని పేరు పెట్టారని, అదే తక్కశిల అయిందని ప్రచారం ఉన్నది.

2. కోడూరు: చోళతమిళులు మహబూబ్‌నగర్‌కు వలస వచ్చారు. తమిళ దేశంలో వారి రాజధాని కోడూరు. ఆ పేరుతోనే ఈ జిల్లాలో కోడూరు నేర్పాటు చేసుకున్నారు.

3. వడ్డవాని: కొందరు "వడ్డవాని'ని వడ్డమానుగా పిలుస్తారు. పూర్వం ఇక్కడ 'వద్ది' రాజుల వంశం పాలించింది. కనుక వద్ది + అవని వారి నగరం అయి ఉండవచ్చని, అదే కాలక్రమేణా వద్దివాని లేక వడ్డవాని అయిందని చారిత్రకుల అభిప్రాయం.

4. సురభి = సురభి జట ప్రోలు వెలమల మూల కేంద్రం

5. గద్వాల = తుంగభద్ర నదికి గల గడ్డ (ఎత్తు ప్రదేశం) కు వాలు (దిగువ) లో ఉంది గనుక గడ్డవాలుగా, అనంతరం గద్వాలగా ప్రసిద్ధి చెందింది.

6. పూడూరు = దీనికి పుండ్ర పురము అని పేరున్నది. పుండ్రము అనగా ఎర్ర చెరుకు. ఈ ప్రాంతంలో ఎర్రని చెరుకు పండుతుంది. కనుక ఈ పేరు వచ్చి ఉండవచ్చు. కాల క్రమేణా పుండ్రపురము పూడూరు అయింది.

7. కొల్లాపురం = ఈ ప్రాంతంలో ఇనుప కొలుములు ఉండేవట. అందువల్ల దీని పేరు కొలుముల పురం అని, అనంతరం కొల్లాపురంగా మారింది.

8. వనపర్తి = పాల్కురికి సోమన కాలం నాటికి ఇది అటవీ ప్రాంతం. అనగా వనాలు ఎక్కువ. పర్తి అనగా ఊరు. కనుక వనపర్తిగా మారింది.

## లఘు సమాధాన ప్రశ్న

**1. గ్రామ నామాల కథా, కమామిషు తెల్పండి.**

**జవాబు:**

ఆదిమ సమాజాలలో తల్లి, తండ్రి పరివార సభ్యులందరూ ఒకేచోట గుడిసెలు వేసుకొని నివసించేవారు. కొన్ని పరివారాల సమూహమే గ్రామం. ఆ గ్రామాలకు పెట్టుకునే పేర్లు ఆ స్థల విశేషంపై ఆధారపడి ఉండేది. ఉదాహరణకి ఎక్కువగా రాతి ప్రదేశమైతే ఆదిరాల, ముకురాల, మంచిర్యాల, అనీ, జలకళ అధికంగా ఉంటే మద్దిమడుగు, జమ్మల మడుగు, మొసలి మడుగు, గద్ద మడుగు అనీ, తోట ప్రదేశం, అటవీ ప్రదేశం అధికంగా జంతువుల అధిక్యం ఉన్నచోట ఉడుతల, ఉడుముల, ఏదుల, జింకల వంటి గ్రామ నామాలుంటాయి.

తెలంగాణలో చెరువు గట్ల వెంట తోటకూర పెరుగుతుంది. దాని నుండి తూడుకుర్తి అనే గ్రామ నామం వచ్చింది. అలాగే వెంపలి వనాలున్న చోట వెంపలి అనే గ్రామం, జిల్లేడు ఎక్కువగా ఉంటే జిల్లెళ్ళ, మిడిజిల్ల వంటి పేర్లు ప్రాచుర్యం పొందాయి.

తెలంగాణ పశ్చిమ చాళుక్యులు కొంత కాలం పాలించారు. అందువల్ల వారి కన్నడ భాష ఆనవాళ్ళు మన ఊరి పేర్లలో సాధారణం. ఉదాహరణకు దామరగిద్ద, మొగిలిగిద్ద, కోట కదిర, దేవరకదిర వంటివి.

Rahul Publications

# 4. నివురు తొలగిన నిప్పు

- పోల్కంపల్లి శాంతాదేవి

## కవిపరిచయం

తెలుగు కథా సాహిత్యంలో చెరగని ముద్రవేసి, తెలుగునాట అనేక పత్రికలలో కథలు ప్రచురించిన ప్రముఖ రచయిత్రి పోల్కంపల్లి శాంతాదేవి. ఈమె 1942లో మహబూబ్‌నగర్ జిల్లా, వనపర్తిలో జన్మించింది. 62 నవలలు, 75 కథలు రచించింది. సామాజిక రంగంలో పనిచేస్తూ, స్త్రీ చైతన్య స్రవంతి' అనే అభ్యుదయ సంస్థను స్థాపించింది. ఈమె నవలల్లో చండీప్రియ, చలనచిత్రంగా, పుష్యమి నవల ఆత్మబంధువు అనే టెలీ సీరియల్‌గా చూపబడ్డాయి.

విశ్వవిద్యాలయాల్లో ఈమె రచనలపై పరిశోధనలు జరిగాయి. నివురు తొలగిన నిప్పు కథ కన్నడ భాషలోకి అనువాదమైంది.

సామాన్యుల జీవితాలలోని వాస్తవాలు ఈ కథలో గోచరిస్తాయి. కళ్ళ ముందు ఒక జీవితం కదలాడినట్లు ఉంటుంది. సమాజంలోని వ్యక్తుల ఇందులో పాత్రధారులు. ఒక అభియానవంతుడైన వ్యక్తి స్వశక్తితో తన లక్ష్యం వైపు ప్రయాణించిన వైనం తెలుపబడింది. పేదరికం వల్ల వచ్చే కష్టాలను ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ఎదిరించవచ్చునే నమ్మకాన్ని బలపరుస్తుంది. సహాయం చేసిన వారిని మరువరాదని, కృతజ్ఞతా భావం కలిగి ఉండాలని సందేశాన్నిస్తుంది. మానవత్వానికీ, మానవ అనుబంధాలకీ గల అర్థం చెపుతుందీ కథ.

ఈ కథను (పాఠ్యభాగాన్ని) "మరణం అంచున మందహాసం" అనే కథా సంపుటి నుండి స్వీకరించండి జరిగింది.

Rahul Publications

## వ్యాసరూప సమాధాన ప్రశ్న

**1. నివురు తొలగిన నిప్పు కథానికలో పోల్కంపల్లి శాంతాదేవి ఏ విధమైన సందేశాన్ని అందించారు?**

**జవాబు:**

కథా నాయకుడు రమణ, బి.ఏ. విద్యార్థి పేదవాడే అయినా తన లక్ష్యం తెలిసిన విలుకాడు. తల్లి తాయారమ్మతో కలిసి తన రెండు గదుల పెంకుటింట్లో జీవిస్తూ ఉంటాడు. తల్లీకొడుకులు కూటికి పేదవారే గానీ, అభిమానవంతులు. ఎన్నడూ ఎవరిముందు చెయిచాపి ఎరుగురు.

రమణ ఒకనాడు, వేడిచేసి కళ్ళు మండుతుంటే గ్లాసెడు మజ్జిగ కోసం ఎదురింటి సీతమ్మ దగ్గరికి వెడతాడు. సీతమ్మ పాలమ్ముతుంది. గ్లాసుడు మజ్జిగ పోయడం ఆమెకు పెద్ద కష్టం కాదు. కానీ, మజ్జిగ లేదు, అని నిష్కర్షగా చెప్పింది. నిరాశగా వెనుతిరిగాడు రమణ.

రమణకు ఎవరితోనూ స్నేహాలు లేవు. ఎవరిళ్ళకూ వెళ్ళడు. కాలేజీ, ఇల్లు. బాగా చదువుకుని పరీక్ష పాస్ కావడమే అతని లక్ష్యం. అతని శ్రమకు తగిన ఫలితంగా, ఎప్పుడూ ఫస్టు క్లాసులో పాసవుతాడు. మెరిట్ స్కాలర్ షిప్పు డబ్బు ఫీజులకీ పుస్తకాలకి సరిపోతుంది.

సంవత్సరాంత పరీక్షలు దగ్గరకొచ్చాయి. పరీక్ష ఫీజు కట్టాలి. తల్లి తాయారమ్మ దగ్గర పైసా డబ్బులేదు. రమణ మనసు చంపుకుని, సహాయం ఆశించి, ఎదురింటి లాయరు ఈశ్వరరావుని కలుస్తాడు. రమణ వంద రూపాయలు సహాయం అడిగితే ఈశ్వరరావు ఐదు రూపాయలు ఇచ్చి, మరో నాలుగు చోట్ల అర్థిస్తే, పరీక్షకు సొమ్ము దొరక్కపోదు అని ఉచిత సలహా కూడా ఇస్తాడు. రమణ అవమానం భరించలేక ముష్టి ఎత్తలేక వెనుతిరిగాడు పరీక్ష మానేస్తానని తల్లి దగ్గర ఏడ్చాడు. కొడుకు చదువైపోతే, ఉద్యోగం చేస్తే, ఈ దరిద్రం వదులుతుంది కదా అని తాయారమ్మ ఆశ పడింది. కొడుకు చదువాగిపోతే ఉద్యోగం దొరక్కపోతే మూసుకుపోయిన చీకటి గుహలో జీవితంలా అయిపోతుంది.

మొదటిసారి గడపదాటింది, తాయారమ్మ చిరిగిన చీరతో మాటిమాటికి సర్దుకుంటూ, నాలుగిళ్ళు అవతలనున్న శారదమ్మ ఇంటికి సహాయం కోసం వెళ్ళింది. పిల్లవాడి ఫీజు డబ్బు సహాయం చేసి పుణ్యం కట్టుకో అని బ్రతిమాలింది. కన్నీరు నించింది.

తన దగ్గర డబ్బు లేదని అంది శారదమ్మ. శారదమ్మ ఇంట్లో ఆమె పెద్దమ్మ ఓ ముసలావిడ కూడ ఉంటుంది. చదువుకునే వయసులోనే ఆమె కొడుకు టైఫాయిడ్ వచ్చిపోయాడు. అందుకుని చదువుకునే పిల్లలంటే ముసలావిడికి ఎనలేని ప్రేమ. తాయారమ్మ మాటవిన్న ముసలావిడ, తన సంచిలోని వంద రూపాయలు తీసిచ్చింది. కృతజ్ఞతతో తాయారమ్మ వెనుదిరిగింది.

రమణికి పరీక్షలైపోయాయి. పరీక్షల భారం తీరి, అతనికి లోకం కొత్తగా కనిపిస్తోంది.

పరీక్షలైన వారం రోజుల్లో అతనికి ఓ ప్రైవేటు సంస్థలో 300 రూపాయల ఉద్యోగం దొరికింది. రమణకి మంచి రోజులొచ్చినట్లనిపించింది. కానీ అతని లక్ష్యం వేరు. దాదాపు సంవత్సరం గిర్రున తిరిగింది. రమణ ఐఏఎస్‌కి సెలెక్ట్ అయ్యాడు. ఒక ఏడాది ట్రైనింగ్ అవ్వాలి. ఇరుగు పొరుగుల వైఖరిలో ఒక్కసారిగా మార్పు వచ్చింది. గ్లాసుడు మజ్జిగ పోయడానికి వెనుకాడిన పాల సీతమ్మ, చెంబు నిండా జున్ను పాలతో తాయారమ్మ గుమ్మం దగ్గరికి వచ్చింది.

వంద రూపాయల సహాయం అడిగితే అయిదు రూపాయలు, ముష్టివేయబోయిన ఈశ్వరరావు, ఆసక్తిగా ఆ పెంకుటింటి వైపు చూస్తున్నాడు.

ఒకనాడు తమ దీన స్థితి నలుగురినీ తమకు దూరంగా ఉంచింది. ఇవాళ తమ ఉన్నత స్థితి నలుగురినీ అయస్కాంతంలా ఆకర్షిస్తోంది. సమాజ నీతి ఇది.

రమణ ట్రెయినింగ్ పూర్తయింది. సబ్ కలెక్టరుగా సిటీలోనే పోస్టింగు వచ్చింది. తన కోసం, గవర్నమెంటు ఇచ్చిన క్వార్టర్‌లోకి మారాడు.

ఒకనాడు ఒక ఇంజనీరును వెంటబెట్టుకుని వచ్చాడు రమణ. ఇంజనీరు కొలతలు తీసుకుంటున్నాడు. చుట్టుప్రక్కల వారంతా ఆసక్తిగా చూస్తున్నారు. మూడు నెలలు తిరక్కుండా అక్కడో చిన్న మేడ వెలసింది.

ఆ రోజు గృహ ప్రవేశం. అంతా సందడిగా కోలాహలంగా ఉంది. ఆ కోలాహలం మధ్యన వచ్చి ఆగింది. రమణ కారు. అందులో నుండి, ముందు తాయారమ్మ, రమణ దిగారు. వారితో పాటు మరో పెద్దవిడ దిగింది.

అందరి కళ్ళలో కుతూహలం. ఎవరావిడ? ఆమె శారదమ్మ పెత్తల్లి. రమణ ఆమె కళ్ళు ఆపరేషను చేయించాడు కానీ దురదృష్టవశాత్తు ఆమెకు చూపు రాలేదు. ఈ రోజు ఆమెకు ఆసరా రమణే.

ఇప్పుడు నివురు తొలగిన నిప్పు రమణ. ఆ నిప్పు వెలుగులో ఇదివరలో తాము అతడి పట్ల చూపిన నిరాదరణ, ఉదాసీనతను గుర్తు చేసుకుని ఎందరో పశ్చాత్తప పడుతున్నారు.

మానవత్వ విలువలను, మానవ సంబంధాలను హృద్యంగా చిత్రించిన కథ "నివురు తొలగిన నిప్పు" పేదరికం అనే కొలిమిలో శుద్ధి చేయబడిన పుత్తడి రమణ. పేదరికం వల్ల కలిగే నిరాశ, నిస్పృహ, ముప్పిరిగొన్న, తల్లి తాయారమ్మ ప్రోత్సాహంతో తన లక్ష్యాన్ని ఆకుంఠిత దీక్షతో సాధించిన ఆశావాది.

రమణ మంచి చురుకైన విద్యార్థి, తను పాస్ కాకపోతే తనను తిరిగి చదవించే స్తోమత తన తల్లి తాయారమ్మకు లేదని, తన బాధ్యత తెలుసుకున్న వినయశీలి. కష్టపడి చదివి ఎప్పుడూ ఫస్టుక్లాసులో పాసయ్యేవాడు. అతని శ్రమకు ఫలితంగా అతనికి మెరిట్ స్కాలర్ షిప్ పొంది, ఫీజుకు, పుస్తకాలకు ఇబ్బంది లేకుండా గడిపాడు.

కష్టసుఖాలు కావడి కుండల వంటివని రచయిత్రి సందేశం ఇచ్చారు. పేదరికాన్ని ద్వేషించు, కాని పేదవారిని కాదు అని చెప్పకనే చెప్పారు.

పరీక్ష ఫీజుకు సొమ్ము సమకూరనపుడు రమణ హతాశుడై ఉండగా, తల్లి తాయారమ్మ అది చూడలేక కంట తడి పెడుతుంది. చేతికంది వచ్చిన కొడుకు, చదువాగిపోతే ఏదేని అఘాయిత్యం చేస్తాడేమోనని భయపడి ఏది ఏమైనా అతని చదువాగిపోకూడదని శారదమ్మ దగ్గరికి అప్పుకు వెళుతుంది.

"కొడిగడుతున్న దీపాన్ని నూనెపోసి దేదీప్యమానం చేసిన" ఘనత శారదమ్మ పెత్తల్లిది. ఈన కొడుక్కు చదువబ్బకపోయినా, మరో చురుకైన విద్యార్థిలో, మరణించిన తన కొడుకుని చూసుకున్న దయామూర్తి ఆమె.

చేసిన మేలు మరువని కృతజ్ఞుడు రమణ. తాను సబ్ కలెక్టరు అయిన తరువాత తనకు ఒక రకంగా జీవితాన్ని ప్రసాదించిన పెద్దావిడకు, ఆసరాగా నిలిచాడు రమణ. ప్రతి వైఫల్యం పురోగతికి మెట్టు వంటిదేనన్న సందేశం ఈ కథలో కన్పిస్తుంది. పేదరికంలో వచ్చిన కష్టాలను ఆత్మ విశ్వాసంతో పట్టుదలతో ఎదిరించవచ్చని, రమణ కథ మనకు సందేశం ఇస్తుంది.

Rahul Publications

## <u>లఘు సమాధాన ప్రశ్న</u>

**1. "నివురు తొలగిన నిప్పు" కథానికలోని కథానాయకుడు రమణ వ్యక్తిత్వాన్ని వివరించండి.**

**జవాబు:**

కథానాయకుడు రమణ బి.ఏ. చదువుతున్న యువకుడు. సరైన పోషణ లేక పీరు కట్టవలె పొడుగ్గా ఉన్న శీరీరాకృతి. రమణ అభిమాన ధనుడు. నిరంతరం చదువు వల్ల వేడి చేసి కళ్ళు మండుతుంటే ప్రక్కింటి పాలక్షమ్మను, కొద్దిగా మజ్జిగిమ్మని బ్రతిమాలుతాడు. గేదెలు వట్టి పోయాయని, మజ్జిగ లేదని ఆమె బుకాయిస్తుంది. అవమాన భారంలో వెనుదిరుగుతాడు రమణ.

పరీక్ష ఫీజుకై వంద రూపాయలు సాయం చేయమని పొరుగునున్న లాయరు ఈశ్వర్రావును అర్థిస్తాడు రమణ. అయిదు రూపాయలు అతని చేతిలో పెట్టి మరో నాలుగు చోట్ల ప్రయత్నించమని ఉచిత సలహా ఇస్తాడు లాయరు. తనకు 5 రూపాయలు తక్కువ పడితే మరల వస్తానని, ఆ అయిదు రూపాయలు తిరస్కరించి వెనుతిరుగుతాడు రమణ. అడిగి లేదనిపించుకోవడం అతనికి తల కొట్టేసినట్లుంటుంది.

పరీక్షలు ముగిసిన వారంలోగా ఓ ప్రైవేటు కంపెనీలో నెలకు 300 రూపాయలకు ఉద్యోగం సంపాదిస్తాడు. కానీ అతని లక్ష్యం ఐ.ఏ.ఎస్. సబ్ కలెక్టరు ఉద్యోగంలో చేరిన తరువాత ప్రభుత్వం వారి క్వర్టర్సులో ఉండి, తన పాత పెంకుటింటిని పునర్నిర్మిస్తాడు. ప్రత్యేక ఆహ్వానితురాలుగా, తనకు ఫీజుకు 100 రూపాయలు సహాయం చేసిన శారదమ్మ పెద్దమ్మను సగౌరవంగా కారులో తీసుకొని వస్తాడు.

దీక్షతో, పట్టుదలతో, తన లక్ష్యాన్ని సాధించి, నేటి యువతకు మార్గదర్శకుడుగా నిలుస్తాడు రమణ.

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1. చీకటిలో ఉన్న మనిషి బతుకంతా, చీకటీ అనుకుంటే అసలు బతకలేదు.**

**కవి పరిచయం :** ఈ వాక్యం పోల్కంపల్లి శాంతాదేవి రచించిన "నివురు తొలగిన నిప్పు' అనే కథానిక నుండి గ్రహింపబడింది.

**సందర్భం :** రమణ పరీక్షకు ఫీజు చెల్లించలేక బాధపడుతూ ఉంటే రమణ తల్లి తాయారమ్మ రమణకు ధైర్యం చెబుతూ అన్న సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** పరీక్ష ఫీజు చెల్లించడానికి సొమ్ము లేక. ఇరుగు పొరుగుల వద్ద అప్పుకై తిరిగి, నిరాశతో తిరిగి వచ్చిన రమణను తల్లి సముదాయించబోతే రమణ బాధపడుతూ "ఈసారి ఇక పరీక్షలు రాయలేను. ఏదైనా చిన్న ఉద్యోగం వెతుక్కుంటాను" అని అనగా "ఇంత చదివీ ఇప్పుడు పరీక్ష మానుకుంటే ఎలా" అని అంటుంది. చీకటి వెలుగులు వెంటవెంటనే ఉంటాయని నిరాశ-నిస్పృహలను దరిచేరినివ్వరాదని రచయిత్రి సందేశమిస్తుంది.

**2. కానీ, అభిమానపడి వెనక్కి వెళ్ళిపోయే సమయం కాదు తనది**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** రమణ పేద విద్యార్థి కావడం చేత పరీక్షకు ఫీజు గురించి అప్పు అడుగుదామని లాయర్ ఈశ్వరావును కలుస్తాడు. కాని ఆయన మాటలకు నొచ్చుకుంటుతనలో తాను అనుకున్న సందర్భులోనిది

**వ్యాఖ్య :** రమణ ఎదురింటి లాయరు ఈశ్వరావు గారిని అప్పు అడుగుదామని వాళ్ళింటికి వెళ్ళి వినయంగా నమస్కరిస్తే, అనేకసార్లు లాయరు తనని చూసినా "ఎవరచ్చాయివి? ఏం కావాలి"? అని ప్రశ్నిస్తాడు. రమణకు లాయరు తనని గుర్తుపట్టనీట్టు నటిస్తున్నాడని అర్థమైంది. కాని అభిమానపడి వెనక్కి వెళ్ళిపోయే పరిస్థితికాదు. ఎలాగైనా ఆయన్ని ఒప్పించి సహాయం పొందుదామనకుంటాడు రమణ.

# 5. కొండ మల్లెలు

**- ఇల్లిందల సరస్వతీదేవి**

## కవిపరిచయం

ఈ పాఠ్యభాగం రచయిత్రి శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి జన్మతః ఆంధ్రప్రాంతానికి చెందిన వ్యక్తి అయినా దీర్ఘకాలం తెలంగాణంలో నివసించి, తెలంగాణలో సామాజిక, సాహిత్య రంగాలలో విశిష్ట సేవలందించిన వ్యక్తి. తెలంగాణ కోడలుగా ఆనాటి తెలంగాణ నాయకులతో స్ఫూర్తిపొంది ఈ ప్రాంత అభ్యుదయం కోసం కృషి చేసింది. తెలంగాణ మహిళల అభివృద్ధి కోసం యల్లాప్రగడ సీతాకుమారితో కలిసి 1936లో ఆంధ్ర యువతీ మండలి స్థాపించింది. ఆమె అనేక కథలు, నవలలు, వ్యాసాలు రాసింది. బాలల సాహిత్యంలో విశేష కృషి చేసింది.

ఆమె రచించిన కథలు 'స్వర్ణ కమలాలు' అనే పేరుతో సంపుటిగా ప్రచురింపబడినాయి. ఈ రచనకు రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడెమీ బహుమతి లభించింది. గృహలక్ష్మి స్వర్ణకంకణం పురస్కారం లభించింది. వీరి రచనల్లో జీవన విలువలకు, మానవ సంబంధాలకు అధిక ప్రధాన్యం లభించింది. తెలంగాణ జీవన చిత్రణ గోచరమవుతుంది.

మనిషికి నిజంగా కావలసింది ఏది? అన్న అంశం ఈ కథలో చర్చింబడింది. ఈ కథలో రెండు యువ జంటలు కనిపిస్తాయి. మొదటిది గురువడు – పోచాలు, కాయకష్టం చేసి కడుపు నింపుకునే శ్రామిక కుటుంబం. రెండవది శివనాథం – శకుంతల, ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబం. ఈ రెండు కుటుంబాల దాంపత్య జీవనంలోని సంఘటనలు, సుఖ, దుఃఖాలు ఈ కథలోని ప్రధానాంశం.

శివనాథం చిరుద్యోగి, సున్నితమనస్కుడు, భావుకుడు. అతని భార్య శకుంతల. సగటు తెలుగింటి మహిళ. ఇతరులతో తమ కాపురాన్ని పోల్చుకుంటూ, లేనిదానికి పాకులాడుతూ, గృహఛిద్రాలకు కారణమవుతుంది. గురవడు కాయకష్టం చేసి, ఉన్నదానితోనే తృప్తిపొందే పేదవాడు. పోచాలు, అతనికి తగ్గ ఇల్లాలు. వీరి కుటుంబంతో శివనాథంకు అనుబంధం ఏర్పడుతుంది. వారి గౌరవాభిమానాలను చూరగొంటాడు శివనాథం, కల్మషం ఎరుగని వారి మనసులు అతన్ని ఆకట్టుకుంటాయి.

వారి మధ్యన ఆప్యాయతలు పెనవేసుకుంటాయి. చిన్నచిన్న సరదాలకు ఉప్పొంగిపోతూ కొండమల్లెల్లా పరిమళాలు వెదజల్లే పల్లీయుల హృదయాలను ఆవిష్కరిస్తూ రచయిత్రి చిత్రించిన జీవన చిత్రాన్ని మనం అవగాహన చేసుకోవాలి.

ఈ పాఠ్యంశం 'స్వర్ణకమలాలు' కథా సంపుటి నుండి గ్రహించబడింది.

# వ్యాసరూప సమాధాన ప్రశ్న

**1. కొండమల్లెలు కథానిక ద్వారా రచయిత్రి ఇచ్చిన సందేశం ఏమిటి?**

**జవాబు:**

శివనాథం తరచు ఏటి ఒడ్డుకు వెళ్ళి, ఆ పిల్ల తెమ్మెరననుభవిస్తూ, తెల్లని ఇసుకపై మేను వాల్చి పాటలు పాడుకనే భావుకుడు. ఒకరోజు అసురసంధ్య దాటిన తరువాత, ఏటి ఒడ్డు నుండి ఇంటి ముఖం పట్టిన శివనాథానికి తాటి తోపు దరిదాపుల్లో కాలు భగ్గుమంది. ఏదో పురుగు ముట్టి ఉంటుందని ఓ గావుకేక వేశాడు. అది విని దగ్గర్లోని గుడిసెల్లోంచి పిల్లాపాప అతని దగ్గరికి వస్తారు. అదిగో, అప్పుడే మన రెండో కథానాయకుడు, గురవడు శివనాథం దగ్గరికి వచ్చి, దీపం వెలుగులో కాలు పట్టి చూసి, మడమలో దిగిన తుమ్మ ముల్లు లాగేస్తాడు. గుడిసెకి తీసుకెళ్ళి మందు రాస్తాడు. దీపం చేతబట్టుకుని, తాటి తోపు దాటిస్తాడు. అప్పటి నుండి వారి పరిచయం స్నేహబంధంగా మారుతుంది. శివనాథానికి ఏటి ఒడ్డూ, గురవడి పలకరింపూ నిత్యకృత్యమయిపోయాయి.

శివనాథం, తన సోమరి ఇల్లాలు శకుంతలతో సర్దుకుపోతూ ఉంటాడు. గురవయ్య పుట్టింట్లో ఉన్న పెళ్ళాన్ని కాపురానికి తీసుకురావడానికి మంచిరోజు చెప్పమంటాడు. శివనాథాన్ని తనకు తెలిసిన మంచి రోజు చెబుతాడు శివనాథం. పదిహేను రోజుల తరువాత ఏటి ఒడ్డుకు వెళ్ళిన శివనాథానికి గువడు ఎదురొస్తాడు. సంబరంగా, పోచాలును తీసుకొచ్చానని, అది మీరు పెట్టిన ముహూర్తబలమేనని గురవడు చెబుతాడు. గుడిసెకి తీసుకెళ్ళి మర్యాద చేస్తాడు. వారి కాపురం చూసి చాలా సంతోషిస్తాడు. శివనాథం.

ఇదిలా ఉండగా, దీపావళి నాడు చేతిలో పటాను పేలి, తీవ్రంగా గాయపడతాడు గురవడు. అతని చెయ్యి పూర్తిగా దెబ్బ తింటుంది. అతని భార్య పోచాలు కట్టెలు కొట్టి తెచ్చి, అమ్మి సంసారం నెట్టుకొస్తుంది. ఏడాది గిర్రున తిరిగింది. శివనాథం తండ్రి పోయాడు. తల్లి, ఇద్దరు తమ్ముళ్ళు అతని దగ్గర చేరుతారు. శివనాథం ఓ కొడుక్కి తండ్రి అవుతాడు. గురవడు పోచాలుకు ఇద్దరు ఆడపిల్లలు కవలలు పుడతారు.

ఓ రోజు ఉగాది నాడు పూర్ణం బూరెలు పొట్లం కట్టుకుని గురవడి గుడిసెకి బయలుదేరతాడు శివనాథం. తనకు బదిలీ అయ్యిందని, మరో నాలుగు రోజుల్లో వెళ్ళి పోవాలని గురవడికి చెబుతాడు. ఇరువురూ కన్నీళ్ళు పర్యంతమై వీడ్కోలు చెప్పుకుంటారు.

కొండమల్లెలు నిర్మలత్వానికి స్వచ్ఛతకు, స్వేచ్ఛకు చక్కని పరిమళానికి ప్రతీకలు.

ఈ కథలో గురవడు, పోచాలు దంపతులు కొండమల్లెలు వంటివారు. భావుకుడైన శివనాథం, సంధ్యా సమయంలో ఏటిగట్టుపై పేదతీరి, చీకట్లు కమ్మే సమయంలో వెనుదిరుగుతాడు. తాటి తోపు దగ్గరికి వచ్చేసరికి అతని మడమలో ఏదోగుచ్చుకుంటుంది. ఏదో పురుగు కరిచి ఉంటుందనుకుని, గావుకేక పెడ్తాడు. దాపునున్న గుడిసెల్లోంచి పిల్లా, పెద్దా అతని దగ్గరికొస్తారు. వారిలో ముందుగా గురవడు, శివనాథాన్ని సముదాయించి, దీపం వెలుగులో, అతని కాలిమడమలో దిగిన తుమ్మముల్లు పెరికివేసి, గుడిసెకి తీసుకెళతాడు. అతనికి మందురాసి సాగనంపుతాడు. అది మొదలు శివనాథం, గురవయ్యల మధ్య స్నేహం వెల్లివిరుస్తుంది. కష్టంలో ఉన్న వారికి స్నేహహస్తం అందించు అన్న సందేశం ఉంది ఇందులో.

ఇల్లాలిని కాపురానికి తీసుకొస్తాను. నాకో మంచి రోజు చూసి చెప్పండి అన్న గురవడితో అతని మనసు చిన్నబుచ్చడం ఇష్టం లేక శివనాథం, ఫలానా దశమి మంచిరోజు అని చెబుతాడు. అతను చెప్పిన నాడే బయల్దేరి వెళ్ళిన గురవడు తన భార్య పోచాలుని కాపురానికి తెస్తాడు. ఈ ప్రయత్నంలో అంతకు ముందు రెండు సార్లు నిరాశచెందిన గురవడికి ఈ సారి విజయం లభిస్తుంది. పంతులు గారంటే గురవడికి గౌరవం ఇనుమడిస్తుంది. కానీ అది కాకతాళీయమే. "ప్రియం పలుకు, హితంపలకు" అన్న పెద్దల మాటను పాటించిన శివనాథం, గురవయ్యకు ప్రీతికరంగా మాట్లాడాడు. అది గురవయ్యకు ఎంతో మేలు చేసింది.

'ఎదుటి వారికి సంతోషం కలిగే విధంగా మాట్లాడు' అనే సందేశం దాగి ఉంది ఈ ఘటనలో, దీపావళి నాడు చేతిలో టపాకాయ పేలి, చేయి దెబ్బతిని గురవడు మంచం పట్టాడు. పోచాలు. కట్టె పుల్లలు కొట్టి అమ్మి, సంసారం నెట్టుకొస్తోంది. అయినా, వారి ప్రేమానురాగాల్లో ఎక్కడా కొరత లేదు, వారి చిన్న చిన్న తగాదాల్లో చిలిపితనం తగ్గలేదు. పోచాలు తన తల్లిచ్చిన డబ్బుతో తనకు ధోవతికొన్నదని గురవడు, తన కష్టంతో తనకు, చీర, రవిక, దండ కడియం కొన్నాడని పోచాలు శివనాథం ముందు చాడీలు చెప్పుకున్నారు. వారి చాడీలు శివనాథానికి మధురంగా తోచాయి. ఉన్నదానిలోనే తృప్తి పొందు అన్న సందేశం కనిపిస్తోందీ సంఘటనలో.

శివనాథం చిన్న జీతగాడు. ఉన్నంతలో తృప్తి పొందాలన్నది అతని మతం. కానీ అతని భార్య శకుంతల పెద్ద పెద్ద కలలు కంటుంది. తన మేనమామ భార్యలా పొద్దెక్కిన తరువాత నిద్రలేవాలన్నది ఆమె కోరిక. తన అక్కలా, కట్టినచీర కట్టకుండా, ఆమెలా రెండు బీరువాల నిండా చీరలుండాలని, శకుంతల తపన. పగటి కలలు కనేవాడు చేతిలోని పేలపిండి ఒలకబోసుకున్నాడనే కథ ఇక్కడ వర్తిస్తుంది.

ఉగాది నాడు, శివనాథం, పూర్ణాలు పొట్లం కట్టుకుని గురవడి ఇంటికి వెడతాడు. వారి చేతిలో పెట్టి తినమంటాడు. పోచాలు గురవడికి ఇచ్చి తినమంటుంది. 'ఉన్న గంజి పిల్లలకి పోసి, నువ్వు ప్రొద్దున్న కూడా ఏమి తినలేదు. నువ్వే తిను" అంటాడు గురవడు. వారిలోని ఆప్యాయత త్యాగనిరతి చూచి, శివనాథానికి కళ్ళు చెమరుస్తాయి. ఇద్దరూ చెరిసగం తినండి అంటాడు. తనకి బదలీ అయిందని, నాలుగు రోజుల్లో వెళ్ళిపోవాలని శివనాథం చెప్పినప్పుడు గురవయ్య దంపతులు కన్నీళ్ళు పెట్టుకున్నారు.

Rahul Publications

## లఘు సమాధాన ప్రశ్న

**1. ఈ కథకు "కొండమల్లెలు" అన్న పేరులోని ఔచిత్యాన్ని వివరించండి.**

**జవాబు:**

కొండ ప్రాంతంలో పూసే ఈ మల్లెలు స్వేచ్ఛకు, స్వచ్ఛతకు, పరిమళానికి పెట్టింది పేరు. అటువంటి సహజ గుణాలు గల గిరిజనులను రచయిత్రి కొండమల్లెలు అని సూచించింది. ఈ కథలో అమాయకులు, కపటం లేని వారయిన పోచాలు, గురవయ్య కొండమల్లెల వంటి వారని రచయిత్రి భావం. ఈ శీర్షికలోని కథావస్తువు యొక్క సారాన్ని తెలపడం ద్వారా ఒక మంచి సందేశాన్ని ఇచ్చారు.

గురవడు పోచాలు దంపతులు కాయకష్టం చేసుకుని బ్రతికే శ్రామికులు. ఒక పూరి గుడిసెలో తృప్తిగా, నిరాడంబరంగా, అన్యోన్యంగా జీవించేవారు. ఉన్నదానితో తృప్తిపడి, పరస్పరం ఆదరాభిమానాలతో ఉంటూ, శివనాథం వంటి భావుకుడైన సహృదయుడికి ఆనందం కలిగించేవారు. అసూయ, దురాశ వంటి దుర్లక్షణాలు వారి దరిజేరవు. చీతిలో టపాసు పేలి చేయి చచ్చుపడిపోయినా, వారి ఆత్మస్థైర్యం దెబ్బతినలేదు. పిల్లల్ని గురవడు చూసుకుంటుంటే పోచాలు కట్టె పుల్లలమ్మి, సంసారం నెట్టుకొచ్చేది. ఉగాది పండుగనాడు కూడా, ఉన్నంతలో శుభ్రమైన బట్టలు కట్టుకుని, ఇంటి ముంగిట చక్కని ముగ్గులేసి, శివనాథానికి సంతోషం పంచారు.

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1. "అరిగి బద్దలయిపోతున్నాయి ఎవరికి పట్టింది."**

**కవి పరిచయం :** ఈ వాక్యం ఇల్లిందల సరస్వతీదేవి రచించిన "స్వర్ణకమలాలు" కథా సంపుటిలోని 'కొండమల్లెలు' కథానికి లోనిది

**సందర్భం :** చిరుద్యోగి అయిన శివనాథం భార్య, శివనాధాన్ని అర్థం చేసుకోకుండా భర్తకి పూర్తి వ్యతిరేకంగా ఉంటూ, ఎప్పుడూ చీరెలు, నగలు కావాలని గొడవ పడుతూ అంటున్న సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** శివనాథం చిన్న ఉద్యోగి భావుకుడు, సున్నిత మనస్కుడు. ఉన్నంతలో తృప్తి పడాలనే మనస్తత్వం కలవాడు. అతని ఇల్లాలు శకుంతల అతనికి పూర్తి వ్యతిరేకం. ఆమె కోర్కెలు గుర్రాలు. తన మేనమామ భార్యలా బారెడు పొద్దెక్కి లేవాలని ఆవిడ కోరిక. తన అక్కగారిలా తనకీ రెండు బీరువాల నిండా చీరలుండాలని, కట్టిన కోక కట్టక లుంగచుట్టి విసిరివేయాలని ఆవిడకి తీరని కోరిక. భర్తతో ఎపుడూ అతిశయోక్తులు చెబుతూ తన చేతికున్న గాజులు చూసుకుంటూ "అరిగి బద్దలయిపోతున్నాయి. ఎవరికి పట్టింది కనుక" అంటూ భర్తని నిత్యం సాధిస్తూ ఉంటుంది.

Rahul Publications

**2. "మీ దయ అండీ. మీరు మా గుడిసెకు రావాలండీ ఒకసారి"**

**కవి పరిచయం :** పై దానివలె

**సందర్భం :** కొండమల్లెలు కథానికలో శివనాథం దంపతులకే పూర్తి వ్యతిరేకం గురవాడు, పోచాలు దంపతులు వాళ్ళ జంటని, అన్యోన్యతనీ చూసి ఎంతో ఆనందపడుతుంటాడు. శివనాథం. శివనాథం ఒకసారి గురవడి భార్య పోచాలుని పుట్టింటి నుండి తీసుకురావడానికి ముహూర్తం చెబుతాడు. గురవడు తన భార్యను తీసుకువచ్చాక శివనాథంతో అన్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** శివనాథం చెప్పిన ముహూర్తానికి తన భార్య పోచాలుని తీసుకువస్తాడు. గురవడు. వాళ్ళిద్దరూ ఎంతో ఆనందంగా ఉంటారు. తమ సంతోషాన్ని పంతులు (శివనాథం)తో పంచుకోవటానికి "మీరే ముహూర్తం పెట్టారోగాని వెళ్ళగానే వెంటపంపారండి. అప్పటి నుండి కమ్మటి కూడు తింటున్నానండి? అంటూ గురవడు ఎంతో కృతజ్ఞతగా శివనాథంతో ఈ మాటలంటాడు.

# సాధారణ వ్యాసాలు

## 1. తెలంగాణ చారిత్రక సాంస్కృతిక వైభవం

ప్రతి సమాజానికి చరిత్ర, సంస్కృతి ఉంటాయి. చరిత్ర, సంస్కృతి అనే రెండూ సమాజాన్ని తీర్చిదిద్దుతాయి. చరిత్రనూ, సంస్కృతినీ తెలుసుకోవడం ద్వారా ఉత్తేజాన్ని, ప్రేరణను పొందవచ్చు.

### చరిత్ర

తెలంగాణలో ఆదిమ మానవులకు చెందిన క్రీ.పూ. 2000 ఏళ్ళనాటి శిలా సమాధులు అనేక ప్రాంతాల్లో ఉన్నాయి. నవీన శిలాయుగం నాటి రేఖాచిత్రాలు కన్పిస్తున్నాయి. ప్రాచీన గ్రంథాలలో క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికే 'తెలింగ' అనే పేరు కనిపించింది. తెలంగాణను పాలించిన మొదటి రాజవంశం 'శాతవాహనవంశం'. శాతవాహనుల నాటి మట్టి కోటల ఆనవాళ్ళు, కోటిలింగాల, కొండాపురం వంటి చోట్ల దొరికాయి. శాతవాహనుల తర్వాత విష్ణు కుండినులు, బాదామి చాళుక్యులు, వేములవాడ చాళుక్యులు పాలించారు. కాకతీయుల క్రీ.శ. 950 నుండి 1323 వరకు పాలించారు.

పద్మనాయకులు, బహమనీలు మొదలైనవారు 1686 వఱకూ పాలించారు. 1724 నుండి 1948 వఱకు తెలంగాణ నేలను 'అసఫ్‌జాహీలు' పాలించారు. గోండులు తమ మూలపురుషునిగా 'తెలింగం' అనే దేవతను చెప్పారు. ఈ "తెలింగ" శబ్దమే నేటి "తెలుగు" శబ్దానికి మూలం. తెల్లాపూర్, వెలిచర్ల శాసనాలలో తెలుంగణ, తెలంగాణ అనే పదాలు కన్పించాయి. తర్వాత 'తెలంగాణ' పదం బాగా ప్రచారమయ్యింది.

Rahul Publications

### తోటలు, చెరువులు

కాకతీయులు చెరువులను బాగా త్రవ్వించారు. ఆనాడు దీన్ని 'చెరువుల దేశం' అని పిలిచేవారు. 'బాగ్' అంటే తోట. తోటలు ఎక్కువగా ఉండడం వల్లనే హైదరాబాద్‌కు 'బాగ్‌నగర్' అని పేరు వచ్చింది. శాతవాహనుల కాలంలోనే, నిర్మల్ కత్తులు, పోచంపల్లి, గద్వాల పట్టు వస్త్రాలు ప్రపంచ ప్రసిద్ధి పొందాయి.

### సాహిత్యము

తెలుగులో తొలి ప్రాచీన కందపద్యాలు, 9వ శతాబ్ది నాటివి "బొమ్మల గుట్ట" శాసనంలో దొరికాయి. పంప మహాకవి తెలుగులో పద్యాలు రాశాడు. పాల్కురికి సోమన, 'వృషాధిపశతకం' అనే తొలి శతకాన్ని రాశాడు పాల్కురికి సోమన తెలంగాణ 'ఆదికవి'.

### గిరిజనులు – కళలు

తెలంగాణలో రుంజలు, బైండ్లు, ఒగ్గు కథ, శారద కథ, హరికథ, చిందుభాగోతం, గంగిరెద్దులు, బంజారా ప్రదర్శనలు, కళకళలాడాయి. బతుకమ్మ, బొడ్డెమ్మ, పీరీలు, దసరా, రంజాన్, ఉగాది, సంక్రాంతి వంటి పండుగలు

ఇక్కడ ఎన్నో సాగుతున్నాయి. పేరిణీ శివతాండవం, భజనలు, నిర్మల్ బొమ్మలు, కరీంనగర్ వెండి పనులు ప్రత్యేక గుర్తింపును పొందాయి.

**వీరుల సాహసగాథలు**

సమ్మక్క, సారక్క, సర్వాయిపాపన్న, కొమురంభీం బండి సాయన్న వంటి సాహసవీరుల గాథలు, కళారూపాలుగా విస్తరించాయి. చుక్క సత్తయ్య 'ఒగ్గుకథ', మిద్దెరాములు 'ఎల్లమ్మకథ', చిందు ఎల్లమ్మ 'చిందు' యక్షగానం' గుర్తింపు తెచ్చాయి.

**కోటలు**

ఇక్కడ గోల్కొండ, ఓరుగల్లు, రాచకొండ వంటి కోటలు ప్రసిద్ధి చెందాయి. వివిధ మతాలకు చెందిన రామప్ప, భద్రాచలం, కాళేశ్వరం, మక్కామసీదు, మెదక్ చర్చి వంటివి ప్రార్థనా స్థలాలుగా అలరారుతున్నాయి. వేయిస్తంభాలగుడి, చార్మినార్, సాలార్జంగ్ మ్యూజియం వంటి చారిత్రక ప్రదేశాలున్నాయి. కుంటాల, నిజాంసాగర్, నాగార్జునసాగర్ వంటి జలపాతాలూ, ప్రాజెక్టులూ ఉన్నాయి. నెహ్రూ జంతు ప్రదర్శశాల, 'పిల్లల మఱ్ఱి, వంటి సందర్శన స్థలాలూ ఉన్నాయి.

తెలంగాణలో అనేక భాషా ఉద్యమాలు, ఆంధ్ర మహాసభ, తెలంగాణ ఉద్యమం, హరితహారం వంటి ప్రజా ఉద్యమాలు సాగాయి. "మిషన్ భగీరథ", "మిషన్ కాకతీయ" వంటి పథకాలు ప్రజల మెప్పును పొందాయి. మనందరి తెలంగాణ, చరిత్రకూ, సంస్కృతికీ పుట్టినిల్లు. బంగారు తెలంగాణను మనం నిర్మించుకుందాం.

Rahul Publications

# ౭. యువత- జీవన నైపుణ్యాలు

దేశం అభివృద్ధి, ఆ దేశంలోని యువతీయువకుల శక్తి సామార్థ్యాల పై ఆధారపడి ఉంటుంది. మంచి సమాజ నిర్మాణములో యువత ప్రధానపాత్ర వహిస్తుంది. పదిమంది ఉక్కు, ఇనుము కండరాల యువకులతో, ఉన్నత సమాజాన్ని నిర్మింపవచ్చుచని వివేకానందస్వామి చెప్పారు. ప్రపంచంలో యువతీయుకులు ఎక్కువగా ఉన్న దేశం.

మన భారతదేశం. యువతీయువకుల జీవన నైపుణ్యాలను సంపాదిస్తే వారు దేవ భావినిర్ణేతలు అవుతారు. గొప్ప భవిత కోసం సమర్థులైన యువతీయువకులు తయారు కావాలని, “రూజ్‌వెల్టు” చెప్పాడు.

జ్ఞానాన్ని మంచిగా వినియోగపరచుకోవడానికి, జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. యువకులు, విద్యార్థులు, ప్రపంచంలో నవ సమాజ నిర్మాతలుగా తయారు కావడానికి వారు తప్పకుండా జీవన నైపుణ్యాలను అలవరచుకోవాలి. విద్యార్థులు సమకూర్చుకోవాలసిన జీవన నైపుణ్యాలను గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పింది.

**1. స్వీయ అవగాహన**

ప్రతి మనిషికీ తనపైన, తన సామర్థ్యం పైన ఒక అంచనా ఉండాలి. ‘తన లోపాల్ని తాను తెలిసికోవడమే పెద్ద విద్య’ అని దాశరథి చెప్పాడు. తమ బలాల్నీ బలహీనతలనూ సమీక్షించుకొని, లక్ష్యాన్ని ఏర్పరచుకొని, దాని సాధనకు మంచి దీక్షతో యువత కృషి చేయాలి.

**2. సహానుభూతి**

సాటి మనిషి కష్టాలపట్ల యువతకు సహానుభూతి ఉండాలి. యువత ఇతరుల సమస్యలకు వెంటనే స్పందించాలి.

**3. భావవ్యక్తీకరణ నైపుణ్యం**

మాటయే మనిషికి శాశ్వత ఆభరణం. మంచి మాటవల్ల ఎంతటి కార్యాలనయినా సాధించగలం. ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందడానికీ, వ్యాపార సంబంధాలు బాగుపరచుకోడానికీ, త్వరగా కార్యాలు సాధించుకోడానికీ, ‘భావవ్యక్తీకరణ నైపుణ్యం’ ఉపయోగిస్తుంది. కాబట్టి యువత ప్రియంగా, హితంగా, అంగీకార యోగ్యంగా, ప్రశాంతంగా మాట్లాడే నైపుణ్యాన్ని సంపాదించాలి.

**4. భావోద్వేగాల నియంత్రణ**

యువత భావోద్వేగాలనూ, ఆగ్రహాన్నీ, ఆవేశాన్నీ అదుపులో పెట్టుకోవాలి. ఓపికతో, సందర్భానుగుణంగా నడచుకోవాలి.

**5. సమస్యను అధిగమించే నైపుణ్యం**

సమస్యలు వచ్చినప్పుడు ఆలోచించి తగిన పరిష్కారాన్ని తెలిసికోవాలి. నిరాశ, నిస్పృహ, ఒత్తిడి పనికిరావు. ఆవేశంతో ఆత్మహత్యలు చేసికోరాదు. స్నేహితులతోనూ, పెద్దలతోనూ ఆలోచించి, కష్టసుఖాలను సమంగా స్వీకరించే గుణాన్ని అవర్చుకోవాలి.

6. **నిర్ణయం తీసుకొనే నైపుణ్యం:** ఆలస్యం లేకుండా సరైన సమయంలో సరైన మంచి నిర్ణయం తీసుకోవాలి.

7. **విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యం:** యువత విమర్శనాత్మకంగా ఆలోచించాలి. శాస్త్రీయంగా ఆలోచించాలి. తార్కిక అవగాహనతో తమ అనుభవాల ఆధారంగా ఆలోచించాలి.

8. **సృజనాత్మక ఆలోచనా నైపుణ్యం:** యువతలో అనుకరణ ధోరణి పోవాలి. ప్రతి విషయాన్నీ, ఆలోచించి నిర్ణయించాలి.

యువతీయువకులు, పరోపకార దృష్టినీ, దేశభక్తినీ అలవాటు చేసుకుంటే వారు ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు.

Rahul Publications

# 3. యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావం

'ఇంటర్‌నెట్' మన పనిలో బరువును తగ్గించింది. కాని మనుషుల మధ్య దూరాన్ని పెంచుతోంది. ఒకప్పుడు ఉత్తరాలూ, టెలిఫోన్లూ, సమాచారాన్ని వేగంగా మనకు అందించలేకపోయినా, ఆనాడు ఒత్తిడి లేని జీవితం ఉండేది. ఇప్పుడు సెల్‌ఫోన్లు మన శరీరంలో భాగం కాగా, 'టివి' ఇంట్లోని వస్తువుగా మారింది. ఫోన్లు, వీడియో కాల్స్, మన మధ్య దూరాన్ని తగ్గించాయి. కాని అనుబంధాలను మాయం చేశాయి.

ఎక్కువ జనాభా ఉన్న మనదేశంలో ఆధునిక సమాచార వ్యవస్థ వల్ల లాభనష్టాలు రెండూ కలసి ఉన్నాయి. ఇప్పుడు వాట్సప్, యూట్యూబ్, ట్విట్టర్ వంటి మాధ్యమాల వల్ల, మంచి జ్ఞానంతోపాటు, అనవసర విషయాలకు ప్రాధాన్యం, ఎక్కువయ్యింది. 'ఫోన్లు' వల్ల ఇప్పుడు అన్నీ తెలుసుకొనే సౌకర్యం కలిగింది. కాని దీనిలో 'మంచీ-చెడూ' రెండూ ఉన్నాయి.

1973లో 'మార్టిన్ కూపర్' "మొబైల్ ఫోను"ను అందుబాటులోకి తెచ్చాడు. 1977లో పర్సనల్ కంప్యూటర్ వచ్చింది. 21వ శతాబ్దంలో ఈ మొబైలులో కొత్త ఫీచర్స్ అందుబాటులోకి వచ్చాయి. ఈ ఫోన్లకు ఇంటర్నెట్ తోడు కావడంతో, ప్రపపంచం నేడు ఫోన్లోకి వచ్చింది. 'ఇందులో లేనిది ప్రపంచంలోలేదు' అన్న స్థితికి నేడు చేరుకొన్నాం. ఇక్కడే అసలు సమస్య వచ్చింది.

అవసరమైన, అనవసరమైన సమాచారం అంతా ఒకేచోట ఉండడంవల్ల సమాజంలో అనేక చెడు. ప్రభావాలకు దారి ఏర్పడింది. నెట్ ద్వారా వివేకాంద, ఝాన్సీ రాణి వంటి మహాత్ముల చరిత్రలు మనకు అందుతున్నాయి. మనుష్యులు చెడువైపు త్వరగా ఆకర్షితులు అవుతారు. నేడు ప్రజలు సెల్‌ఫోన్‌లోని 'సోషల్ మీడియా' అనే బంధంలో చిక్కుకున్నారు. చుట్టుప్రక్కలవారితో తనతో, ప్రకృతిలో సంబంధాన్ని పోగొట్టుకున్నారు.

ఇప్పుడు మనం రైలు, బస్సు ఎక్కితే, పూర్వంలా ఎవరూ ప్రక్కవాడితో మాట్లాడడం లేదు. ఫోన్‌లో తలదూర్చి కూర్చుంటున్నారు. మానవ సంబంధాలు దెబ్బతింటున్నాయి. అలాగే ఇళ్ళల్లో, మనుష్యులు అస్తమానూ కంప్యూటర్‌లోనో, ఫోన్‌లోనో తలపెట్టి ప్రక్కవారిని చూడడం లేదు. కదలకుండా వారు కూర్చోడం వల్ల ఊబకాయం, చెక్కర వ్యాధి వంటి వ్యాధులు కొని తెచ్చుకుంటున్నారు. ఆటలు లేకపోవడంతో, శారీరక వ్యాయామం లేకుండా పోయింది.

ఇప్పుడు "వర్చువల్" మీటింగ్సుతోనే, పెళ్ళిళ్ళు, అంత్యక్రియలు కూడా ఇంటర్నెట్‌లో చూసే దుస్థితి వచ్చింది. అనవసరమైన చెత్త సమాచారాన్ని పంపి, కొందరు ఇతరులకు తలనొప్పి పుట్టిస్తున్నారు. నమ్మకం లేని అసత్య సమాచారాలతో డబ్బు సంపాదించే వ్యక్తులు బయలుదేరారు. అబద్ధపు వార్తల్ని పంపి, కుల, మత ద్వేషాలు రెచ్చగొడుతున్నారు.

ఒకనాడు మనవాళ్ళు ఎన్నో పద్యాలూ, శ్లోకాలూ బట్టీ పట్టి చదువగలిగేవారు. శతక పద్యాలు పిల్లలు సైతం వల్లెవేసి చదివేవారు. ఇప్పుడు "ఇంటర్నెట్" సమాచారం తప్ప, తమ శక్తితో ఎవరూ గుర్తు పెట్టుకోడం లేదు. అలాగే "అశ్లీల వెబ్‌సైట్లు" సమాజంలో అత్యాచారాలకు కారణం అవుతున్నాయి. యువకులు ఫోన్లకూ, కంప్యూటర్లకూ అతుక్కు పోతున్నారు. దీనివల్ల శరీర శ్రమ తగ్గి, వారి మెదళ్ళు మొద్దుబారిపోతున్నాయి.

బియ్యంలో రాళ్ళను ఏరిపారివేసినట్లు ఈ మాధ్యమాలలోని అనవసర సమాచారాన్ని తొలగించి, 'మంచి - చెడు' అనే వివేకంతో ఈ మాధ్యమాలను తమ జ్ఞానానికి సాధనాలుగా మార్చుకోవాలి.

# 4. జాతీయ విపత్తులు

అకస్మాత్తుగా వచ్చే ఉపద్రవంతో కూడిన సంఘటననే 'విపత్తు' అంటారు. దీనివల్ల ఎక్కువగా ఆస్తి, ప్రాణాలకు నష్టం వస్తుంది. విపత్తులు కల్గిన ప్రాంతంలో సామాజిక, ఆర్థిక రాజకీయ దుష్ఫలితాలు సంభవిస్తాయి. విపత్తుల వల్ల సాధారణ జీవితానికి అంతరాయం కల్గుతుంది.

**విపత్తు లక్షణాలు**

1. ఆకస్మికంగా కలగడం
2. వేగంగా విస్తరించడం
3. ప్రజల జీవనోపాధి దెబ్బతినడం
4. ప్రకృతి వనరులను ధ్వంసం చేయడం

విపత్తులు సహజంగానూ, మనిషి, తప్పులవల్లనూ, సంభవిస్తాయి. భూకంపాలు, వరదలు, తుఫానులు, అంటువ్యాధులు వంటివి, సహజమైన విపత్తులు. యుద్ధాలు, అణుప్రమాదాలు, ఉగ్రవాద దాడులు, రసాయన విస్ఫోటనాలు వంటివి, మానవ తప్పిదాల వల్ల వచ్చే విపత్తులు. మనదేశంలో కొన్ని ప్రాంతాల్లో తరచుగా ఈ విపత్తులు సంభవిస్తున్నాయి.

**మనదేశంలో వచ్చిన విపత్తులు**

1. భోపాల్ గ్యాస్ దుర్ఘటన
2. ఉత్తర కాశీ భూకంపం
3. లాతూర్ భూకంపం
4. దివిసీమ ఉప్పెన
5. దక్షిణ కోస్తాలో సునామీ
6. నేటి కరోనా మహమ్మారి వంటి విపత్తులు మనదేశాన్ని బాధించాయి.

**విపత్తు నిర్వహణలో ప్రధానాంశాలు**

**విపత్తు నిర్వహణ**

విపత్తుల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడానికి మనిషి చేసే క్రమశిక్షణతో కూడిన ప్రయత్నాన్ని "విపత్తు నిర్వహణ" అంటారు.



Rahul Publications

1. సంసిద్ధత
2. ఉపశమన చర్యలు
3. సహాయక చర్యలు
4. పునరావాసం

అనేవి విపత్తు నిర్వహణలో ముఖ్యమైనవి. విపత్తు వచ్చినప్పుడు దాన్ని ఎదుర్కోడానికి అప్రమత్తంగా ఉండడమే సంసిద్ధత. విపత్తు ప్రభావాన్ని సాధ్యమైనంత వరకూ తగ్గించడానికిచేపట్టేచర్యలు, 'ఉపశమన చర్యలు'. ఆపదలో ఉన్నవారికి వెంటనే తిండి, బట్ట, వసతి, వైద్యం వటి అవసరాలను తీర్చడమే. 'సహాయక చర్య'. బాధితులకు ఋణాలు, వసతి, ఉపాధి అవకాశాలు కల్పించడమే 'పునరావాసం'.

వ్యవస్థను ఏర్పాటు చేశారు. విపత్తు నిర్వహణకు మానవ వనరులను అభివృద్ధి చేస్తూ, శిక్షణ పరిశోధనను ప్రోత్సహించడానికి, 'జాతీయ' విపత్తు నిర్వహణ పరిశోధన వ్యవస్థను ఏర్పాటు చేశారు. సహాయక చర్యలు చేపట్టటానికి, "విపత్తు స్పందన బలగాన్ని" రూపొందించారు. ఇవిగాక జాతీయ అగ్నిమాపక కళాశాల, పౌరరక్షణ కళాశాలనూ ప్రారంభించారు.

విపత్తులు వచ్చేవరకూ ఎదురు చూడకుండా, ముందుగా చర్యలు తీసుకుంటే కొన్ని ప్రాణాలను కాపాడుకోగలం. సరియైన ప్రణాళిక, శిక్షణ ఉంటే, విపత్తుల ద్వారా వచ్చే విధ్వంసాన్ని తగ్గించవచ్చు. మాస్కులు, శానిటైజర్లు వాడకం ద్వారా, కోవిడ్ 19 వ్యాధి తీవ్రతను తగ్గించగలిగాం.

**విపత్తు నిర్వహణకు తీసుకువాల్సినవి**

1. విపత్తు నిర్వహణపై పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు అవగాహన కల్గించాలి.
2. విపత్తుల విషయంలో తీసికోవల్సిన జాగ్రత్తలను గూర్చి ప్రభుత్వములు ప్రజలకు తెలపాలి.
3. ఈ విషయంలో పౌరులకు శిక్షణనివ్వాలి.
4. ప్రభుత్వాలన్నీ కలసి పనిచేసి ప్రజలకు సాయపడాలి.
5. ప్రజలు కూడా బాధ్యతగా మసలుకోవాలి.

ఈ విధంగా చేస్తే విపత్తులు నష్టాన్ని తగ్గించగలము.

Rahul Publications

# 5. నైతిక విలువలు

నైతిక విలువలు నిలుపుకోవడం అంటే నీతిబద్ధమైన, ధర్మబద్ధమైన జీవితాన్ని సాగించడం. నైతిక విలువలు మనిషి అభివృద్ధికీ, మనోవికాసానికీ, నిజమైన కొలబద్దలు. నైతిక విలువలను పాటించని వ్యక్తి జీవనం, పూలు పూయని ఉద్యానవనం. దేశ పౌరులందరూ, నైతిక విలువలను పాటిస్తే, ఆ దేశం నందనోద్యానవనం అవుతుంది.

జీవితంలో ఏది సంపాదించాలన్నా, మన మనస్సు నిర్మలంగా ఉండాలి. మనస్సు నిర్మలంగా ఉండాలంటే, మనం నైతిక విలువలను పాటిస్తూ జీవించాలి. నైతిక జీవనం వల్ల మనిషి జన్మ సార్థకం అవుతుందని మన వేద పురాణాలు, ఉపనిషత్తులు చెపుతున్నాయి. చరాచర జీవరాశికి భూమి ఆధారం అయినట్లే, సకల సద్గుణాలకూ శీలమే ముఖ్యమైనదని "బుద్ధ చరిత్ర" చెపుతోంది. ఉపనిషత్తులు చెపుతున్నాయి. చరాచర జీవరాశికి, భూమి ఆధారం అయినట్లే, సకల సద్గుణాలకూ శీలమే ముఖ్యమైనదని "బుద్ధ చరత్ర" చెపుతోంది.

సత్య నిష్ఠతో తల్లిదండ్రులయందు, గురువులందూ, సోదర మానవుల యందూ, దయ ప్రేమ కలిగి ఉండాలి. అసత్యం మాట్లాడరావు. అవినీతి ప్రోత్సహించరాదు. తోటి స్త్రీలను, స్వంత సోదరీమణులుగా గౌరవించాలి. నీవు నమ్మిన దైవాన్ని పూజించాలి. పిల్లలయందూ, అనాథలయందూ దయ కలిగి ఉండాలి. ఆపదలలో ఉన్నవారికి సాయం చేయాలి. దొంగతనానికి పాల్పడరాదు.

Rahul Publications

'సత్యం వద', 'ధర్మం చర' 'సత్యమేవ జయతే', 'ధర్మో రక్షతి రక్షితః' వంటి సూక్తుల సారాన్ని ఒంట పట్టించుకొని, నైతిక జీవనాన్ని గడపాలి. ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడాలి. మనకు గాంధీజీ, శ్రీరాముడు, హరిశ్చంద్రుడు, ధర్మరాజు వంటి వారి జీవిత చరిత్రలు ఆదర్శం కావాలి. మత విద్వేషం పనికిరాదు. భాషా మత దురభిమానాలు విడిచిపెట్టాలి. మాతృభూమిని ప్రేమించాలి.

త్రికరణశుద్ధిగా సత్యాన్ని పాటించాలి. హింసా మార్గాన్ని విడిచిపెట్టాలి. మదర్ థెరిసా వలె పరోపకారం, సేవ చేయాలి. విద్యార్థులు గురువులనూ, తల్లిదండ్రులనూ గౌరవించాలి. అవినీతిపరులను ఎప్పుడూ ప్రోత్సహించకూడదు. అవినీతిని ఖండించాలి.

సత్ప్రవర్తనతో, సమాజ హితాన్ని కోరుతూ, ధర్మబద్ధంగా జీవించాలి. నైతిక విలువలను పెంపొందించుకోడానికి విద్యార్థి దశ ప్రధానమైనది. తల్లిదండ్రులూ, గురువులూ పిల్లలలో సత్ప్రవర్తనకు ప్రోత్సాహం కల్పించాలి. నైతిక విలువలను పాటించే వారిని అభినందించాలి. మంచి నీతి నియమాలతో జీవించిన ఆదర్శ పురుషుల జీవితచరిత్రలను, బాల బాలికలకు నిత్యం బోధించాలి. నైతిక విలువలను పాటించే దేశం ప్రపంచ ప్రఖ్యాతిని పొందుతుంది.

మన భారతదేశం ఖ్యాతికి మూలకారణం మన ప్రాచీన మహర్షుల, ప్రభువుల నైతిక ధుర్మవర్తనమే. శ్రీరాముని నైతిక ధర్మ ప్రవర్తనయే, రామాయణం విశిష్టత. 'రామో విగ్రహవాన్ ధర్మః' అన్నారు. ప్రతి భాతీయుడు ఒక శ్రీరాముడు కావాలి. ఒక గాంధీజీ కావాలి. మన జాతిపిత గాంధీజీ, 'నైతిక విలువలకు' నిలువుటద్దం వంటివాడు.

Rahul Publications

# వ్యాకరణ దర్శనం

## ఛందస్సు

**1. ఉత్పలమాల:**

1) ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి. ప్రతి పాదంలోనూ భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలు వరుసగా ఉండాలి.

2) ప్రతి పాదంలోనూ 10వ అక్షరం 'యతి' మైత్రి పాటించాలి.

3) నాలుగు పాదాల్లో ప్రాస నియమం తప్పక పాటించాలి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| భ | ర | న | భ | భ | ర | వ |
| UII | UIU | III | UII | UII | UIU | IU |
| అక్కట | లాతులై | నcబగ | త్రైనను | జంపగ | కోరనే | లయొం |

**గమనిక**

1) మొదటి అక్షరమైన 'అ'కును 10వ అక్షరమైన 'త్రై'లోని 'ఐ'కును యతిమైత్రి.

2) 'క్క' అనే హల్లు ప్రాసాక్షరములు.

Rahul Publications

**2. చంపమాల:**

1) ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి. ప్రతి పాదంలోనూ న, జ, భ, జ, జ, జ, ర అనే గణాలు వరుసగా ఉండాలి.

2) ప్రతి పాదంలోనూ 11వ అక్షరం 'యతి' మైత్రి పాటించాలి.

3) నాలుగు పాదాల్లో ప్రాస నియమం తప్పక పాటించాలి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| న | జ | భ | జ | జ | జ | ర |
| III | IUI | UII | IUI | IUI | IUI | UIU |
| పగయ | దగించు | టెంతయు | శుభంబ | దిలెస్స | యడంగు | నేపగం |

**గమనిక**

1) మొదటి అక్షరమైన 'ప'కును 11వ అక్షరమైన 'భం'కును యతిమైత్రి.

2) 'గ' అనే హల్లు ప్రాసాక్షరములు.

**3. శార్దూలము:**

1) ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి. ప్రతి పాదంలోనూ మ,స, జ, స, త, త, గ అనే గణాలు వరుసగా ఉంటాయి.

2) ప్రతి పాదంలోనూ 13వ అక్షరం 'యతి' మైత్రి పాటించాలి.

3) అన్ని పాదాల్లో ప్రాస నియమం తప్పక పాటించాలి.

| మ | స | జ | స | త | త | గ |
|---|---|---|---|---|---|---|
| UUU | IIU | IUI | IIU | UUI | UUI | U |
| ఆదుర్యో | ధనుంండం | తమాత్ర | మునుజే | యంజాల | డోకాని | పెం |

**గమనిక**

1) మొదటి అక్షరమైన 'ఆ'కును 13వ అక్షరమైన 'యం'కును యతిమైత్రి.

2) 'ద' అనే హల్లు ప్రాసాక్షరములు.

**4. మత్తేభము:**

1) ఈ పద్యంలో నాలుగు పాదాలు ఉంటాయి. ప్రతి పాదంలోనూ వరుసగా స, భ, ర, న, మ, య, వ అనే గణాలుండాలి.

2) ప్రతి పాదంలో మొదటి అక్షరానికి 14వ అక్షరానికి 'యతి' మైత్రి పాటించాలి.

3) అన్ని పాదాల్లో ప్రాస నియమం తప్పక పాటించాలి.

| స | భ | ర | న | మ | య | వ(లగ) |
|---|---|---|---|---|---|---|
| IIU | UII | UIU | III | UUU | IUU | IU |
| సుతువా | దైవిన | యంబుసే | కొనక | యేచొప్పుం | దగంజె | ప్పకా |

**గమనిక**

1) మొదటి అక్షరమైన 'సు'కును 14వ అక్షరమైన 'చొ'కును యతిమైత్రి.

2) 'త' అనే రెండవ అక్షరము ప్రాసాక్షరములు.

Rahul Publications

**5. ఆటవెలది:**

1) ఇందులో నాలుగు పాదాలు ఉంటాయి.
2) మొదటి, మూడవ పాదాల్లో వరుసగా మూడు సూర్యగణాలు, రెండు ఇంద్రగణాలు ఉంటాయి.
3) రెండవ, నాలుగవ పాదాల్లో వరుసగా ఐదు సూర్యగణాలు ఉంటాయి.
4) ప్రతిపాదంలోని మొదటి అక్షరానికీ, నాలుగవ గణం యొక్క మొదటి అక్షరానికీ యతిమైత్రి పాటించాలి.
5) ప్రాసయతి చెల్లుతుంది.
6) ప్రాస నియమం ఉండదు.

**ఉదాహరణకు**

| | | | | |
|---|---|---|---|---|
| న (సూర్య) | న (సూర్య) | గల (సూర్య) | తగణం (ఇంద్ర) | రగణం (ఇంద్ర) |
| III | III | UI | UUI | UIU |
| క్రలహ | మగుట | లక్ష్మిఁ | గావించుఁ | బ్రాణహా |
| న (సూర్య) | గల (సూర్య) | గల (సూర్య) | గల (సూర్య) | గల (సూర్య) |
| III | UI | UI | UI | UI |
| నియును | జేయు | నింత | నిక్కు | వంబు |

Rahul Publications

**గమనిక**

1) మొదటి పాదములో మొదటి అక్షరం 'క'కు, నాల్గవగణం మొదటి అక్షరం 'గా'కు యతిమైత్రి.
2) రెండవ పాదములో మొదటి అక్షరము 'ని'కి , నాల్గవ గణం మొదటి అక్షరం 'ని'కి యతిమైత్రి.

**6. తేటగీతి:**

1) ఇందులో నాల్గు పాదాలుంటాయి. ప్రతి పాదంలో వరుసగా ఒక సూర్యగణం, రెండు ఇంద్రగణాలు, మళ్లీ రెండు సూర్యగణాలు ఉంటాయి. అనగా ప్రతి పాదంలో అయిదు గుణాలుంటాయి.
2) ప్రతిపాదంలోని మొదటి అక్షరానికీ, నాల్గవ గణం యొక్క మొదటి అక్షరానికీ యతిమైత్రి.
3) ప్రాస యతి పాటించవచ్చును.
4) ప్రాస నియమం లేదు.

| | | | | |
|---|---|---|---|---|
| న (సూర్య) | నలము (సూర్య) | భ (ఇంద్ర) | గల (సూర్య) | గల (సూర్య) |
| III | III | UI | UUI | UIU |
| కుటిల | మతులవి | నీతులు | క్రూర | కర్మ |

**గమనిక**

పై పద్యపాదములో మొదటి అక్షరము 'కు' కును, నాల్గవ గణము మొదటి అక్షరమైన 'క్రూ' కును యతిమైత్రి.

**7. ద్విపద:**

1) ద్విపదలో రెండు పాదాలుంటాయి. ప్రతి పాదంలో వరుసగా మూడు ఇంద్రగణాలు తరువాత ఒక సూర్యగణం ఉంటాయి.

2) ప్రతి పాదంలో మొదటి అక్షరానికి, 3వ గణంలో మొదటి అక్షరానికి యతిమైత్రి ఉండాలి.

3) ప్రాసనియమం ఉండదు. ప్రాసయతి ఉండదు.

**ఉదాహరణ**

| | | | |
|---|---|---|---|
| ని క్కంపు | టాకలి | నీకులే | దేని |
| UUI | UII | UIU | UI |
| త | భ | ర | హ |

ఈ పద్యపాదంలో మొదట తగణం, భగణం, రగణం అనే మూడు ఇంద్రగణాలు, ఆ తరువాత హగణమనే సూర్యగణం ఉన్నాయి. 1–3 గణాల మొదటి అక్షరాలకు యతిమైత్రి ఉంది (ని – నీ) ప్రాసస్థానంలో ద్విత్వకకారం (క్క) ఉంది. కనుక ఇది ద్విపద పద్యపాదం.

**8. సీసము:**

1) సీస పద్యంలో నాలుగు పాదములు ఉంటాయి.

2) ప్రతి పాదమునందును 6 ఇంద్ర గణములు, 2 సూర్య గణములు ఉంటాయి.

3) 1, 3 గణముల మొదటి అక్షరములకూ, అదే విధంగా 5, 7 గణముల మొదటి అక్షరములకూ, యతిమైత్రి పాటించాలి.

4) ప్రాసయతి పాటింపవచ్చు ప్రాసనియమము ఉండదు.

5) నాలుగు పాదముల చివర, తేటగీతి గాని, ఆటవెలది కాని చెప్పవలెను. దీనినే ఎత్తుగీతి అంటారు.

**ఉదాహరణకు**

| | | | |
|---|---|---|---|
| ర (ఇంద్ర) | త (ఇంద్ర) | సలము (ఇంద్ర) | సలము (ఇంద్ర) |
| UIU | UUI | IIUI | IIUU |
| బ్రాహ్మణా | చారంబు | పరిహాస | కముసేయు |

| ర (ఇంద్ర) | సలము (ఇంద్ర) | గల (సూర్య) | న (సూర్య) |
|---|---|---|---|
| U I U | I I U I | U I | I I I |
| అగ్నిహో | త్రవిధాన | మన్న | నలుగు |

**గమనిక**

1) మొదటి పాదములో 'బ్రా' అనే మొదటి లక్షరానికి, మూడవ గణం మొదటి అక్షరమైన 'ప'కు యతిమైత్రి చెల్లింది.

2) రెండవ పాదములో 'అ' అనే మొదటి అక్షరానికీ, మూడవ గణం మొదటి అక్షరం 'అ'కు యతిమైత్రి.

**9. కందము:**

1) కంద పద్యమునకు, నాలుగు పాదములు ఉంటాయి.

2) 1, 2 పాదములను పూర్వార్థమనీ 3, 4 పాదములను ఉత్తరార్థమనీ అంటారు.

3) 1, 3 పాదములలో మూడేసి గణములు, 2, 4 పాదములలో ఐదేసి గణముల చొప్పున, పద్యమునందు మొత్తము 16 గణములు ఉంటాయి.

4) ఈ గణములన్నియు నల, గగ, భ, జ, స అను గణములచే పూరించాలి.

5) 1, 3 పాదములలో యతి ఉండదు.

6) 2, 4 పాదములలో మొదటి, నాల్గవ గణముల మొదటి అక్షరాలకు యతిమైత్రి పాటించాలి.

7) ప్రాస నియమము ఉండాలి.

8) ప్రాసయతి ఉండదు.

9) 2, 4 పాదముల చివర, గురువు తప్పక ఉండాలి.

10) బేసి గణములలో అనగా 1, 3, 5, 7 గణములలో 'జ' గణము ఉండరాదు.

11) 6వ గణము 'జ' గణము కాని, నలము కాని తప్పక ఉండాలి.

**ఉదాహరణకు**

| గగమ | నలము | గగము |
|---|---|---|
| U U | I I I I | U U |
| ఈపు | ట్టువునకు | పొందు |

Rahul Publications

| గగము | స | జ | నలము | గగము |
|---|---|---|---|---|
| U U | I I U | I U I | I I I I | U U |
| క్ష్మాపా | లుదుని | న్నుసూపి | చనియెను | హాత్మా |

**గమనిక**

1) రెండవ పాదములోని మొదటి అక్షరము 'క్ష్మా'కు అదే పాదంలోని నాల్గవ గణము మొదటి అక్షరమైన 'చ'కు యతిమైత్రి.

2) ప్రాసాక్షరము 'ప' అనే హల్లు, రెండు పాదాల్లో ఉంది. ప్రాస నియమము కలదు.

**10. ఉత్సాహము**

1) ఉత్సాహము అనే పద్యంలో నాలుగు పాదాలుంటాయి. ప్రతి పాదంలో వరుసగా ఏడు సూర్యగణాలు, తరువాత ఒక గురువు ఉండాలి.

2) పాదంలోని మొదటి అక్షరానికి ఐదవ గణంలోని మొదటి అక్షరానికి యతిమైత్రి ఉంటుంది.

3) ప్రాసనియమం ఉంటుంది.

**ఉదాహరణ**

| ధరణి | నాథ | వినుము | మధుర | ధార | లెల్ల | ప్రొద్దు | నున్ |
|---|---|---|---|---|---|---|---|
| I I I | U I | I I I | I I I | U I | U I | U I | U |
| న | హ | న | వ | హ | హ | హ | గ |

ఈ పద్యపాదంలో వరుసగా 7 సూర్యగణాలు తరువాత ఒక గురువు ఉంది 1-5 గణాలు మొదటి అక్షరాలకు యతిమైత్రి ఉంది (ధ - ధా) ప్రాస స్థానంలో ర కారం ఉంది. కనుక ఇది ఉత్సాహ పద్యం.

Rahul Publications

**11. తరళము:**

1) తరళంలో నాలుగు పాదాలుంటాయి. ప్రతి పాదంలో న, భ, ర, స, జ, జ, గ అనే గణాలుంటాయి.

2) 12వ అక్షరం యతిస్థానం 1, 12 అక్షరాలకు యతిమైత్రి ఉండాలి.

3) ప్రాసనియమం ఉంటుంది. ప్రాసయతి ఉండదు.

**ఉదాహరణ**

| కనక | భూధర | యామికో | త్తమకం | జపుంజ | సుహృత్త | మా |
|---|---|---|---|---|---|---|
| I I I | U I I | U I U | I I U | I U I | I U I | U |
| న | భ | ర | స | జ | జ | గ |

ఈ పద్యపాదంలో న, భ, ర, స, జ, జ, గ - అనే గణాలున్నాయి. 1-12 అక్షరాలకు యతిమైత్రి పాటించబడింది (క-కం). ప్రాస స్థానంలో నకారం ఉంది. కనుక ఇది తరళము.

**12. స్రగ్ధర:**

1) స్రగ్ధర పద్యంలో నాలుగు పాదాలుంటాయి. ప్రతి పాదంలో మ, ర, భ, న, య, య, య అనే గణాలుంటాయి.

2) ప్రతి పాదంలోను మొదటి అక్షరానికి 8, 15 అక్షరాలకు యతిమైత్రి ఉండాలి.

3) ప్రాసనియమం ఉంటుంది. ప్రాసయతి చెల్లదు.

**ఉదాహరణ**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| గాండ్జీవ | జ్యారవం | బుత్కట | మయిపె | లుచంగ్ర | మ్మినన్ భీ | ము బాహా |
| UUU | UIU | UII | III | IUU | IUU | IUU |
| మ | ర | భ | న | య | య | య |

ఇందులో మ, ర, భ, న, య, య, య అనే గణాలున్నాయి. మొదటి అక్షరానికి 8, 15 అక్షరాలకు యతిమైత్రి ఉంది. (గాం-త్క-గ్ర) ప్రాసలో ండకారముంది. కనుక ఇది స్రగ్ధర పద్యం.

Rahul Publications

## FACULTIES OF ARTS COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

**B.A, B.Com, B.Sc, B.B.A & B.S.W. II Year - IV Semester Examination**

**Model Paper - I**

# తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

**భాగం - ఎ** **(5 × 4 = 20 Marks)**

**సూచన :** ఏదేని ఐదు ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.

**1. ఉత్తముల మహిమ నీరు కొలది తామర సుమ్మీ - (సందర్భసహిత వ్యాఖ్య రాయండి).**

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 12, Q.No. 6.

**2. దైవ యోగ మది ఎటుగలదో - (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి).**

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 29, Q.No. 5.

**3. దివ్య వైకుంఠ పదవి సాధింపవచ్చు - (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి)**

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 36, Q.No. 1.

**4. మాయ, మమత లేని కాయము కట్టెల చేటు - (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి)**

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 45, Q.No. 4.

**5. సుందర వధూ కదూష్న పరీరంభముల రసింపను - (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి)**

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 54, Q.No. 3.

Rahul Publications

**6. రేచెర్ల గోత్రాల కీచురాళ్ళే పాడు – (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి)**

**జవాబు :**

యూనిట్–2, పేజీ నం. 69, Q.No. 4.

**7. గ్రామ నామాల కథా, కమామిషు తెల్పండి?**

**జవాబు :**

యూనిట్–3, పేజీ నం. 86, Q.No. 1.

**8. "కొండమల్లెలు" అన్న పేరులోని ఔచిత్యాన్ని వివరించండి?**

**జవాబు :**

యూనిట్–3, పేజీ నం. 93, Q.No. 4.

**<u>భాగం – బి</u>** **(5 × 12 = 60 Marks)**

Rahul Publications

9. ఈ క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థ తాత్పర్యాలు రాయండి.

**(అ) వైకుంఠబున నొక్కనాడుతులితైశ్వర్యుండు విష్ణుడు నా**
**శీక ప్రోద్భవ ముఖ్య దేవగణముల్ సేవింప, యోగీశ్వరా**
**నీకంబుల్ నిగమాంత సూక్తులను వర్ణింపగ, నోడ్డోలగం**
**బై కూర్చుండె మహాసభన్, సదవన వ్యాపార పారీణుడై**

**జవాబు :**

యూనిట్–1, పేజీ నం. 3, Q.No. 1.

(లేదా)

**(ఆ) కనుగవకెంపు బార మది కళ్వళమంతకు బెంపుదేర హె**
**చ్చిన తమి మీర జెక్కువగ చెమ్మట జారప్రలంబవైరిపై**
**తన కసిదీర పట్టువిడి తాలిమి దూర సదోషభీషణా**
**నన మలరార నాకమలనాభుని చెంతకు జేరి యిట్లనెన్**

**జవాబు :**

యూనిట్–1, పేజీ నం. 18, Q.No. 1.

**10. (అ) "వాగ్దాన భంగం" పాఠ్యభాగ సారాంశంను వివరించండి?**

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 16, Q.No. 1.

(లేదా)

**(ఆ) మనిషి ఎలా బ్రతకాలని కాళోజి వివరించాడు?**

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 43, Q.No. 1.

**11. (అ) తెలుగు భాషకు బ్రౌన్ చేసిన సాహిత్యసేవను గూర్చి వ్రాయండి?**

**జవాబు :**

యూనిట్-3, పేజీ నం. 78, Q.No. 1.

(లేదా)

**(ఆ) మన గ్రామ నామాలు పాఠ్య భాగ సారాంశను వివరించండి?**

**జవాబు :**

యూనిట్-3, పేజీ నం. 84, Q.No. 1.

Rahul Publications

**12. (అ) " నివురు తొలగిన నిప్పు" కథానికలో పోల్కంపల్లి శాంతాదేవి ఏ విధమైన సందేశాన్ని అందించారు?**

**జవాబు :**

యూనిట్-3, పేజీ నం. 87, Q.No. 1.

(లేదా)

**(ఆ) " కొండమల్లెలు" అన్న పేరులోని ఔచిత్యాన్ని వివరించండి?**

**జవాబు :**

యూనిట్-3, పేజీ నం. 93, Q.No. 1.

**13. (అ) చంపకమాల, కందం, ఆటవెలది ఛందస్సుల లక్షణాలను సోదాహరణంగా వివరించండి?**

**జవాబు :**

పేజీ నం. 104, 106, 108 Q.No. 2, 5, 9.

(లేదా)

**(ఆ) క్రింది పద్యపాదాలలోని ఛందస్సును గుర్తించి (గణ విభజన చేసి) లక్షణాలను రాయండి.**

**1. కనకభూధరయామికోత్తమకంజపుంజసుహృత్తమా**

**జవాబు :**

పేజీ నం. 109, Q.No. 11.

**2. కలహమగుటలక్ష్మిఁగావించుఁబ్రాణహో**

**జవాబు :**

పేజీ నం. 106, Q.No. 5.

Rahul Publications

FACULTIES OF ARTS COMMERCE, SCIENCE,
MANAGEMENT & SOCIAL SCIENCE

## B.A, B.Com, B.Sc, B.B.A & B.S.W. II Year - IV Semester Examination

## Model Paper - II

## తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

**భాగం - ఎ** **(5 × 4 = 20 Marks)**

**సూచన :** ఏదేని ఐదు ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.

**1. నొడ్డోలగంబై కూర్చుండె మహాసభన్, సదవన వ్యాపార పారీణుడై - (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి)**

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 10, Q.No. 1.

**2. కన్నెనీయక వర్ధిల్లు డన్నలారా ! - (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి).**

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 30, Q.No. 9.

**3. ఈ ఆర్తి ఏ సాధాంతరాలకు పయనించగలదు? - (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి)**

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 56, Q.No. 7.

**4. అది వెలమలకు ఆట! - (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి)**

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 68, Q.No. 3.

**5. "In thirty years & raised it to life - (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి)**

**జవాబు :**

యూనిట్-3, పేజీ నం. 82, Q.No. 1.

**6.** **అరిగి బద్దలయి పోతున్నాయి ఎవరికి పట్టింది? - (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి)**

**జవాబు :**

యూనిట్-3, పేజీ నం. 94, Q.No. 1.

**7.** **" నా దేశాన్ని గూర్చి పాడలేను.**

**ఈ విపంచికకు శ్రుతి కలపలేను" - కవి తిలక్ దేశభక్తి ప్రశార్థకమా?**

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 52, Q.No. 1.

**8.** **"నివురు తొలగిన నిప్పు" కథానికలోని కథానాయకుడు రమణ వ్యక్తిత్వాన్ని తెలపండి?**

**జవాబు :**

యూనిట్-3, పేజీ నం. 89, Q.No. 1.

**<u>భాగం - బి</u>** **(5 × 12 = 60 Marks)**

9. ఈ క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థ తాత్పర్యాలు రాయండి.

**(అ) కదు బ్రావీణ్యధురీణుడీత దయినన్, గాంధర్వ సంపూర్తినె**
**లైడ బ్రఖ్యాతి వహించు నాకు, నకటా! యీ తుంబురుండింత యె**
**క్కడంగా గానము నేటిదాక, నీని సంక్షోభించుచున్, దాడి ద**
**నెన్నడ వానిం దల దున్నువాడు గలడన్వేషింప నం చెంచితిన్.**

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 8, Q.No. 6.

(లేదా)

**(ఆ) స్వామీ! యెన్నడ లేని ముచ్చట మహోశ్చర్యంబుగావింటి నీ**
**భూమి స్సత్యతపోగరిష్ఠులు బుదుల్పుణ్యార్జితుల్దానని**
**ష్ఠామహోత్ముల సూనృతవ్రతులు నీషన్మాత్రమైనన్ వృథా**
**ప్రామాణ్యోక్తులు బల్కకుందురు కదా! పాపాతిభీతిన్మదిన్**

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 20, Q.No. 3.

**10.** **(అ) తుంబురుని పట్ల నారదునికి కలిగిన గాన మాత్సర్యం ఎట్టిది?**

**జవాబు :**

యూనిట్–1, పేజీ నం. 9, Q.No. 1.

**(లేదా)**

**(ఆ) "ఆర్తగీతం" లో తిలక్ " ఏ భగవంతునికి నివేదించుకొనగలను" అని చెప్పిన ఆర్తగీతి ఎట్టిది?**

**జవాబు :**

యూనిట్–2, పేజీ నం. 52, Q.No. 1.

**11.** **(అ) "కొండమల్లెలు" అన్న పేరులోని ఔచిత్యాన్ని వివరించండి.**

**జవాబు :**

యూనిట్–3, పేజీ నం. 93, Q.No. 1.

**(లేదా)**

**(ఆ) దేవర కొండ ప్రభువులైన వెలను దొరల శౌర్యప్రతాపాలను తెలపండి?**

**జవాబు :**

యూనిట్–2, పేజీ నం. 66, Q.No. 1.

**12.** **(అ) కపిలవాయి లింగమూర్తి వ్రాసిన మన గ్రామనామాలు పాఠ్యభాగ సారాంశంను వివరించండి.**

**జవాబు :**

యూనిట్–3, పేజీ నం. 84, Q.No. 1.

**(లేదా)**

**(ఆ) "నివురు తొలగిన నిప్పు" కథానిక పేరులోని ఔచిత్యాన్ని వివరించండి?**

**జవాబు :**

యూనిట్–3, పేజీ నం. 89, Q.No. 1.

Rahul Publications

**13. (అ) శార్దూలము, ద్విపద, తేటగీతి ఛందస్సుల లక్షణాలను సోదాహరణంగా వివరించండి?**

**జవాబు :**

పేజీ నం. 105, 106, 107, Q.No. 3, 7, 6.

**(లేదా)**

**(ఆ) తెలంగాణ చారిత్రక సాంస్కృతిక వైభవం గురించి వ్యాసం వ్రాయండి.**

**జవాబు :**

పేజీ నం. 95, Q.No. 1.

Rahul Publications

FACULTIES OF ARTS COMMERCE, SCIENCE,
MANAGEMENT & SOCIAL SCIENCE

**B.A, B.Com, B.Sc, B.B.A & B.S.W. II Year - IV Semester Examination**

**Model Paper - III**

## తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

**భాగం - ఎ** **(5 × 4 = 20 Marks)**

**సూచన :** ఏదేని ఐదు ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.

**1. తాడి దన్నెడి వానిందల దన్నువాడు గలడు - (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి)**

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 12, Q.No. 5.

**2. మీకుండెగు నా పాండవుల తోడ బాంధవమున్ - (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి).**

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 28, Q.No. 1.

**3. భక్తి నీయందు నిలుపుట ముక్తి కొరకే - (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి)**

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 38, Q.No. 6.

**4. నాకు శాంతి కలగదిక నేస్తం, నేను నిగర్విసైనాను - (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి)**

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 58, Q.No. 6.

**5. నేడుపులు బీడాయె - (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి)**

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 68, Q.No. 2.

Rahul Publications

**6. "రేచెర్ల గోత్రాలు కీచురాళ్ళేపాడు" – (సందర్భ సహిత వ్యాఖ్య రాయండి)**

**జవాబు :**

యూనిట్–2, పేజీ నం. 69, Q.No. 5.

**7. సి.పి. బ్రౌన్ గురించి పరిచయం చేయండి.**

**జవాబు :**

యూనిట్–3, పేజీ నం. 78

**8. "తేటగీతి' పద్యాన్ని ఉదాహరణతో వివరించండి.**

**జవాబు :**

పేజీ నం. 106, Q.No. 6.

**<u>భాగం – బి</u>** **(5 × 12 = 60 Marks)**

Rahul Publications

9. ఈ క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థ తాత్పర్యాలు రాయండి.

**(అ) కౌండి న్యాత్రి మరీచి దక్ష కపి లాగ స్త్యాక్షపా దాంగిర**
**శ్శాండిల్య క్రతు కణ్వ కుత్స భృగు విశ్వామిత్ర మైత్రేయ మా**
**ర్కండే యాసురి వామదేవ కపి దుర్వాసో ఒక వ్యాఘ్రపా**
**న్మాండ వ్యాది మహామునుల్ చనిరి ప్రేమ ల్మీఱదంత్సేవకున్**

**జవాబు :**

యూనిట్–1, పేజీ నం. 4, Q.No. 2.

(లేదా)

**(ఆ) కనుగవ కెంపుఁబార మది కళ్వళమంతకు బెంపుదేర హె**
**చ్చిన తమి మీరఁ జెక్కువగ చెమ్మట జార ప్రలంబవైరిపై**
**తన కసిదీర పట్టువిడి తాలిమిదూర సరోషభీషణా**
**నన మలరార నాకమలనాభుని చెంతకుఁ జేరి యిట్లనెన్**

**జవాబు :**

యూనిట్–1, పేజీ నం. 18, Q.No. 1.

**10.** **(అ) మనిషి జీవితం ఏ విధంగా ఉండాలని కాళోజి ఆశించాడు?**

**జవాబు :**

యూనిట్–2, పేజీ నం. 43, Q.No. 1.

**(లేదా)**

**(ఆ) "ఆర్తగీతం" లో తిలక్ లోకాన్ని దర్శించిన విదాన్ని తెల్పండి.**

**జవాబు :**

యూనిట్–2, పేజీ నం. 52, Q.No. 1.

**11.** **(అ) 'నివురు తొలగిన నిప్పు' కథలోని ఆదర్శభావాలను చర్చించండి.**

**జవాబు :**

యూనిట్–3, పేజీ నం. 89, Q.No. 1.

**(లేదా)**

**(ఆ) "కొండమల్లెలు" పాఠ్యాంశ సారాంశాన్ని రాయండి.**

**జవాబు :**

యూనిట్–3, పేజీ నం. 92, Q.No. 1.

**12.** **(అ) 'మన గ్రామ నామాలు' పాఠ్యాంశ అధ్యయన ఆవశ్యకతను తెల్పండి.**

**జవాబు :**

యూనిట్–3, పేజీ నం. 84, Q.No. 1.

**(లేదా)**

**(ఆ) 'అర్ధరాత్రి అరుణోదయం' పాఠ్యాంశంలోని కాలంనాటి పరిస్థితులను వర్ణించండి.**

**జవాబు :**

యూనిట్–3, పేజీ నం. 75, Q.No. 1.

Rahul Publications

**13. (అ) మత్తేభం, ద్విపద ఛందస్సుల లక్షణాలను ఉదాహరణలతో వివరించండి.**

**జవాబు :**

పేజీ నం. 105, 107, Q.No. 4, 7.

**(లేదా)**

**(ఆ) యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావం గురించి వ్యాసం వ్రాయండి.**

**జవాబు :**

పేజీ నం. 99, Q.No. 3.

Rahul Publications